వాకిలి
గత నాలుగు దశాబ్దాలుగా విలువలతో
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
కర్నూలు
: fb.com/vaartha Digital
Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
31-5-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 119 పేజీలు: 10+4 వెల: 6.50

## జెకె అభివృద్ధిని ఎవరూ ఆపలేరు: అమిత్ షా

5లో

జిన్‌పింగ్ కుమార్తె యుఎస్‌లో రహస్యంగా అధ్యయనం

వాయుగుండం..

# మూడు రోజులు భారీ వర్ష సూచన

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు విస్తరించిన నేపథ్యంలో వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడింది. అల్పపీడనం ఉత్తరం వైపు కదులుతుందని, రాబోయే 24 గంటల్లో వాయుగుండంగా మారుతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ ప్రభావంతో రానున్న రెండు రోజులు ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురవనున్నాయి. రానున్న రెండు రోజులు కోస్తాంధ్రలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. భారీ వర్షాల నేపద్యంలో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం కూడా ఉందని అధికారులు తెలిపారు.

కోస్తాంధ్రలో భారీ వర్షాలతో పాటుగా, ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని ఏపీఎస్‌డీఎంఏ పేర్కొంది. ఏలూరు, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, నంద్యాల, కర్నూలు, అనంతపురం, వైఎస్సార్ కడప, శ్రీసత్యసాయి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తారు వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఆకస్మికంగా

>>2



# యేడాదిలో అద్భుతాలు సృష్టించాం

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** యేడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం మహా అద్భుతాలను సాధించిందని టీడీపీ జాతీయ అధ్యక్షుడు,ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందన్నారు. మనం అన్ని నష్టాలను అధిగమించి వికాసం వైపుకు అడుగులు వేస్తున్నామన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగుతుందన్నారు. కడపలో మహానాడు అపూర్వమైన స్థాయిలో జరిగిందన్నారు. ఇందుకు అందరికి ధన్యవాదాలన్నారు. టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్య నేతలు, గ్రామస్థాయి నాయకులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీలోని తన బసను నుంచి శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ కడప మహానాడు అద్భుతంగా జరిగిందని జిల్లా నాయకత్వమంతా కలిసి పనిచేసి విజయవంతం చేశారన్నారు. సక్సెస్ చేసిన నేతలకు అభినందనలు, కార్యకర్తలకు హాట్సాఫ్ తెలిపారు సీఎం. నాయకత్వం సమిష్టిగా పనిచేస్తే ఏ కార్యక్రమమైనా సజావుగా జరుగుతుందని కడప మహానాడుతో నిరూపితమైందన్నారు. మంత్రులంతా కార్యకర్తల్లా పని చేసి స్ఫూర్తినిచ్చారని కొనియాడారు. మహానాడుకు ప్రజలు, కార్యకర్తలు స్వచ్ఛందంగా రావడం సంతోషాన్నిచ్చింది. మహానాడులో

>>2

'నా తెలుగు కుటుంబంలోని ఆరు శాసనాలు' విస్తృతంగా ప్రజల్లోకి

జూన్ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత పథకాలు


ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు: సిఎం చంద్రబాబు

ప్రపంచం చూపు

# యోగాంధ్ర వైపు..

ఆలయాలు, ప్రాచీన కట్టడాలు, బీచ్‌ల్లో యోగా హోరు

యోగాలో ప్రపంచ రికార్డు దిశగా రాష్ట్రం



**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21న జరుగుతున్న నేపథ్యం ఈ సనాతన సంప్రదాయక విధానాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్తుంది ఏపీ ప్రభుత్వం. యోగాంధ్ర అనే కార్యక్రమం ద్వారా మండల స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ఇందుకు విస్తృత ప్రచారం అందిస్తోంది. ఈ క్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా సీఎంవో యోగా విశిష్టతను వివరిస్తూ ప్రకటన జారీ చేసింది. సనాతన సత్యాన్ని మన పూర్వీకులు క్రీ.పూ. 5,000 సంవత్సరాల నుండి అనుసరిస్తూ మనకు అందించిన వారసత్వ సంపద యోగా అన్న విషయాన్ని ప్రపంచానికి మరోసారి చాటి చెప్పడానికి ఆంధ్రప్రదేశ్ పునరంకితమవుతోంది. ప్రస్తుత బిజీ జీవితంలో మనకు మనపై నియంత్రణ కలిగి, ప్రశాంతతో, ఏకాగ్రతతో, శారీరక, మానసిక ప్రశాంతతో అందరూ యోగాను అనుసరించి ఆరోగ్య, ఆనంద ఆంధ్రప్రదేశ్ వైపు అడుగులు వేయాలనే ధృడ సంకల్పంతో మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృఢ సంకల్పంతో ఉన్నారు. రాష్ట్రంలో నెలరోజులపాటు జరిగే ఈ బృహత్తర యజ్ఞంలో ప్రజలను భాగస్వామ్యులను చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల రాష్ట్రంలోని మారుమూల పల్లెల్లో కూడా యోగాను నేడు ఆచరిస్తున్నారు. ఆరోగ్య,

>>2

# రెండేళ్లలో పోలవరం జలవిద్యుత్



## నిర్ణీత వ్యవధిలో జెన్కో ప్రాజెక్టుల పూర్తికి చర్యలు: సిఎస్ విజయానంద్

**విజయవాడ, మే 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీజెన్కో ఆధ్వర్యంలో చేపట్టిన ప్రాజెక్టులను నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ ఏపీజెన్కో అధికారులను ఆదేశించారు. శుక్రవారం సీఎస్ క్యాంపు కార్యాలయం లో ఎండీ ఏపీ జెన్కో కె వీ ఎన్ చక్రధర్ బాబు , డైరెక్టర్లు అశోక్ కుమార్ రెడ్డి, సుజయ్ కుమార్, ట్రాన్స్కో డైరెక్టర్ ఏ కె వి భాస్కర్‌లతో పాటు జెన్కో ప్రాజెక్టుల సి ఈ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కె విజయానంద్ మాట్లాడుతూ, ఏపీ జెన్కో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రాజెక్టులు నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసేలా , అదేవిధంగా విద్యుత్ ఉత్పత్తి సామర్థం పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. 1350 మెగావాట్ల అప్పర్ సీలేరు పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ వర్క్ అవార్డు అయిందని, కమలపాడు, యాగంటి, రాజుపాలెం , ఆరవేటిపల్లి , గడికోట , దినేపల్లి ప్రాంతాల్లోని ఇతర పీఎస్పీల డీపీఆర్ లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. అప్పర్ సీలేరు పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఇంధన శాఖ మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారి చేతుల మీదుగా భూమిపూజ నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఏపీజెన్కో అధికారులను సిఎస్ ఆదేశించారు. ఏప్రిల్ 2024 నుండి మార్చ్ 2025 మధ్యకాలంలో ఏపీజెన్కో , ఆంధ్ర ప్రదేశ్ పవర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ( ఏపీపీడీసిఎల్) కలిసి మొత్తం విద్యుత్ ఉత్పత్తిలో 14 శాతం వృద్ధిని సాధించాయని తెలిపారు. ఏపీజెన్కో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి 9 శాతం పెరిగిందని, హైడెల్, సోలార్ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరం మే 28 వరకు 4,576 మిలియన్ యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి జరిగిందని చెప్పారు. 202526 ఆర్థిక సంవత్సరంలో 2025 మే 28 నాటికి 6,393 మిలియన్ యూనిట్లు విద్యుత్ ఉత్పత్తయిందన్నారు. ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు శాఖల మధ్య సమన్వయం అవసరమని, భూమి, అటవీ అనుమతులు ఇతర విషయంలో త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రాజెక్టులను వేగవంతం చేయాలని, రాష్ట్ర విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా మౌలిక వనరులను అభివృద్ధి చేయాలని సూచిస్తూ, ప్రాజెక్టులపై నెలనెలా సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. థర్మల్ ప్రాజెక్టులకు సంబంధించి డా. నార్ల టాటారావు థర్మల్ పవర్ స్టేషన్‌లో బూడిద తొలగింపు వ్యవస్థలు పనిచేస్తున్నాయని, మెకానికల్ , సివిల్ పనులు చివరి దశకు చేరుకున్నాయని, మిల్ రిజెక్ట్ సిస్టమ్‌ను 2025 జూన్ మధ్య నాటికి ప్రారంభించనున్నామని తెలిపారు. డా. ఎంవీఆర్ ఆర్టీపీపీ (స్టేజ్ IV Đ 1x600 MW)లో క్రషర్ హౌస్, కన్వేయర్ టన్నెల్స్ నిర్మాణం కొనసాగుతోందని, స్టీల్స్ తయారీ మరియు మెకానికల్ పనులు వేగంగా జరుగుతున్నాయని, ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి కాగలవని తెలిపారు. పోలవరంహైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ (960 MW) జనవరి 2027 నాటికి ప్రారంభం కానుందని, పవర్ హౌస్ యూనిట్లు, స్ట్రక్చరల్ పనులు పూర్తి అయ్యే దశలో ఉన్నాయని చెప్పారు. 230 మెగా వాట్ల లోయర్ సీలేరు సామర్థ్యం 78మెగావాట్లల పురోగతిని సాధించిందని, స్పైరల్ కేసింగ్, స్విచ్‌యార్డ్ పనులు కొనసాగుతు న్నాయని, వచ్చే ఏడాది మార్చి నాటికి పనులు పూర్తి చేసుకొనివిద్యుత్ ఉత్పత్తికి సిద్ధమవుతాయని వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో డాక్టర్ ఎన్టీటీపీఎస్ సిఈ పి.శివరామాంజనేయులు, ఆర్టీపీపీ సిఈ జి.ఎం. వాసుదేవరావు, ఎస్డీఎస్టీపీఎస్ సిఈ ఎస్. జగన్నాథ్, శ్రీశైలం సిఈ డీవీఎస్ఎస్ఎల్ కాంతారావు, సీలేరు సిఈ ఎల్. వెంకటరమణ, ఏపీపీడీసీఎల్ సిజిఎం కే. సుధీర్ బాబు మరియు ఇతర అధికారులుపాల్గొన్నారు.

**జూన్ 10న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విశాఖపట్నం పర్యటన ఏర్పాట్లపై సిఎస్ సమీక్ష** జూన్ 10వ తేదీన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విశాఖపట్నంలో జరిగే కేంద్రీయ గిరిజన విశ్వ విద్యాలయం మొదటి స్నాతకోత్సవం కార్యక్రమంలో పాల్గొనున్నారు. అందుకు సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న మినిట్ టు మినిట్ ప్రోగ్రాం ప్రకారం జూన్ 10వ తేది ఉ.11.30 గం.లకు రాష్ట్రపతి ద్రౌపది ముర్మువిమానంలో విశాఖపట్నం చేరుకుని మధ్యాహ్నం 3గం.ల వరకూ కేంద్రీయ గిరిజన విశ్వ విద్యాలయం మొదటి స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారున

## కోనసీమ జిల్లాలో నేడు సిఎం పర్యటన

**విజయవాడ మే 30,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం చంద్రబాబు నాయుడు ఈ నెల 31 కోనసీమ జిల్లాలో పర్యటించనున్నారు. ముమ్మిడివరం నియోజకవర్గం, కాట్రేనికోన మండలం, చెయ్యేరులో పేదల సేవ కార్యక్రమంలో పాల్గొనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల ఇళ్లకువెళ్లి పింఛను సొమ్మును నేరుగా అందిస్తారు. అనంతరం ప్రజావేదిక సభలో పాల్గొంటారు. 1వ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లను ప్రభుత్వం అందిస్తోంది. జూన్ నెల పింఛన్‌కు గాను ప్రభుత్వం ఇప్పటికే 63లక్షల మంది లబ్ధిదారులకు రూ.2,717.90 కోట్లను విడుదల చేసింది. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 2,35,860మంది లబ్ధిదారులు రూ. 101.16కోట్ల పింఛను సొమ్మును అందుకోనున్నారు. సాధారణంగా ఇంట్లో పింఛను తీసుకుంటున్న వ్యక్తి చనిపోయాక భార్యకు వితంతు పింఛను తీసుకోవాలంటే కొత్తగా దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. అలా వారు ఒకట్రెండు నెలలు పింఛను కోల్పోయే అవకాశం ఉంది. ఈ ఇబ్బందులు తలెత్తకుండా కూటమి ప్రభుత్వం స్పౌజ్ పింఛన్ల విధానాన్ని తీసుకొచ్చింది. ఈ విధానంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా జూన్ నెల 12వ తేదీన 71 వేల మంది స్పౌజ్ పింఛన్లు అందుకోనున్నారు. ఈ నెలలో 2 నెలల పింఛను కలిపి తీసుకునే లబ్ధిదారులు 1,22,975 మంది ఉండగా, 3 నెలల ఫింఛను కలిపి తీసుకునేవారు 9176 మంది ఉన్నారు. వీరికి ప్రభుత్వం రూ.111.41 కోట్లను విడుదల చేసింది భారత దేశంలోనే అతి పెద్ద సంక్షేమ కార్యక్రమాన్నినిర్విఘ్నంగా నిర్వహిస్తోంది.



బాలకృష్ణ (ఎన్టీఆర్ నేషనల్ అవార్డు)

2లో

2014-23 మధ్య తెలంగాణ

# గద్దర్ సినీ అవార్డులు



విజయవాడ-హైదరాబాద్ మధ్య

# కృష్ణానదిపై ఐకానిక్ వంతెన

## ఆరు వరసలతో కేబుల్ బ్రిడ్జి నిర్మాణం

**విజయవాడ, మే30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజధానిని అనుసంధానం చేసేందుకు గతంలో రెండు కీలక జాతీయరహదారుల నడుమ కృష్ణానదిపై నిర్మించతలపెట్టిన ఐకానిక్ రోడ్డు ప్రతిపాదన మళ్ళీ ఇప్పుడు కార్యచరణకు వచ్చింది. రాజధాని నుంచి విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారిని అనుసంధానించేందుకు కృష్ణా నదిపై 6 వరుసలతో ఐకానిక్ బ్రిడ్జ్ నిర్మించనున్నారు. రాజధాని అమరావతి అనుసంధానతలో కీలకమైన ఐకానిక్ కేబుల్ బ్రిడ్జ్ నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వైపు నుంచి అమరావతి లోకి అడుగు పెట్టేందుకు ఇది ప్రధాన రహదారిగా మారనుంది. దూరాభారం కూడా తగ్గుతుంది. అంతేకాకుండా పర్యాటక ఆకర్షితమవుతుంది. ఈ వంతెన నిర్మాణ పూర్వరంగ కార్యక్రమాల్లో భాగంగా దీని కోసం మట్టి నమునాల కోసం సమగ్ర సర్వే చేసి డీపీఆర్ ఇచ్చేందుకు ఏడీసీఎల్ సలహా సంస్థ ఎంపికలో నిమగ్నమైంది. ఆర్ఎఫ్‌పీ కోసం బిడ్లు ఆహ్వానించింది. ప్రస్తుతం ఈ ప్రక్రియ సాంకేతిక బిడ్ల మదింపు స్థాయిలో ఉంది. ఫైనాన్షియల్ బిడ్ల పరిశీలన కూడా పూర్తయ్యాక కన్సల్టెంట్‌ను ఎంపిక చేస్తారు. ఇప్పటికే అధికారులు క్షేత్రస్థాయిలో పలు ప్రాంతాల్లో మట్టి పరీక్షలు చేయించారు. **రాయపూడి నుంచి మూలపాడు వరకు:** అమరావతి బృహత్ ప్రణాళిక ప్రకారం రాజధానిలో ప్రధాన ఆర్టీరియల్ రోడ్లు ఎన్6, ఎన్ 13

>>2



'బ్రహ్మోస్' పేరు వింటేనే

# షేక్ అవుతున్న పాక్

## యుపి పర్యటనలో ప్రధాని మోడీ

కాన్పూర్‌లో ఎకె రైఫిల్ తయారీ

**కాన్పూర్, మే 30:** ఆపరేషన్ సిందూర్ స్వదేశీ ఆయుధాల సత్తా ఏంటో ప్రపంచానికి చాటిచెప్పిందని మోదీ అన్నారు. భారత ఆడబిడ్డల సిందూర్ శక్తి ఏంటో ప్రపంచం చూసిందని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని, ప్రతి ఉగ్రదాడికి తగిన రీతిలో సమాధానం ఇవ్వడమే భారత సూత్రమన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత వరుసగా అనేక రాష్ట్రాల్లో పర్యటిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ తాజాగా ఉత్తర్‌ప్రదేశ్‌లో పర్యటించారు. యూపీలోని కాన్పూర్‌లో పర్యటించిన ప్రధాని రూ.47,600 కోట్ల రూపాయలు విలువైన 15 మెగా అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనతంరం జరిగిన బహిరంగసభలో మాట్లాడారు. స్వదేశీ పరిజ్ఞానంతో చేసిన బ్రహ్మోస్ క్షిపణులు పాకిస్థాన్ భూభాగంలో దూసుకెళ్లి విధ్వంసం సృష్టించాయని ప్రధాని మోదీ చెప్పారు. ఇపుడు బ్రహ్మోస్ పేరు చెపితేనే పాకిస్తాన్ వణికిపోతోందని మోడీ చెప్పారు. భవిష్యత్తులో ఉగ్రఘాతుకాలకు పాల్పడతే పాక్ గడ్డపై తలదాచుకున్నా ఎవ్వరినీ వదిలిపెట్టే ప్రసక్తిలేదన్నారు. ఆత్మనిర్భర్ భారత్ సంకల్పమే మనకు పెద్ద బలంగా మారిందని మోదీ వెల్లడించారు. రక్షణ రంగంలోని పెద్ద పెద్ద సంస్థలు యూపీ నుంచి వస్తున్నాయని, అమేథిలో ఏకే 203 రైఫిల్ తయారీ ప్రారంభమైందని తెలిపారు. అణ్వాయుధాల బెదిరింపులకు భారత్ భయపడదని స్పష్టం చేశారు. ప్రతి ఉగ్రదాడికి తగిన రీతిలో సమాధానం ఇవ్వడమే భారత సూత్రమని ప్రధాని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత స్వదేశీ ఆయుధాలు, మేక్ ఇన్ ఇండియా సత్తా ఏంటో ప్రపంచానికి తెలిసింది. భారత ఆయుధాల్లోని బ్రహ్మోస్ క్షిపణి శత్రువుల భూభాగంలోకి దూసుకెళ్లి విధ్వంసం సృష్టించింది. ఈ బలం ఆత్మనిర్భర్ భారత్ సంకల్పం నుంచి లభించింది. ఒకప్పుడు తన భద్రత కోసం భారత్ ఇతర దేశాలపై ఆధారపడేది. దానిని మార్చేందుకు మేము కృషిచేశాం. దేశ ఆత్మగౌరవానికి కూడా స్వావలంబనగా ఉండటంచాలా ముఖ్యమన్నారు.

# అమరావతిలో 'క్వాంటంవ్యాలీ'

## పారిశ్రామికవేత్తల ద్వారానే సంపద సృష్టి: సిఎం చంద్రబాబు

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో దేశంలోని మొట్టమొదటి క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీ సహకారంతో ఏపీలో అద్భుతాలు చేస్తామన్నారు. ఉమ్మడి ఏపీలో సీఐఐ సదస్సులు నిర్వహించానని, తాను మొదటి నుంచి పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ వచ్చానని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఏఐ, క్వాంటం, కంప్యూటింగ్,డ్రోన్లు కీలక పాత్ర వహిస్తున్నాయి. సీసీ కెమెరాలు,సెన్సార్లు, ఐఓటీలు, ఇలా చాలా టెక్నాలజీ వచ్చింది. ఇప్పుడు సమాజానికి కావాల్సింది పారిశ్రామిక వేత్తలే అన్నారు. శుక్రవారం సాయంత్రం 4:30లకు సీఐఐ సదస్సుకు సీఎం చంద్రబాబు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీవీ ఆర్థిక సంస్కరణలు దేశగతిని మార్చేశాయని ఉద్ఘాటించారు. 1990లోనే ఇంటర్‌నెట్ విప్లవం వచ్చిందని గుర్తుచేశారు. దావోస్‌లో ఏటా పారిశ్రామికవేత్తల సదస్సు జరుగుతుందని తెలిపారు. గతంలో దావోస్ వెళ్లవద్దని కొందరు తనకు సూచించారని,ప్రముఖులతో సంబంధాల దృష్ట్యా పేదలు ఓట్లు వేయరని చెప్పారని గుర్తుచేశారు. ఆ సమయంలో ప్రధాని కూడా దావోస్ వెళ్లలేదని చెప్పారు. 1995 నుంచి తాను మాత్రమే దావోస్ తరచూ వెళ్తున్నానని చెప్పుకొచ్చారు. సంపద సృష్టి జరగాలన్నారు. అది పారిశ్రామికవేత్తల ద్వారానే సాధ్యమని అన్నారు. సంపద సృష్టి ద్వారానే ఆదాయం పెరుగుతుందని చెప్పారు. ఏపీ అభివృద్ధి, పెట్టుబడుల అవకాశాలు, ప్రభుత్వ విధానాలను వివరించారు ఆదాయం పెరిగితే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టవచ్చని వెల్లడించారు. సరైన సమయంలో దేశానికి ప్రధానిగా మోదీ ఉన్నారని ఉద్ఘాటించారు. భారత్‌కు మోదీ నాయకత్వం ప్రధాన బలమని కొనియాడారు. చైనా ఆర్థిక వ్యవస్థ భారత్‌కు నాలుగున్నర రెట్లు ఎక్కువన్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ భారత్ కంటే ఏడు రెట్లు ఎక్కువ అని వ్యాఖ్యానించారు. సరైన పాలసీలు రూపొందిస్తే మన ప్రగతిని ఎవరూ ఆపలేరని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. దేశానికి రానున్న పదేళ్లు అత్యంత కీలకమని అన్నారు. హైదరాబాద్ బ్రౌన్ ఫీల్డ్ సిటీ.. అమరావతి గ్రీన్ ఫీల్డ్ సిటీ అని అభివర్ణించారు. ఐటీ పరిశ్రమల వల్లే హైదరాబాద్‌కు లబ్ధి జరిగిందని తెలిపారు. 2047 విజన్ లక్ష్యంగా భారత్ సాగుతోందని చెప్పారు. సాంకేతిక విప్లవంలో చాలా మార్పులు వచ్చాయని అన్నారు. ఏపీలో 15 శాతం వృద్ధి రేటు తన లక్ష్యమని అన్నారు. అమరావతిలో దేశంలోనే తొలిసారి క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయబోతున్నామని ప్రకటించారు. విశాఖపట్నానికి టీసీఎస్, గూగుల్, మిట్టల్ పరిశ్రమలు వచ్చాయని వెల్లడించారు సీఎం చంద్రబాబు. అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో విశాఖను తీర్చిదిద్దనున్నట్లు సీఎం వెల్లడించారు. విశాఖకు జోన్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు వివరించిన సీఎం, విశాఖ మోడల్ విస్తరణకు కేంద్రం సహకరించాలని కోరారు. అమరావతి, తిరుపతి, గోదావరి, కర్నూలుకు విశాఖ మోడల్ విస్తరిస్తామన్న సీఎం, క్వాంటమ్ వ్యాలీ, డ్రోన్ సిటీ ప్లాన్లను ప్రజెంటేషన్‌లో ప్రత్యేకంగా వివరించారు. కుటుంబానికి ఫ్యామిలీ బెనిఫిట్ డిజిటల్ పాస్‌బుక్ విధానం తెస్తామని, మాతృత్వ సెలవులను 180 రోజులకు పెంచినట్టు సీఎం తన ప్రజెంటేషన్‌లో వెల్లడించారు. జిల్లా, నియోజకవర్గంలో విజన్‌యాక్షన్ ప్లాన్ యూనిట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపిన సీఎం, కుటుంబానికి ఓ పారిశ్రామికవేత్త వచ్చేలా విధానాలు రూపొందిస్తున్నామని వివరించారు.


2029 నాటికి పేదరిక నిర్మూలన లక్ష్యంగా పని చేస్తున్నామని, పీ4మోడల్ ద్వారా బంగారు కుటుంబాలకు మార్గ దర్శుల ద్వారా సహాయం చేస్తున్నామని తెలి పారు. అర్బన్, రూరల్, సినర్జీ మోడల్‌లో రాష్టాభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. డిజిటల్ గవర్నెన్స్‌లో భాగంగా గూగుల్ ఏఐ వంటి టెక్నాలజీలను వినియోగిస్తున్నట్టు చెప్పారు. వికసిత్ భారత్2047 దిశగా పురోగతిని వేగవంతానికి 3 కమిటీలు ఏర్పాటు చేయాలని చంద్రబాబు కోరారు.

# జూన్ 6 వరకు వంశీకి ఇంటెరిం ఆర్డర్

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** నకిలీ ఇళ్ల పట్టాల కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న వైకాంగ్రెస్ నేత గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి మెరుగైన వైద్యం అందించాలని ఏపీ హైకోర్టు ఆదేశాలు ఇస్తూ జూన్ 6వ తేదీ వరకు ఇంటర్మ్ ఆర్డర్ ఇచ్చింది. అయితే విజయవాడ జిల్లా జైలు అధికారులకు ఇంకా కోర్డు ఆర్డర్ కాపీ అందలేదని, తమకు ఆదేశాలు అందిన తర్వాతే వంశీని ఆస్పత్రికి తరలిస్తామని జైలు అధికారులు చెబుతున్నారు. వల్లభనేని వంశీ పలు కేసులకు సంబంధించి విజయవాడ జిల్లా జైల్లో ఉన్నారు.

## జత్వాని కేసులో పీఎస్ఆర్‌కు హైకోర్టు బెయిల్

ముంబయి సినీ నటిపై వేధింపులకు పాల్పడిన కేసులో అరెస్టయిన సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులుకు బెయిల్ మంజూరైంది. ఏపీ హైకోర్టు పలు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో నటి జెత్వానీపై తప్పుడు కేసు పెట్టించి, అక్రమంగా అరెస్ట్ చేసి వేధింపులకు గురిచేసిన కేసులో పీఎస్ఆర్ ఆంజనేయులు ఏ2గా ఉన్నారు.



శుక్రవారం సుప్రీం కోర్టు కొత్త న్యాయమూర్తులు ప్రమాణస్వీకారం చేసిన దృశ్యం

# సుప్రీంకోర్టు కొత్త జడ్జిల పదవీ స్వీకారం

**న్యూఢిల్లీ, మే 30:** దేశంలోని వివిధ హైకోర్టుల్లో పనిచేస్తున్న ముగ్గురు ప్రధాన న్యాయమూర్తులు సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా శుక్రవారం ప్రమాణం చేశారు. కర్ణాటక హైకోర్టు చీఫ్‌జస్టిస్‌ఎన్‌వి అంజారియా, గౌహతి హైకోర్టు చీఫ్‌జస్టిస్ విజయ్ బిష్ణోయ్, బాంబే హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అతుల్ ఎస్ చందూర్కర్‌లకు సుప్రీంకోర్టు జడ్జీలుగా పదోన్నతి కల్పించాలని కొలీజియం గత సోమవారం సిఫారసుచేసింది. వెంటనే వారి నియామకాలను కూడా కేంద్రం ఖరారుచేసింది. న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్‌మేఘ్‌వాల్ సోషల్‌మీడియాలో ఈ అంశాన్ని ప్రకటించారు. సుప్రీంకోర్టు చీఫ్‌జస్టిస్ బిఆర్ గవాయి శుక్రవారం వీరితో ప్రమాణం చేయించారు. సుప్రీంకోర్టు మాజీ చీఫ్‌జస్టిస్ సంజీవ్‌ఖన్నా, న్యాయమూర్తులు జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ రిషికేశ్‌రాయ్‌ల పదవీవిరమణతో ఏర్పడిన ఖాళీలు వీరి నియామకంతో భర్తీ అయ్యాయి.

# యేడాదిలో అద్భుతాలు సృష్టించాం

>> ప్రవేశపెట్టిన నా తెలుగు కుటుంబంలోని ఆరు శాసనాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేస్తున్నామన్నారు. ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేపట్టిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, పాలనా నిర్ణయాలపై ప్రజల్లో సానుకూలత ఉందని తెలిపారు. ప్రజలతో నాయకులు మరింత మమేకమవ్వడం ద్వారా ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలపై నిరంతరం చర్చించేలా చూడాలని సూచనలు చేశారు. తాను ప్రతి నెలా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడానికి కారణం కూడా అదే అని చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యేలు కూడా విధిగా పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొనాలని ఆదేశించారు. జూన్ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత పథకాలు ప్రారంభిస్తామని, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించబోతున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందేలా సంక్షేమ కేలండర్‌ను త్వరలోనే ప్రకటిస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఉగ్రవాదులు దేశానికి ఎంత ప్రమాదమో, రాజకీయ ముసుగులో ఉన్న ఆర్థిక ఉగ్రవాదులు సమాజానికి అంతకంటే ప్రమాదమని చెప్పారు. అటువంటి వారిని రాష్ట్రానికి తరిమికొట్టాలన్నారు. అధికారం కోసం టిడిపి పుట్టలేదని, ప్రజల జీవితాలు మార్చాలనేదే మన సిద్ధాంతమన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఢిల్లీలో పరపతి పెరిగిందని చెప్పారు. కేంద్రం సాయంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. 2027 డిసెంబర్‌లోపు పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసే బాధ్యత తనదేనని ప్రకటించారు. విశాఖస్టీల్ సెంటిమెంట్ కాపాడినట్లు, రైల్వేజోన్ ఏర్పాటయ్యేలా చూసి నట్టు చెప్పారు. జూన్ 21న విశాఖలో 5లక్షలతో యోగా చేయబోతున్నామని, ఇది ప్రపంచ రికార్డు అని వెల్లడించారు. సీమ అభివృద్ధికి ప్రత్యేక బ్లూప్రింట్ తన దగ్గర ఉందన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్‌కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపామన్నారు. జూన్ 12లోపు కడపలో స్టీల్‌ప్లాంట్ పనులు ప్రారంభిస్తామన్నారు. కడప హజ్ హౌస్‌ను 6 నెలల్లో పూర్తిచేస్తామన్నారు. అన్నమయ్య ప్రాజెక్టును మరలా కట్టే బాధ్యత తీసుకుంటామని వెల్లడించారు.

# నలుగురు నిందితుల తొలి రోజు విచారణ పూర్తి

## లిక్కర్ కుంభకోణం కేసు

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:**సిట్ కేసుల్లో కోర్టు ఆదేశాలకు అనుగుణంగా నలుగురు కీలక నిందితులను రెండురోజుల పాటు పోలీసు కస్టడీకి తీసుకుంది. శుక్రవారం ఈ లిక్కరు స్కామ్ కేసులో తొలిరోజు నిందితుల విచారణ ముగిసింది. సిట్ చీఫ్ రాజశేఖర్ బాబు నలుగురు నిందితులను వేరువేరుగా విచారించారు. మద్యం కేసులో ఏ1రాజ్ కేసిరెడ్డితో పాటు ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలను సిట్ చీఫ్ రాజశేఖర్ బాబు దాదాపు 8 గంటలపాటు విచారించారు. స్కాంలో ఈ నలుగురి పాత్ర కీలకంగా ఉందని ఇప్పటికే సిట్ గుర్తించింది. వసూల్ చేసిన డబ్బును ఎక్కడెక్కడ పెట్టుబడులు పెట్టారు?, ఎక్కడ ఖరీదైన ఆస్తులు కొన్నారు, ఖరీదైన కార్లు ఎవరి కోసం కొన్నారని ప్రశ్నించినట్లు తెలుస్తోంది. నిందితుల కుటుంబ సభ్యుల వ్యాపారాల్లో పెట్టుబడులుగా వచ్చిన డబ్బుల గురించి బ్యాంక్ అకౌంట్స్ ఆధారంగా నిందితులకు ప్రశ్నలు సంధించారు. 201924 మధ్య కాలంలో నిందితులు కొనుగోలు చేసిన ఆస్తుల వివరాలను రిజిస్ట్రార్ శాఖ నుంచి సిట్ సేకరించింది. ఈ ఆస్తుల వివరాల ద్వారా సిట్ అధికారులు నిందితులను ప్రశ్నించారు. మద్యం కేసులో నిందితులను సిట్ కస్టడీకిస్తూ విజయవాడ ఏసీబీ కోర్టు గురువారం ఉత్తర్వులిచ్చింది కేసులో ప్రధాన నిందితులైన కెసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, విశ్రాంత ఐఏఎస్ అధికారి మాజీ ధనుంజయరెడ్డి, మాజీ వీఓదీ కృష్ణమోహన్‌రెడ్డి, భారతి సిమెంట్ డైరక్టర్ గోవిందప్ప బాలాజీని రెండ్రోజుల పాటు కస్టడీకి అనుమతించింది. ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు న్యాయవాది సమక్షంలో విచారణ జరపాలని ఉత్తర్వుల్లో న్యాయస్థానం పేర్కొంది.

# కృష్ణానదిపై ఐకానిక్ వంతెన

>> లను హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారికి అనుసంధానం చేయాల్సి ఉంది. ఇప్పటికే ఎన్ 6 రోడ్డు అనుసంధానం పూర్తి కావొస్తోంది. ఈ రోడ్డుపై ఎన్‌హెచ్‌ఏఐ(విబీతి) చేపట్టిన 6 వరుసల పశ్చిమ బైపాస్ పనులు ముగింపు దశలో ఉన్నాయి. అదనంగా ఎన్ 13 రోడ్డును ఎన్‌హెచ్ 65తో కలపనున్నారు. వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చాక ఐకానిక్ వంతెనపై దృష్టిపెట్టలేదు: అమరావతిలో రాయపూడి నుంచి కృష్ణా నదికి అవతల జాతీయ రహదారిపై ఎన్టీఆర్ జిల్లా మూలపాడు వరకు 5.2 కిలోమీటర్ల పొడవున కేబుల్ వంతెన రానుంది. 2019లో అప్పటి టీడీపీ ప్రభుత్వం రూ.1,387 కోట్లతో ఎన్ 10 నుంచి పవిత్ర సంగమం వరకు ఐకానిక్ వంతెనకు శంకుస్థాపన చేసింది. ఆ తర్వాత వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దీనిని నిర్లక్ష్యం చేసింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పశ్చిమ బైపాస్ రాకతో పాత ప్రతిపాదనను ఉపసంహరించుకుంది. ఇక గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డుకు అడ్డంకులు తొలిగాయి.?గుంటూరు నగరాభివృద్ధిలో అత్యంత కీలకమైన అంతర వలయ రహదారి 3వ దశ నిర్మాణానికి మార్గంసుగమమైంది. వైఎస్సార్సీపీ పాలనలో అడుగు ముందుకు పడకుండా ఆగిపోయిన ఈ రహదారిపనుల్లో కూటమి ప్రభుత్వం వచ్చాక కదలిక మొదలైంది. భూసేకరణను కొలిక్కి తేవడంతో పాటు పరిహారం ఇవ్వడంతో నిర్మాణాలను తొలగించే ప్రక్రియను అధికారులు వేగవంతం చేశారు. రూ.48కోట్ల వ్యయంతో రోడ్డు నిర్మాణానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

పల్నాడు నుంచి విజయవాడ వైపు వెళ్లే వాహనాలు గుంటూరులోకి రాకుండా మళ్లించే లక్ష్యంతో ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టారు. 201014 మధ్య కాలంలో తొలి దశలో ఆటోనగర్ నుంచి రెడ్డిపాలెం మీదుగా 4.7 కిలోమీటర్ల మేర నిర్మాణం జరిగింది. 2014లో అమరావతి రోడ్డు నుంచి స్వర్ణభారతి నగర్ వరకు 2వ దశలో రూ.29.08 కోట్లతో 2 కిలోమీటర్ల మేర నిర్మించారు. కీలకమైన 3వ దశ స్వర్ణభారతి నగర్ నుంచి పెదపలకలూరు వరకు రహదారి నిర్మాణానికి రూ.33 కోట్లతో పనులు చేపట్టారు. రాజధాని ప్రాంతం కావడంతో సీఆర్డీఏ ఈ పనులు చేపట్టంది. కానీ వైఎస్సార్సీపీ ప్రభుత్వం వచ్చాక ఈపనులు నిలిచాయి.ఇన్నర్ రింగురోడ్డు మూడో దశ పనులకు నిధులు కేటాయించింది. 180ఇళ్లను తొలగించాల్సి ఉండగా బాధితులకు పరిహారంతో పాటుగా వేరే చోట ఇంటి స్థలం కేటాయించనున్నారు. భూసేకరణలో ఇళ్లు, స్థలాలు కోల్పోతున్న వారితో ప్రభుత్వం పలు మార్లు చర్చించింది. ఇప్పటికే ఇళ్ల స్థలాలు, టిడ్కో ఇళ్లు పొందినవారు 290 మంది ఉన్నారు. మిగిలిన వారికి ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. రూ.6.35 కోట్ల పరిహారం వెంటనే పంపిణీ చేయడంతో సమస్య పరిష్కారమైంది. దీంతో స్వర్ణభారతి నగర్ వద్ద ఇళ్లను తొలగించే పనులు జరుగుతున్నాయి.

రాజధాని ప్రాంతం కావడంతో పాటు గుంటూరు నగర విస్తీర్ణం పెరగడంతో రాకపోకలు పెరిగాయి. రింగ్‌రోడ్డు మూడోదశ పూర్తయితే పేరేచర్ల నుంచి ఆటోనగర్ వద్ద విజయవాడ మార్గాలకు అనుసంధానమవుతుంది. పల్నాడు, రాయలసీమ, హైదరాబాద్ నుంచి వచ్చే వాహనాలు అంతర వలయ రహదారి మీదుగా అమరావతి, విజయవాడ మార్గాల్లోకి చేరుకోవచ్చు. దీంతో నగర వాసులకు ట్రాఫిక్ సమస్య ఉండదు. పలకలూరు, జేకేసీ కళాశాల రోడ్డువైపు నుంచి అనుసంధానం ఏర్పడి ఈ ప్రాంత అభివృద్ధి వేగవంతమవుతుంది.

# మూడు రోజులు భారీ వర్ష సూచన

>>వరదలకు అవకాశం ఉందని ఏపీఎస్‌డీఎంఏ పేర్కొంది. గోదావరి, నాగావళి, వంశధార నదీ పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. రాష్ట్ర హోం, విపత్తు నిర్వహణ మంత్రి వంగలపూడి అనిత సూచనల ప్రకారం నదీ తీరాలు, సరస్సులు, చెరువులు, కాలువల్లో కొట్టుకుపోయే కేసులను తగ్గించడానికి, ప్రమాదాన్ని కలిగించే నీటి వనరులు, ఆయా ప్రాంతాలను తక్షణం గుర్తించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచనలు జారీ జరిగిందని తెలిపింది. ఈ హెచ్చరిక బోర్డుల్లో భద్రతా సూచనలు, సహాయం కోసం అత్యవసర నెంబర్ల సమాచారం ఉంచాలని తెలియజేయడం జరిగిందని పేర్కొంది.

# ప్రపంచం చూపు యోగాంధ్ర వైపు..

>>ఆనంద ఆంధ్రప్రదేశ్ దిశగా అడుగులు వేయడానికి ప్రజలందరికీ యోగాను చేరువ చేయడమే ముఖ్యమంత్రి లక్ష్యంగా పనిచేస్తున్నారు. ఉచ్ఛ్వాస, నిశ్వాసల నియంత్రణే యోగా.. మన ఉచ్ఛ్వాస, నిశ్వాసలను నియంత్రించడం ద్వారా, మనం మన శరీరం, మనస్సు, ఆత్మ ల మధ్య సామరస్యాన్ని సాధించగలమని యోగా తెలియజేస్తుంది. యోగా కేవలం వ్యాయామమే కాదు, అది ఒక జీవన విధానం. ఈ సత్యాన్ని గ్రహించిన ఎంతోమంది అనుభవజ్ఞులు ప్రపంచవ్యాప్తంగా తమ అనుభవాలను యోగాద్వారా మంచి ఆరోగ్యం, శరీర దారుఢ్యం, మానసిక ప్రశాంతత కలుగుతోందని ప్రచారం చేస్తూనే ఉన్నారు. **రాష్ట్రానికి ప్రపంచంలో ఒక గుర్తింపు:** ప్రభుత్వం చేపడుతున్న యోగా కార్యక్రమాల వల్ల యోగాంధ్ర గా రాష్ట్రానికి ప్రపంచంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు వచ్చే అవకాశం ఉంది. నెల రోజుల పాటు రాష్ట్రంలో ఉన్న దేవాలయాల్లో, బీచ్ ల్లో, పర్యాటక ప్రాంతాల్లో యోగాను పెద్ద ఎత్తున ఆచరించే విధంగా ప్రతి రోజూ ఒక థీమ్ తో, వినూత్నంగా యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. యోగా కార్యక్రమాల్లో రాజకీయ నాయకులు, మంత్రుల భాగస్వామ్యం వల్ల యోగాతో రాష్ట్రం మొత్తం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయా ప్రాంతాలు యోగా కార్యక్రమాలతో దద్దరిల్లుతున్నాయి.. ముఖ్యంగా ఆల్ ఇండియా సర్వీస్ అధికారులతోపాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడా యోగా కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల ఎంతో ప్రాముఖ్యత లభిస్తుంది.

**పర్యాటక ప్రాంతాలు కళ కళ:** రాష్ట్ర ప్రభుత్వం జూన్ 21 న జరిగే కార్యక్రమాన్ని గ్లోబల్ రికార్డు నెలకొల్పే విధంగా ఒక ఛాలెంజ్‌గా తీసుకుని కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ప్రత్యేకంగామన పర్యాటక ప్రాంతాలకు విస్రృతమైన ప్రచారం రావడంతోపాటు ఆయా ప్రాంతాలకు టూరిస్టులు కూడా అధిక సంఖ్యలో వచ్చే అవకాశాలు ఏర్పడ్డాయి, వసతులు ఆధునికీకరించబడ్డాయి. యోగా కార్యక్రమాల్లో దేశీయ, విదేశీ టూరిస్టులు కూడా భాగస్వామ్యం అయ్యే అవకాశాలు ఏర్పడ్డాయి.

# 'మిస్ వరల్డ్' ఫైనల్స్ నేడే

## ప్రపంచ వ్యాప్తంగా పోటీ పడుతున్న 108 మంది సుందరీమణులు

### 20 రోజులుగా జరిగిన వివిధ పోటీలు

### హైదరాబాద్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో భారీ ఏర్పాట్లు

**హైదరాబాద్,మే 30,ప్రభాతవార్త:** 72వ మిస్ వరల్డ్ గ్రాండ్ ఫైనల్ కార్యక్రమం హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో శనివారం సాయంత్రం 6:30 గంటలకు జరగనుంది. ప్రపంచవ్యాప్తంగా 108 మంది వివిధ దేశాల పోటీదారులు అందం, ఉద్దేశం, ఐక్యతను జరుపుకునే ఈ కార్యక్రమంలో మిస్ వరల్డ్ కిరీటం కోసం పోటీపడతారు.సుమారు 20 రోజులపాటు జరిగిన వివిధకార్యక్రమాల్లో వీరంతా పాల్గొని తమప్రతిభను చాటటంతో పాటు, తెలం గాణలో ప్రముఖ పర్యాటక,ఆధ్యాత్మిక ప్రాంతాలను సందర్శించారు. తెలంగాణ జరూర్ ఆనా నినాదాన్ని ప్రపంచవ్యాప్తం చేశారు. మిస్ వరల్డ్ 2016 స్టెఫానీ డెల్ వాలె, భారతీయ ప్రెజెంటర్ సచిన్ కుంభర్ హోస్ట్‌లుగా వ్యవహరిస్తారు.బాలీవుడ్ తారలు జాక్వెలిన్ ఫెర్నాండెజ్, ఇషాన్ ఖట్టర్ ఫైనల్స్‌లో స్టేజ్ పైన లైవ్ ప్రదర్శనలు ఇవ్వనున్నారు.ప్రముఖ మానవతావాది, నటుడు సోనూ సూద్‌కు మిస్ వరల్డ్ హ్యూమానిటేరియన్ అవార్డు ప్రధానం చేయనున్నారు. ఆయన ఫైనల్స్‌కు న్యాయ నిర్ణేతగా కూడా వ్యవహరిస్తారు. ఇతర జ్యూరీలుగా సుధా రెడ్డి, డాక్టర్ కారినా టర్రెల్ (మిస్ ఇంగ్లాండ్ 2014), మిస్ వరల్డ్ సిఇఒ జూలియా మోర్లీ ఉన్నారు. మిస్‌వరల్డ్ 2017, బాలీవుడ్ నటి మనుషి చిల్లర్ ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా కనిపించనున్నారు.ఈ గ్రాండ్ ఫినాలే కార్యక్రమం భారతదేశంలో సోనీ లివ్‌లో లైవ్ స్ట్రీమ్ అవుతుంది,కొన్ని దేశాలలో జాతీయ టెలివిజన్‌లో ప్రసారం అవుతుంది, ప్రపంచవ్యాప్తంగా మిస్ వరల్డ్ వెబ్‌సైట్ ద్వారా హై డెఫినిషన్‌లో అందుబాటులో ఉంటుంది.ఫైనల్స్‌లో ఎంపిక విధానం 108 మంది పోటీదారుల నుండి, ప్రతి ఖండం (అమెరికా కరేబియన్, ఆఫ్రికా, యూరప్, ఆసియా ఓషియానియా) నుండి 10 మంది సెమీఫైనలిస్టులు, మొత్తం 40 మంది క్వార్టర్ ఫైనల్స్‌కు చేరతారు. కొందరు పోటీదారులు ఫాస్ట్‌ట్రాక్ ఛాలెంజ్‌ల ద్వారా ఇప్పటికే క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు,వారి వివరాలు ఇలా ఉన్నాయి. అమెరికా కరేబియన్: హెడ్ టు హెడ్ ఛాలెంజ్ ద్వారా అన్నాలిసే నాంటన్ (ట్రినిటాడ్ టొబాగో), టాప్ మోడల్ ద్వారా ఆరెలీ జోకిమ్ (మార్టినిక్),బ్యూటీ విత్ ఎ పర్పస్ ద్వారా వలెరియా పెరెజ్ (ప్యూర్టో రికో), మల్టీ మీడియా అవార్డు ద్వారా మైరా డెల్గాడో (డొమినికన్ రిపబ్లిక్).ఆఫ్రికా: హెడ్ టూ హెడ్ ఛాలెంజ్ ద్వారా ఫైత్ బ్వాల్యా (జాంబియా),టాప్ మోడల్ ద్వారా సెల్మా కమన్య (నమీబియా), బ్యూటీ విత్ ఎ పర్పస్ ద్వారా నటాషా న్యోన్యోజి (ఉగాండా),మల్టీ మీడియా అవార్డు ద్వారా ప్రిన్సెస్ ఇస్సీ (కామెరూన్).యూరప్: స్పోర్ట్ ఛాలెంజ్ ద్వారా ఎలిసే రండ్మా (ఎస్టోనియా), హెడ్ టు హెడ్ ఛాలెంజ్ తో పాటు బ్యూటీ విత్ ఎ పర్పస్ ద్వారా మిల్లీ మే ఆడమ్స్ (వేల్స్), టాప్ మోడల్ ద్వారా జాస్మిన్ గెర్హార్డ్ట్ (ఐర్లాండ్), మల్టీ మీడియా అవార్డ్ ద్వారా ఆండ్రియా నికోలిచ్ (మాంటెనెగ్రో).ఆసియా ఓషియానియా టాలెంట్ అండ్ బ్యూటీ విత్ ఎ పర్పస్ ద్వారా మోనికా కెజియా సెంబిరింగ్ (ఇండోనేషియా), హెడ్ టు హెడ్ ఛాలెంజ్ ద్వారా ఇడిల్ బిల్గెన్ (టర్కీ), టాప్ మోడల్ ద్వారా నందిని గుప్తా (భారతదేశం),మల్టీ మీడియా అవార్డు ద్వారా ఓపల్ సుచాతా (థాయిలాండ్). మిగిలిన సెమీఫైనలిస్టులు వ్యక్తిగత ఇంటర్వ్యూల తర్వాత జడ్జల ప్యానెల్ ద్వారా ఎంపిక చేయబడతారు,



శుక్రవారం హైదరాబాద్‌లో గద్దర్ సినీ అవార్డులను ప్రకటిస్తున్న మురళీమోహన్, దిల్‌రాజు తదితరులు

# 2014-23 మధ్య తెలంగాణలో గద్దర్ సినీ అవార్డులు

## ఉత్తమ చిత్రాలుగా అల్లుడు శ్రీను, శ్రీమంతుడు, శతమానం భవతి, మహానటి, ఆర్ఆర్ఆర్, సీతారామం మొ॥ స్పెషల్ జ్యూరీ అవార్డు ప్రజాకవి కాళోజి

హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త: కీర్తి సురేష్ నటించిన మహానటి సినిమాకు అరుదైన గౌరవం లభించింది. ఈ సినిమా మొదటి ఉత్తమ చిత్రంగా గద్దర్ సినీ అవార్డుకు ఎంపికైంది. అలాగే గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటించిన రంగస్థలం చిత్రాన్ని రెండో ఉత్తమ సినిమాగా ఎంపిక చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గద్దర్ సినీ అవార్డులకు సంబంధించి 2014 నుంచి 2023 వరకు విడుదలైన సినిమాలకు అవార్డులను ప్రకటించారు. హైదరాబాద్‌లో శుక్ర వారం ఎఫ్డీసీ చైర్మన్ దిల్‌రాజుతో కలిసి జ్యూరీ ఛైర్మన్ మురళీ మోహన్ గద్దర్ అవార్డులకు ఎంపికైన చిత్రాల వివరాలను మీడియాకు వెల్లడించారు. ఈ క్రమంలోనే రామ్‌చరణ్ రంగస్థలం సినిమాకు అవార్డు ప్రకటించారు. 2018లో విడుదలైన రెండో ఉత్తమ చిత్రంగా రంగస్థలాన్ని ఎంపిక చేశారు. మూడో ఉత్తమ చిత్రంగా కేరాఫ్ కంచరపాలెంను ఎంపిక చేశారు. ఇక 2014 నుండి 2023 వరకు ఏడాదికి ఒకటి చొప్పున ఉత్తమ చిత్రాలకు అవార్డులను ప్రకటించారు. 2014 జూన్ 2 నుంచి సెన్సార్ అయిన సినిమాలను పరిగణనలోకి తీసుకున్నారు. ప్రతి ఏడాది మూడు సినిమాలకు అవార్డులను ప్రకటించారు. వీటితో పాటు, సినీ రంగానికి సేవలు అందించిన వారికి 6 ప్రత్యేక అవార్డులు ఇస్తున్నట్లు తెలిపారు. ఇక ప్రజాకవి, దివంగత కాళోజీకి స్పెషల్ జ్యూరీ అవార్డును ప్రకటించారు.

**సంవత్సరాల వారీగా ఉత్తమ చిత్రాలు**

2014 సంవత్సరానికి సంబంధించి ప్రధమ ఉత్తమ చిత్రంగా రన్ రాజా రన్, రెండో ఉత్తమ చిత్రంగా పాఠశాల, మూడో ఉత్తమ చిత్రంగా అల్లుడు శీను, 2015కు సంబంధించి ప్రధమ, ద్వితీయ, తృతీయ ఉత్తమ చిత్రాలుగా రుద్రమదేవి, కంచె, శ్రీమంతుడు, 2016కు గాను శతమానం భవతి, పెళ్లి చూపులు, జనతా గ్యారేజ్, 2017కు బాహుబలి-2, ఫిదా, ఘాజీ, 2018లో మహానటి, రంగస్థలం, కేరాఫ్ కంచరపాలెం, 2019లో మహర్షి, జెర్సీ, మల్లేశం, 2020లో అల వైకుంఠపురంలో, కలర్ ఫోటో, మిడిల్ క్లాస్ మెలోడీస్, 2021లో ఆర్ఆర్ఆర్, అఖండ, ఉప్పెన, 2022లో సీతారామం, కార్తికేయ-2, మేజర్, 2023 సంవత్సరానికి సంబంధించి మొదటి ఉత్తమ చిత్రంగా బలగం, రెండో ఉత్తమ చిత్రంగా హనుమాన్, మూడో ఉత్తమ చిత్రంగా భగవంత్ కేసరి ఎంపిక చేసినట్లు ప్రకటించారు. అలాగే ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డుకు నందమూరి బాలకృష్ణ, పైడి జైరాజ్ ఫిల్మ్ అవార్డుకు మణిరత్నం, బీఎన్‌రెడ్డి ఫిల్మ్ అవార్డుకు సుకుమార్, నాగిరెడ్డి-చక్రపాణి ఫిల్మ్ అవార్డుకు అట్లూరి పూర్ణచంద్రరావు, కాంతారావు ఫిల్మ్ అవార్డుకు విజయ్ దేవరకొండ, రఘుపతి వెంకయ్య ఫిల్మ్ అవార్డుకు యండమూరి వీరేంద్రనాథ్‌ను ఎంపిక చేసినట్లు జూరీ వెల్లడించింది.



మిస్‌వరల్డ్ పోటీలో పాల్గొంటున్న సుందరీమణులు

# ఖనిజ సంపద వెలికితీతకు దీర్ఘకాలిక ప్రణాళిక: మంత్రి కొల్లు

**విజయవాడ, 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గనుల మరియు భూగర్భ శాస్త్ర శాఖ, భారత ప్రభుత్వ గనుల మంత్రిత్వ శాఖ, జాతీయ ఖనిజ అన్వేషణ ట్రస్ట్ (ఎన్ఎంఈటి) సంయుక్తంగా "ఆంధ్రప్రదేశ్ ఖనిజ సంపద వెలికితీత అన్వేషణ నుంచి వేలం వరకు వ్యూహాత్మక దీర్ఘకాలిక ప్రణాళిక" అనే ఉన్నత స్థాయి వర్క్‌షాప్‌ను విజయవంతంగా నిర్వ=హించింది. ఈ కార్యక్రమంలో భారత భూగర్భ సర్వే (జిఎస్ఐ), మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ కార్పోరేషన్ లిమిటెడ్ (ఎంఈసిఎల్),ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ (ఐబిఎం), ఎన్ఎంఈటి,గనుల భద్రతా డైరెక్టరేట్ జనరల్ (డిజిఎంఎస్),ప్రైవేట్ ఏజెన్సీలు,గనుల లీజుదారులు మరియు పెట్టుబడిదారుల ప్రతినిధులు పాల్గొని రాష్ట్రంలో ఖనిజ అన్వేషణ వేగవంతం చేయడం మరియు స్థిరమైన మైనింగ్ కోసం వ్యూహాలపై చర్చించారు. ఈ వర్క్‌షాప్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గనుల సెక్రటరీ స్వాగత ఉపన్యాసంతో ప్రారంభించారు.బాధ్యతా యుతమైన,వేగవంతమైన ఖనిజ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతను చెప్పారు. ఖనిజ సంపద రాష్ట్ర జిఎస్‌డిపిలో 2.7 వాటా కలిగి ఉందని దీన్ని 4 కు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. 202526 ఆర్థిక సంవత్సరంలో 70 ప్రధాన ఖనిజ బ్లాక్‌లను వేలం వేయాలని యోచిస్తున్నట్లు, వాటిలో 15 ఎన్ఐటిలు ఇప్పటికే జారీ చేశామని, 4 బ్లాక్‌లు విజయవంతంగా వేలం అయ్యాయని వివరించారు.

జిఎస్ఐ మరియు ఎంఈసిఎల్ ప్రయత్నాలతో పాటు అన్వేషణలో ప్రైవేట్ రంగ భాగస్వామ్యం పెంచాలని, సమాచార ఆధారిత నిర్ణయాలకు అధిక నాణ్యత భూగర్భ నివేదికలు (జిఆర్‌లు) మరియు భూముల వర్గీకరణ డేటా అవసరమని, ఎంఎండిఆర్ టైమ్‌లైన్‌ల కింద ఎల్ఓఐ రద్దులను నివారించేందుకు బిడ్డర్లకు సహాయం అందించాలని, స్థిరమైన మైనింగ్ పద్ధతులు మరియు వాటాదారుల సహకారంతో చైతన్య వంతమైన మైనింగ్ వ్యవస్థను నిర్మించాలని వారు చెప్పారు. రాష్ట్ర భూగర్భ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఖనిజ ఆధారిత పారిశ్రామిక అభివృద్ధిలో జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలవాలనే ర్నాష్ట్ర యొక్క ప్రణాళికను గుర్తు చేశారు. ఇటీవల జరిగిన వేలాల గురించి చెప్తూ బిడ్ ప్రీమియంలు 66 వరకు చేరాయని, సగటున 40 ఉందని, ఇది పెట్టుబడిదారుల బలమైన నమ్మకాన్ని ప్రతిబింబిస్తుందని చెప్పారు. రాష్ట్ర ఖనిజ సంపదను వెలికితీసేందుకు శాస్త్రీయ అన్వేషణ, వ్యూహాత్మక పెట్టుబడి మరియు ఏజెన్సీల మధ్య సమన్వయం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. నోటిఫైడ్ ప్రైవేట్ ఎక్స్‌ప్లోరేషన్ ఏజెన్సీలు రాష్ట్రంతో చురుకుగా పాల్గొనాలని, ఎన్ఎంఈటి మరియు మెరిట్ ఫండ్‌లను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. జిఎస్ఐ ఆంధ్రప్రదేశ్ భూగర్భ నిర్మాణం, ఖనిజ పంపిణీ మరియు రాష్ట్రానికి అప్పగించిన 41 ఖనిజ బ్లాక్‌ల గురించి వివరణాత్మక ప్రదర్శన ఇచ్చింది. గ్రీన్ హైడ్రోజన్ సంబంధిత ఖనిజాలకు సంబంధించిన పనులను మరియు భవిష్యత్ ప్రణాళికలను కూడా చర్చించారు.

ఎంఈసిఎల్ లిథియం, ఆర్ఈఈలు ,. వెనేడియం వంటి కీలక ఖనిజాలలో వాటి అన్వేషణ పనుల గురించి చెప్పారు. పనిచేయని మరియు కాలంచెల్లిన లీజుల భూగర్భ సాధ్యతను పునః వేలం కోసం అంచనా వేయడంలో వారి ఆసక్తిని కూడా వ్యక్తం చేశారు.

ఎన్ఎంఈటి అన్వేషణ ఏజెన్సీలు మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు ఉన్నత స్థాయి సహకారంతో సహా తమ నిధుల యంత్రాంగాన్ని వివరించింది. జాతీయ ప్రాధాన్యతలకు అనుగుణంగా అధిక నాణ్యత ప్రతిపాదనలను సమర్పించమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరింది.

ఐబిఎం గని టైలింగ్‌లు మరియు డంప్‌ల నుంచి కీలక ఖనిజాల ప్రయోజనీకరణపై ప్రదర్శన ఇచ్చింది. ద్వితీయక ప్రాసెసింగ్ ద్వారా బేరైట్స్, గ్రాఫైట్ మరియు ఆర్ఈఈలను తిరిగి పొందడంలో ఆంధ్రప్రదేశ్‌లోని అవకాశాల గురించి వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌లో సహజ హైడ్రోజన్ అన్వేషణలో కొత్త అవకాశాలను జిఎస్ఐ ప్రతినిధి వివరించారు. భారతదేశ క్లీన్ ఎనర్జీ మార్పిడిలో భాగంగా భూగర్భ హైడ్రోజన్ వనరులను గుర్తించడం ఎంత ముఖ్యమో చెప్పారు. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో ప్రాథమిక భూగర్భ సూచనలు మరింత పరిశీలనకు మంచి అవకాశాలు ఉన్నట్లు తెలుస్తున్నాయని గుర్తించాయని చెప్పారు.

డిజిఎంఎస్ భద్రతా నిబంధనల ప్రాముఖ్యత, జాతీయ భద్రతా సమావేశాల నుంచి వచ్చిన కొత్త మార్పులు మరియు స్థిరమైన మైనింగ్ కార్యకలాపాలను నిర్ధారించేందుకు నిబంధనల పాటింపు అవసరమని చెప్పారు.


జిఎస్ఐ రీజనల్ హెడ్ మహాపాత్ర ముగింపు ఉపన్యాసంతో వర్క్‌షాప్ ముగిసింది.భాగస్వాములు ఆందరూ చురుకుగా పాల్గొన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఎన్ఎంఈటి అందించిన ఆర్థిక మరియు వ్యూహాత్మక మద్దతును అభినందించారు.

ప్రధాన ఖనిజ బ్లాక్‌ల శాస్త్రీయ అన్వేషణ మరియు వేలాలను వేగవంతం చేయడం, జిఎస్ఐ, ఎంఈసిఎల్ మరియు ఐబిఎంతో భాగస్వామ్యాలను బలోపేతం చేయడం, స్థిరమైన మరియు సర్క్యులర్ మైనింగ్ పద్ధతులను ప్రోత్సహించడం, ఖనిజ ఆధారిత పారిశ్రామిక జోన్లు మరియు క్లస్టర్‌లను సులభతరం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ కట్టుబడి ఉందని ప్రకటించారు.

### విజయవాడను వణికించిన వరదపై రైల్వే శాఖ దృష్టి

# రు.3.15 కోట్లతో బుడమేరు రక్షణ పనులకు టెండర్లు

**రాజంపేట అర్బన్, మే30 ప్రభాతవార్త:** విజయవాడను గత ఏడాది సెప్టెంబర్ నెలలో వారం రోజులపాటు వనికించిన బుడమేరు రక్షణకు రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. విజయవాడ రైల్వే లైను పక్కనే ప్రవహించే బుడమేరు నుంచి రైల్వే ట్రాక్‌ను రక్షించేందుకు రక్షణ పనులను చేపట్టాలని ఉన్నస్తాయి ఇంజనీరింగ్ అధికారులు చేసిన సిఫార్సులకు ఆమోదం లభించింది. ఈ మేరకు విజయవాడ డివిజనల్ మేనేజర్ (పనులు విభాగం) 3.15 కోట్ల అంచనా వ్యయంతో పంపించిన అంచనాలకు నిధులు మంజూరయ్యాయి. దీంతో రైల్వే శాఖ టెండర్ నోటిఫికేషన్ జారీ చేసింది. రైల్వే ట్రాక్ వెంట రక్షణ కూడా నిర్మిస్తారు. 12 నెలల్లో ఈ రక్షణ గోడల పనులు పూర్తిచేయాలని ఆదేశాలు జారీచేశారు. టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయింది. గుత్తేదారును ఖరారు చేయాల్సి ఉంది. వచ్చే ఏడాది జూన్ లోగా పనులు పూర్తి చేయాలని రైల్వేశాఖ భావిస్తోంది.



## వారం - వర్జ్యం

తేది : 31-05-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
పంచమి రా. 8.22
పుష్యమి రా. 9.13
వర్జ్యం ఉ. 10.16-11.54
దు.కె. 5.35-7.15
శుభసమయం :ఉ. 6.15-6.50
రాహుకాలం - ఉ. 9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆరోగ్యం జాగ్రత్త.

**వృషభం :** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. నూతన విషయాలు తెలుసుకుంటారు. వస్తు వస్త్రాల లాభాలు.

**మిథునం:** కుటుంబ సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు.

**కర్కాటకం:** గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా కార్యరూపం దాలుస్తాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే.

**సింహం:** ఉద్యోగాలలో స్థానమార్పులు వుంటాయి. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావనవుంటుంది.

**కన్య :** ఋణాలు తీరి ఊరట చెందుతారు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**తుల :** వ్యవహారాలలో విజయం సాధిస్తారు. మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు.

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలలో ఆటుపోట్లు ఎదురై చికాకులు పెడతాయి. వివాదాలకు దూరంగావుండండి.

**ధనుస్సు:** నూతన పరిచయాలు పెరుగుతాయి. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. వస్తులాభం.

**మకరం:** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. ప్రముఖులను కలుసుకుంటారు.

**కుంభం:** ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. చర్చల్లో పురోగతి సాధిస్తారు. విలువైన వస్తువులు సేకరణ.

**మీనం :** దూర ప్రాంతాల నుండి శుభ ఆహ్వానాలు అందుతాయి. ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఢిల్లీ కలిసిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఢిల్లీలో కలిసిన కృష్ణ మాదిగ

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఎమ్మార్పీఎస్ ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ ఢిల్లీలో కలిశారు. ఇటీవల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదగా పద్మశ్రీ అవార్డును అందుకున్న మందకృష్ణ శుక్రవారం సీఎం చంద్రబాబును బసలో ఆయనను కలిశారు. ఈ సందర్భంగా మందకృష్ణను సీఎం అభినందించారు. వర్గీకరణ ఉద్యమ ప్రస్థానాన్ని గురించి ఇరువురు నేతలు గుర్తు చేసుకున్నారు. పట్టుదలతో వర్గీకరణ కోసం మంద కృష్ణ చేసిన కృషి మరువలేనిదని చంద్రబాబు ప్రశంసించారు.

# పొగాకు రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

## - ఎవరో వచ్చి చెప్పే మాయ మాటలను రైతులు నమ్మవద్దు : ఎమ్మెల్యే

**కందుకూరు (నెల్లూరు), మే 30, ప్రభాతవార్త :** ప్రభుత్వం పొగాకు రైతులను అన్ని విధాల ఆదుకుంటుందని శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం ఉదయం పామూరు రోడ్డులోని 27వ నెంబర్ పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించి ధరలపై రైతులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గతంలో కిలో పొగాకు ప్రారంభం 230 నుంచి రూ.300 వరకు ఉండేదని, ప్రస్తుతం 280 నుంచి రాను రాను ధర తగ్గిపోతుందని తెలిపారు. గత ఏడాది లోగో గ్రేడ్ ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేశారని ప్రస్తుతం ఆ లో గ్రేడ్ కొనుగోలు చేయకపోవడంతో బోర్డుకు తెచ్చి తిరిగి వెనక్కి తీసుకెళ్తున్నామని రైతులు ఎమ్మెల్యే తో తెలిపారు. రైతుల సమస్యలు విన్న ఎమ్మెల్యే కొనుగోలుదారులైన కంపెనీ ప్రతినిధులతో ఫోన్లో మాట్లాడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. లో గ్రేడ్ పొగాకు కొనుగోలు చేయడాన్ని భయం రైతులతో ఉందని పర్సంటేజీలు పెంచి అన్ని రకాలుగా కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యే రైతులు, బయ్యర్లు, బోర్డు అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా పొగాకు కొనుగోలుకు కృషి చేయాలని కోరారు. రైతులు బాగుంటేనే కంపెనీలు, కంపెనీలు బాగుంటేనే మీరు ఇలా ఒకరి ఒకరు సమన్వయంతో ఉండాలని సాగాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చివరి ఆకు వరకు రైతులు పండించిన పొగాకు పంటను కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని, రైతులెవరు అధైర్యపడవద్దని ఎమ్మెల్యే రైతులకు భరోసా ఇచ్చారు. ఎవరో వచ్చి చెప్పే మాయ మాటలు రైతులు నమ్మవద్దని కూటమి ప్రభుత్వంలో నారా చంద్రబాబునాయుడు పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు అన్ని చర్యలు



తీసుకుంటున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వేటేటి నరసింహం, రమణయ్య, వడ్లమూడి రామకృష్ణ, అత్తంటి శ్రీహరి నాయుడు, బోర్డు అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ఫిషరీస్ పాలిటెక్నిక్ కోర్సులకు నోటిఫికేషన్ విడుదల

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ మత్స్య విశ్వవిద్యాలయం పాలిటెక్నిక్ కోర్సులకు నోటిఫికేషన్ విడుదల చేసింది. రెండేళ్ల డిప్లమా ఇన్ ఫిషరీస్ కోర్సుకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసింది. నేటి నుంచే దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లుతెలిపింది. జూన్ 20 చివరి తేదీగా ప్రకటించింది. ఈ మేరకు ఏపీ ఫిషరీస్ విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ ప్రొ.టి.సుగుణ ఓ ప్రకటనలో తెలియజేశారు. గ్రామీణ ప్రాంత యువతను మత్స్య మరియు ఆక్వాకల్చర్ రంగంలో నైపుణ్యతతో సిద్ధం చేయడం ఈ కోర్సుల లక్ష్యంగా తెలుస్తోంది.

**నోటిఫికేషన్ విడుదల**

ఏపి మత్స్య (ఫిషరీస్) పాలిటెక్నిక్ కోర్సులకు నోటిఫికేషన్ విడుదల అయ్యింది. 202526 విద్యాసంవత్సరానికి డిప్లమా ఇన్ ఫిషరీస్ కోర్సుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. రెండేళ్ల కోర్సుకు సంబంధించి నేటి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ మేరకు కృష్ణాజిల్లా దివిసీమ ప్రాంత భవదేవరపల్లిలో ఉన్న మత్స్య యూనివర్శిటీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఏపి మత్స్య పాలిటెక్నిక్ కోర్సుల వివరాలు గమనిస్తే డిప్లమా ఇన్ ఫిషరీస్ అందుబాటులో ఉంటుంది. ఈ కోర్సులకు దరఖాస్తు విధానం ఆన్ లైన్లో ద్వారా ఉంది.

కాలవ్యవధి: గమనిస్తే 2 సంవత్సరాలు ఉంటుంది. ఈ కోర్సుకు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులు.

అధికారిక వెబ్ సైట్:లో

**దరఖాస్తు స్వీకరణ ప్రారంభం మే 30**

నుండే అమలులోకి వచ్చింది దరఖాస్తుకు జూన్ 20 చివరితేదీగా నిర్ణయించారు.కోర్సులోని అంశాలు: ఫిషరీస్ సైన్స్, ఆక్వాకల్చర్, మత్స్య నిర్వహణ, పరిరక్షణ, పరిశ్రమ పరిశోధన.

ప్రయోజనాలు: ఈ కోర్సు ద్వారా గ్రామీణ యువతకు నైపుణ్య ఆధారిత ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. చిన్న సన్నకారు రైతులకు సాంకేతిక సహాయం అందించవచ్చు.

# 'పోలవరం' ముంపుపై ఐఐటీహెచ్ అధ్యయనం

## -ఏడు అంశాలపై నివేదిక ఇవ్వనున్న ఐఐటీ

## - వరదల సమయంలో చేపట్టాల్సిన చర్యలపైనా దృష్టి

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి**ఏపీలో నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్ట్ వెనుక జలాలు,ముంపుతో తెలంగాణ ప్రాంతంలో కలిగే ప్రభావంపై ఐఐటీ హైదరాబాద్ (ఐఐటీహెచ్) సమగ్ర అధ్యయనం చేయనుంది. మొత్తం ఏడు అంశాలపై అధ్యయనం చేపట్టి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది.ఈ ఏడాది జనవరిలో ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్వహించిన సమీక్ష సందర్భంగా పోలవరం ముంపుపై సమగ్ర అధ్యయనం చేయించాలని ఆదేశించారు. గోదావరికి 2022లో వచ్చిన భారీ వరదల కారణంగా పోలవరం ప్రాజెక్ట్ వెనుక జలాలతో వాటిల్లిన నష్టం,ప్రభావంపై సమగ్ర అధ్యయనం అవసరమని సిఎం ఆదేశించిన నేపథ్యంలో నీటిపారుదల శాఖ ఐఐటీ హైదరాబాద్‌తో ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు అధ్యయనం చేయాల్సిన 7 అంశాలను వివరిస్తూ ఐఐటీకి నీటిపారుదల శాఖ లేఖ రాసింది. అందుకు రూ.19.40 లక్షలను ఐఐటీకి చెల్లించేలా ఆ శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా తాజాగా ఉత్తర్వులు జారీ చేసారు.భద్రాచలం పట్టణం,ప్రధాన కట్టడాలున్న ప్రాంతాలకు సంబంధించి జియోగ్రాఫికల్ హద్దులపై అధ్యయనందుమ్ముగూడెం నుండి తెలంగాణ సరిహద్దు వరకు నది ప్రవాహం తీరు అంచనా...పరిశీలనపోలవరం (ఎఫ్ఆర్ఎల్ 45.72మీ) ప్రాజెక్టుకు 36 లక్షల క్యూసెక్కుల వరద వస్తే తెలంగాణ భూభాగంలో ముంపు ఇతర ప్రభావాలపై అధ్యయనం చేస్తారు.దుమ్ముగూడెం ఆనకట్ట దిగువన కిన్నెరసాని,ఇతర స్థానిక వాగులు పోటెత్తడం,భద్రాచలం పట్టణం నుండి వర్షాకాలంలో విడుదలయ్యే ప్రవాహం నదిలో కలవకుండా చూడటం తదితరాలపై విశ్లేషణ కంద్ర జల సంఘం నమూనా అధ్యయనాలను అనుసరించి భద్రాచలం పట్టణ,పరిసర ప్రాంతాల్లో వరదలతో తలెత్తే పరిస్థితులపై చర్చించడంవెనుక జలాల ముంపు,ప్రమాద స్థాయిలకు సంబంధించి గణాంకాల సేకరణ.

# వీధి సుబ్రహ్మణ్యం సోదరుడికి ఉద్యోగం

## - వైఎస్సార్సీ ఎమ్మెల్సీ అనంతబాబు చేతిలో హత్యకు గురైన సుబ్రహ్మణ్యం

**విజయవాడ,మే 30,ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్‌పార్టీ శాసనమండలి సభ్యుడు అనంతబాబు చేతిలో హత్యకు గురైన వీధి సుబ్రహ్మణ్యం కుటుంబానికి కూటమి ప్రభుత్వం చేయూత అందించిందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బా ల వీ ర ం జ నే య ్ స్వా వి ు కార్యాలయం ఒక ప్రకటన విడుదల చసింది.అతడి సోదరుడు వీధి నవీన్‌కు పొరుగు సేవల విధానం క్రింద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ద్వారపూడిలోని ఎస్సీ సంక్షేమ హాస్టల్‌లో ఉద్యోగం ఇచ్చింది. కాకినాడ జెసి రాహుల్ మీనా ఈ నియామకపు పత్రం అందచేశారు. 2022 మే 20న సుబ్రహ్మణ్యం హత్యకు గురయ్యారు. ఈ కేసులో అనంతబాబు ప్రధాన నిందితుడిగా ఉన్నారు. వైకాపా హయాంలో ఈ కేసు సంచలనంగా మారగా అప్పట్లో దళిత,ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున ఉద్యమించాయి. దీంతో 2023లో సుబ్రహ్మణ్యం భార్య అపర్ణకు వైద్య,ఆరోగ్య శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా ప్రభుత్వ కొలువు ఇచ్చారు. మృతుడి కుటుంబానికి కాకినాడ జిల్లాలోని రౌతులపూడి మండలంలో స్థలం ఇవ్వాలని నిర్ణయించారు.

ఆ స్థలంపై అభ్యంతరాలు ఉండటం,అది ఏ మాత్రం యోగ్యంగా లేకపోవడంతో వేరేచోట ఇవ్వాలని కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ నేపథ్యంలో వీరిని ఆదుకునేలా కూటమి ప్రభుత్వం అడుగులేస్తోంది.

# ఎన్ఎసిఐఎన్ కేంద్రం ఏర్పాటుకు కృషి చేసిన కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి



**విజయవాడ.మే30,ప్రభాతవార్తప్రతినిధి:** బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను శుక్రవారం కలుసుకున్నారు. శ్రీసత్యసాయి జిల్లా పాలసముద్రం ఎన్ఎసిఐఎన్ కేంద్రం ఏర్పాటు, విస్తరణకు కృషి చేసిన కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కలిసి కృతజ్ఞతలు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి. తెలిపారు. భారతదేశంలోని ప్రతిష్ఠాత్మక శిక్షణా సంస్థలలో ఒకటైన నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఇండైరెక్ట్ టాక్సెస్ అండ్ నార్కోటిక్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, శ్రీ సత్యసాయి జిల్లా, పాలసముద్రం వంటి వెనుకబడి ప్రాంతంలో స్థాపించడం ఎంతో గర్వకారణమని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి గారు పేర్కొన్నారుఈ కేంద్రాన్ని అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం సుమారు రూ. 729 కోట్ల మేర నిధులు కేటాయించిందని ఆయన తెలిపారు. ఇది దేశవ్యాప్తంగా ఉన్న అన్ని శిక్షణా కేంద్రాల్లో అతిపెద్దదిగా నిలిచిందని అన్నారు. మొదటిసారిగా ప్రపంచ నార్కోటిక్స్ కంట్రోల్ బోర్డు ఉన్నత ప్రమాణాలతో కూడిన సంస్థగా దీనికి గుర్తింపు లభించడం దేశానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఈ గొప్ప అవకాశం కోసం నిరంతరం కృషి చేసిన కేంద్ర ఆర్థికశాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ గారిని ఆయన న్యూఢిల్లీలోని ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, తన అభినందనలు మరియు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విష్ణువర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాల్లో ఇటువంటి ప్రఖ్యాత శిక్షణా సంస్థలు ఏర్పాటు కావడం వల్ల స్థానిక యువతకు శిక్షణ, ఉపాధి అవకాశాలు, మరియు ఆర్థికాభివృద్ధి కలుగుతుంది.

ఇలాంటి దూరదృష్టితో పనిచేస్తున్న నిర్మలా సీతారామన్ గారికి నా కృతజ్ఞతలు. అలాగే త్వరలో ఈ సంస్థ పర్యటనకు రావాలని మంత్రి గారిని కోరినట్టు తెలిపారు. దీనికి మంత్రి గారు సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. ఈ ప్రాంతంలో విద్యార్థుల కోసం ఒక కేంద్రీయ విద్యా సంస్థ మంజూరు చేయడం, అలాగే ఈ ప్రాంతంలో ఇతర ప్రాజెక్టులకు అత్యధికంగా నిధులు కేటాయించడం రాయలసీమ పట్ల ఆర్థిక మంత్రి గారికి కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని స్పష్టంగా తెలియజేస్తుంది అని పేర్కొన్నారు.

# చదువుతోపాటు సంస్కారం చాలా అవసరం: జెడి లక్ష్మీనారాయణ




విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్న సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ

**అనంతపురం, మే 30 ప్రభాతవార్త బ్యూరో** నేటి పోటీ ప్రపంచంలో చదువుతోపాటు సంస్కారం, వినయం చాలా అవసరం అని సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ అన్నారు. విద్యార్థులకు నేర్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులది. విద్యార్థులు బాగా చదివి మన దేశానికి సేవ చేయాలన్నారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఏపీఎస్ఎఫ్, ఇన్స్‌పైర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఘనంగా ఉత్తమ ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పదో తరగతి 550 పైగా మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఉత్తమ ప్రతిభా పురస్కారాలు కులాల మతాలకు అతీతంగా అందజేయడం చాలా సంతోషమన్నారు. దాదాపు 390 మంది విద్యార్థులకు ఈ ప్రతిభా అవార్డ్సు అందుకోవడం, అందజేయడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం విద్యార్థులకు శాలువాతో సత్కరించి మెమొంటో పాటు సర్టిఫికెట్ అందజేసి ఒక మొక్కను కూడా బహుకరించారు. ఈ కార్యక్రమంలో సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణతో పాటు ఏపీ ఎస్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల రాఘవేంద్ర, ఏఎస్పి మల్లికార్జున వర్మ, ప్రముఖ మానసిక వైద్య నిపుణులు ఎండ్లూరి ప్రభాకర్, సుంకు వేణుగోపాల్, శరత్ చంద్ర ఐఏఎస్ అకాడమీ తోట శరత్‌చంద్ర, తేజశ్వర్ రెడ్డి, భవాని రవికుమార్, గిరిధర్, ప్రసాద్‌రాయ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సంధ్యామూర్తి శిష్య బృందంచే కూచిపూడి భరతనాట్యం చేయడం జరిగింది. కళాకారుడు తరిమెల రాజు బృందం విద్య గురించి పాడిన పాటలు ఆకట్టుకున్నాయి.

# పనులు నత్తనడక సాగడంపై మంత్రి నిమ్మల సీరియస్, ఏజెన్సీకి నోటీసులు జారీ

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** గతంలో బుడమేరు వరదకు పడిన మూడు గండ్లను కలుపుతూ నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు నత్తనడక సాగడంపై రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే మూడు సార్లు స్వయంగా వచ్చి క్షేత్రస్థాయిలో పనులు పరిశీలించి, సీజన్ మొదలయ్యే నాటికి పనులు పూర్తి చేయాలని ఆదేశించినా పనులు నెమ్మదించడంతో ఏజెన్సీకి నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం జలవనరుల శాఖ సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి, సిఈ సుగుణాకరరావులతో కలసి పనులు జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించార. గతేడాది వచ్చిన బుడమేరు వరదల వల్ల విజయవాడ తీవ్రముంపుకు గురైందని, ఆగండ్లను పూడ్చడానికి గట్లపైనే ఉండి రాత్రింభవళ్ళు పనిచేశామని, స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం పది రోజులు బస్సులోనే ఉండి పర్యవేక్షించారని గుర్తు చేశారు. గతంలో కూడా పులివాగుకు వరదలు వచ్చిన సమయంలో ఇదే ప్రాంతంలో పలు మార్లు గండ్లుపడ్డాయని అధికారులు, స్థానిక ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం గతంలో పడిన మూడు గండ్లను కలుపుతూ శాశ్వతప్రాతిపదికన సిసి వాల్ నిర్మాణం కొరకు 23 కోట్ల రూపాయల అగ్రిమెంట్ వాల్యూతో టెండర్లు కూడా పిలిచి పనులు కూడా చేపట్టడం జరిగిందని స్పష్టం చేశారు. ఐతే పనులు నెమ్మదిగా సాగుతుండటం, సరిపడినంత మెషినరీగానీ, సిబ్బంది గానీ లేకపోవడంతో ఏజెన్సీ, అధికారులపై మంత్రి నిమ్మల రామానాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.

IIFL HOME LOAN
ఐఐఎఫ్ఎల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఐఐఎఫ్ఎల్ హౌస్, సన్ ఇన్ఫోటెక్ పార్క్, రోడ్డు నం. 16వి, ప్లాట్ నం. బి-23, ఎంఐడిసి థానే ఇండస్ట్రియల్ ఏరియా, వాగ్లే ఎస్టేట్, థానే-400604
CIN No.: U65993MH2006PLC166475

ఈ ప్రకటన ద్వారా, సాధారణ ప్రజానీకానికి మరియు ఐఐఎఫ్ఎల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఖాతాదారులకు తెలియజేయునది ఏమనగా, డోర్ నం. 1/1684-1ఎ, 1వ అంతస్తు, టి.కె. పెద్ద భీమన్న కాంప్లెక్స్, కెనరా బ్యాంక్ దగ్గర, ఆదోని బైపాస్ రోడ్డు, కర్నూలు జిల్లా, ఎమ్మిగనూర్- 518360 ఆంధ్రప్రదేశ్ చిరునామాలో గల ఐఐఎఫ్ఎల్ హోమ్ లోన్ బ్రాంచ్ 30 ఆగస్టు, 2025 నుంచి, కొత్త చిరునామాకు, అంటే షాప్ నం. 464/2, 1వ అంతస్తు, కొత్త బస్టాండ్ దగ్గర, శివ సర్కిల్, ఎమ్మిగనూర్, కర్నూలు (జిల్లా), పిన్- 518360కి తరలించబడుతుంది.

పైన తెలియజేసిన విషయం గమనించవలసిందిగా మరియు మీకు సమీపంలో ఉన్న ఇతర ఐఐఎఫ్ఎల్ హోమ్‌లోన్ బ్రాంచిలను తెలుసుకునేందుకు iiflhomeloans.com/locate-us సందర్శించవలసిందిగా కస్టమర్‌లను మరియు సాధారణ ప్రజానీకాన్ని కోరడమైనది.

IIFL HOME LOAN
ఐఐఎఫ్ఎల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఐఐఎఫ్ఎల్ హౌస్, సన్ ఇన్ఫోటెక్ పార్క్, రోడ్డు నం. 16వి, ప్లాట్ నం. బి-23, ఎంఐడిసి థానే ఇండస్ట్రియల్ ఏరియా, వాగ్లే ఎస్టేట్, థానే-400604
CIN No.: U65993MH2006PLC166475

ఈ ప్రకటన ద్వారా, సాధారణ ప్రజానీకానికి మరియు ఐఐఎఫ్ఎల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఖాతాదారులకు తెలియజేయునది ఏమనగా, 9-9-1-9, 1వ అంతస్తు, బిందెల కర్మాగారం వెనుక వైపు, రెవిన్యూ వార్డు-24, డోన్, కర్నూలు జిల్లా, ఏపి-518222 చిరునామాలో గల ఐఐఎఫ్ఎల్ హోమ్ లోన్ బ్రాంచ్ **30 ఆగస్టు, 2025** నుంచి, కొత్త చిరునామాకు, అంటే ' 8/36, 1వ అంతస్తు, కొత్తపేట, డోన్ (మండలం), కర్నూలు జిల్లా, పిన్- 518222కి తరలించబడుతుంది.

పైన తెలియజేసిన విషయం గమనించవలసిందిగా మరియు మీకు సమీపంలో ఉన్న ఇతర ఐఐఎఫ్ఎల్ హోమ్‌లోన్ బ్రాంచిలను తెలుసుకునేందుకు iiflhomeloans.com/locate-us సందర్శించవలసిందిగా కస్టమర్‌లను మరియు సాధారణ ప్రజానీకాన్ని కోరడమైనది.

BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు. నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్‌జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్టీ/ఆర్టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.
(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.
(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(11-06-25) అక్కయ్యపాలెం జీఎల్; PI90SGL11378232, 11588571, 11710981, 11743601, 11764338, 11765239, 11803740, 11801017. అనకపల్లి భార్గవి ప్లాజా జీఎల్; PBV8SGL11364508, 11376492, 11497062, 11496011, 11588401, 11605099, 11687953, 11689942, 11725553, 11803429. అనంతపూర్ కల్యాణ్‌దుర్గ్ రోడ్ I; PIV9SGL11197632, 11428177, 11440210, 11564421, 11578664. అనంతపూర్ సుభాష్ రోడ్ I; PGA7SGL11410860, 11488293, 11488813, 11566122, 11599036, 11684015. బద్వేల్ ఫోర్ రోడ్ సర్కల్ I; PJU6SGL11661613, 11687488, 11768044, 11767553. భీమవరం భీమవరం జీఎల్; PEG7SGL11664058, 11766680. బొబ్బిలి పెద్ద బజార్ మైన్ రోడ్ I; PKI4SGL11417706, 11441501, 11500517, 11555365, 11567209, 11569995. చిరాల సంత బజార్ I; PEJ9SGL11482895, 11497504, 11497729, 11632480, 11684448, 11784826. (12-06-25): దాబాగార్డెన్స్ జీఎల్; PI55SGL11414165. ద్వారకానగర్ జీఎల్; PI52SGL11473086, 11510915, 11580543, 11743451, 11773767. ఏలూరు వసంత మహల్ స్ట్రీట్ జీఎల్; PEG8SGL11127627. గుడివాడ బిజిఎల్; P563SGL6282590, 11533468, 11664114. గూడూర్; P5N7SGL10115490, 10940907, 11077555. హెచ్‌బీ కాలనీ జీఎల్; PI58SGL11707710. హిందూపూర్ లక్ష్మి ఎన్‌క్లేవ్ జీఎల్; PEG4SGL11412774, 11564333, 11707519, 11726884, 11721959, 11770085, 11775761, 11772453. కదిరి ఎన్‌టీఆర్ సర్కల్ I; PIW8SGL11632720. (13-06-25) కంచర పాలెం జీఎల్; PI54SGL11401210, 11554457, 11659506, 11793255. కొత్తపేట గుంటూర్; P73FSGL11528637. కూర్మన్నపాలెం జీఎల్; PI57SGL11381841, 11401698, 11396839, 11478471, 11553214, 11579642, 11637479, 11741272. మదనపల్లె ఎన్‌టీఆర్ సర్కల్ I; PEG6SGL11134598, 11461831, 11583764, 11704755, 11723816. మధురవాడ జీఎల్; PI93SGL11513632, 11583807, 11740762, 11749931, 11773916. వరాల్కాపూర్; PW03SGL10853131. మంత్రిపాలెం జీఎల్; PI94SGL11513264. నంద్యాల్ శ్రీనివాస్ నగర్ జీఎల్; PEO1SGL11744460, 11802106. (16-06-25) నరసారావుపేట అరుండేల్ పేట్ జీఎల్; PEO2SGL11376023, 11446074, 11459300, 11585862, 11624627, 11707957, 11790857, 11801098, 11801282. నర్సీపట్నం మైన్ రోడ్ I; PIW7SGL11512883, 11699492, 11714394, 11743523, 11780287. నెల్లూర్ బీజీఎల్; P468SGL11618244, 11767348, 11789127. నెల్లూర్ జీఎల్; P19ISGL11378636. నెల్లూర్ స్టోన్‌హౌస్‌పేట్ జీఎల్; PXB4SGL11442012, 11458737, 11461489, 11470045, 11468742, 11469659, 11579659, 11636089, 11636004, 11684762. నెల్లూర్ వేదయపాలెం జీఎల్; PXB5SGL11446919, 11447486, 11588346, 11586193, 11713138, 11707810, 11769538. కొత్త గాజువాక జీఎల్; PI53SGL11393128, 11416033, 11418176, 11483294, 11550519, 11772107, 11769914. పాత గాజువాక జీఎల్; PB47SGL11416217, 11409607, 11553584. (17-06-25) ఒంగోలె కర్నూల్ రోడ్ జీఎల్; PEJ8SGL11529917, 11530466. పెద్దవాల్తేర్ జీఎల్; PI56SGL11480974, 11552974, 11637072, 11660950, 11729974, 11769503, 11763951, 11805746. పెందుర్తి జీఎల్; PI92SGL11377264, 11384698, 11393501, 11460077, 11501316, 11515031, 11550437, 11551697, 11549202, 11658415, 11653829, 11660323, 11658178, 11660623, 11708074, 11747292, 11747507, 11743146, 11790931, 11788891, 11788483, 11800240. పీలేరు కడప రోడ్ జీఎల్; PEG3SGL11558558, 11580528, 11587074, 11598730, 11635990, 11707253, 11801581, 11799426. రైల్వేకోడూరు నేతాజీ రోడ్ జీఎల్; PGC5SGL11417292, 11461454, 11564176, 11580923, 11589038, 11656487, 11661505, 11786893, 11786402, 11786609. రాజమండ్రి దేవీ చౌక్ జీఎల్; PBW3SGL11660532. రవీంద్ర నగర్ జీఎల్; PI95SGL11374805, 11426501, 11519473, 11521569, 11604810, 11616671, 11637185, 11707652, 11729832, 11742190, 11773502. రాయచోటి బంగ్లో రోడ్ జీఎల్; PBW4SGL11385271, 11376453, 11443608, 11510229, 11570660, 11582601, 11588020, 11635920, 11635998, 11693940, 11686432, 11761993, 11791564. (18-06-25): శ్రీకాకుళం రామలక్ష్మణ జంక్షన్ జీఎల్; PBW5SGL11510080. శృంగవరపు కోట కస్పా వీధి జీఎల్; PBW6SGL11415800, 11413265, 11707715. సూళ్లూరుపేట పాండు రంగ స్ట్రీట్ జీఎల్; PBW7SGL11382450, 11381507, 11401681, 11730914, 11794276, 11802411. తాడిపత్రి కృష్ణ పురం జీఎల్; PBW8SGL11402816, 11430650, 11458924, 11504277, 11583293, 11596103, 11612656, 11724887, 11765325, 11804333. తగరపువలస భీమిలి రోడ్ I; PIW6SGL11445713, 11529152. తిరుపతి బైరాగి పట్టెడ జీఎల్; PMB8SGL11204878, 11358134, 11439108, 11585198, 11770418, 11770939, 11803242. తిరుపతి బీజీఎల్; P442SGL11380728, 11459816, 11459849, 11459735, 11459561, 11568469, 11658150, 11692983, 11804603, 11804198. తిరుపతి ఆర్‌సీ రోడ్ జీఎల్; PNB2SGL11383299, 11532724, 11772934. (19-06-25): తిరుపతి తిలక్ రోడ్ జీఎల్; PMB9SGL 11769059. తుని సినిమా రోడ్ జీఎల్; PBW9SGL11473050, 11558152. విజయవాడ అడిషనల్ గురునానక్ కాలోనీ జీఎల్; PGH4SGL11637421, 11802028. విజయవాడ అజీత్ సింహ్ నగర్ జీఎల్; PLB9SGL11185473, 11381906, 11395476, 11685065. విజయవాడ భవానీపురం జీఎల్; PMB1SGL11439857, 11533706, 11695152, 11694618, 11723864. విజయవాడ ఎలూరు రోడ్ జీఎల్; PMB2SGL11290616, 11483673, 11483787, 11608878, 11801958. విజయవాడ గవర్నర్‌పేట్ జీఎల్; PMB7SGL11696329. విజయవాడ ఇబ్రాహింపట్నం జీఎల్; PMB6SGL11460005, 11531883. (20-06-25) విజయవాడ లబ్బీపేట్ జీఎల్; PGA8SGL11537405, 11750900. విజయవాడ వన్ టౌన్ జీఎల్; PMB3SGL11425577, 11431581, 11467805, 11473992, 11482440, 11479921, 11765649. విజయవాడ రామవరపాడు జీఎల్; PMB5SGL11707039. విజయవాడ సత్యనారాయణపురం జీఎల్; PMB4SGL11499449. వైజాగ్ బీజీఎల్; P408SGL11396627, 11729273, 11783752, 11799383. వైజాగ్ గోపాలపట్నం జీఎల్; PB91SGL11398342, 11503245, 11548903, 11634193, 11657331, 11746399. విజయనగరం ఏ జీ రోడ్ జీఎల్; PBX1SGL10989129, 11392584, 11461832, 11579711. విజయనగరం ఎంజీ రోడ్ జీఎల్; PCZ4SGL11227577, 11481542, 11597202, 11684915.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

పేద జనానికి తిండి తిప్పలు సమకూర్చినప్పుడే నిజమైన నాగరికత ఉన్నట్లు లెక్క.

-జాన్సన్

# అధిక ఫీజులపై అదుపేది?

దురుగొట్టంవాడు ఊదుతూ ఉంటే చల్లార్పుడు గొట్టంవాడు చల్లార్పుతున్నట్లుగా ఉంది ఫీజుల విషయంలో కొన్ని ప్రైవేట్ సంస్థలు, పాలకులు వ్యవహరిస్తున్న తీరు ప్రభుత్వం నిర్ణయించి ఫీజుల కంటేఎక్కువ వసూలు చేయరాదని, అలా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పాలకులు పదేపదే హెచ్చరిస్తున్నారు. కొన్ని విద్యాసంస్థలకు నోటీసులు కూడా ఇస్తున్నారు. కానీ ఇవేమీ పట్టనట్టు తమను ఏమీ చేయలేవన్నట్టుగా కొన్ని యాజమాన్యాలు ఇష్టానుసారంగా వసూలు చేస్తున్నారు. నూతన విద్యాసంవత్సరం ఇంకా ప్రారంభం కాకముందే ఈ వసూళ్ల కార్యక్రమం జోరందనుకున్నది. కొన్ని యాజమాన్యాలు అయితే గత యేడాది కన్నా ఈ యేడాది రెట్టింపు చేశారు. మరికొన్ని చోట్ల రెండు, మూడు రెట్లు పెంచిన సంస్థలు కూడా ఉన్నాయి. ఈ దోపిడీ ఎల్‌కెజి నుంచే ఆరంభం అవుతున్నది. ఎల్‌కెజికే లక్షలాది రూపాయలు వసూలు చేసే పాఠశాలలు పుట్టుకొచ్చాయి. పిల్లలనే కాదు వారి తల్లిదండ్రులను కూడా ఇంటర్వ్యూ చేసి ఆర్థికస్తోమతను అంచనా వేసుకొని సీట్లు ఇస్తున్నారు. అయితే ప్రభుత్వ నిబంధనలకు లోబడే తాము సీట్లు కేటాయిస్తున్నట్లు నామమాత్రపు రసీదు ఇస్తూ చట్టానికి చిక్కకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ దోపిడీని భరించలేక వారు అడిగిన ఫీజులు కట్టలేక తల్లిదండ్రులు కొందరు అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు. ఇది కొత్తగా వచ్చింది కాదు. ప్రతియేడాది జరుగుతున్నదే. సంబంధిత అధికారులు చర్చలు జరిపి కొన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్తున్నా ఈ ఫీజుల దోపిడీని అదుపు చేయలేకపోతున్నారు. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఈ ఫీజులు రకరకాల పేర్లతో వసూలు చేసుకుంటున్నారు. దీంతో ప్రభుత్వం రూపొందించిన చట్టంకానీ, నిబంధనలు కానీ అలాంటి వారిని ఏమీ చేయలేకపోతున్నారు. విద్యనే కాదు విద్యార్థులతోసహా విద్యాసంస్థలను అమ్ముకునే దురదృష్టపు రోజులు దాపురించాయి. నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాల మోత పెరిగిపోయింది. ఇందులో కూడా ఆదాయం చూసుకుంటున్న సంస్థలు లేకపోలేదు. బాలబాలికలకు పుస్తకాల బరువు, తల్లిదండ్రులకు ధనభారం మోయలేనంతగా పెరుగుతున్నది. ఈ విద్యా వ్యాపారం ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చింది కాదు. ఏనాటి నుంచో ఉంది. రానురాను పెరిగిపోవడం ఆందోళన కలిగించే అంశం. గతంలో ప్రైవేట్ ఆధ్వర్యంలో నడిచే బడులు సామాజిక బాధ్యతగా భావించి నడిచేవి. అప్పట్లో వాటిని అరికట్టాల్సిన అవసరం లేకుండాపోయింది. చట్టాల అవసరం అంతగా తలెత్తలేదు. కానీ ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఎయిర్‌కండిషన్ రూమ్‌లు, బస్సులు, డ్రస్సులు అంటూ ప్రతిదాంట్లో వ్యాపార ధోరణితో కొన్ని యాజమాన్యాలు వ్యవహరించడం అత్యంత దురదృష్టకరం. పోని ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుస్తున్నాయంటే అదీ లేదు. అసలు తనిఖీలే కరవైపోయాయి. సైన్స్ ల్యాబ్, ఆటస్థలాలు, గ్రంథాలయాలు వంటి ప్రాథమిక వసతులు కూడా ఉన్నా లేకపోయినా పట్టించుకోవడం లేదు. ఇదంతా ఒక్కఎత్తైతే అసలు ఏ అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలల సంఖ్య తక్కువేమీ లేదు. వాటిల్లో చదివే విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా ఉంటుంది. పాఠశాలలు మూసివేస్తే వారు ఇచ్చే బదలీ సర్టిఫికేట్ ఎందుకూ పనికిరావు. ఇవేమీ రహస్యంగా మూడోకంటికి తెలియకుండా నడిచేవి కావు. బాహాటంగా, పెద్దపెద్ద బోర్డులు పెట్టి, ప్రకటనలు ఇచ్చి, ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులను ఒప్పించి, మెప్పించి తమ పాఠశాలల్లో చేర్చుకుంటున్నారు. ఇలాఅక్రమంగా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మౌనంగా ఉంటున్నారు. యేడాదికోసారి గుర్తింపు లేని పాఠశాలల్లో పిల్లలను చేర్చవద్దని పత్రికా ప్రకటనలు ఇచ్చి దాంతో తమ బాధ్యత తీరినట్లు చేతులు దులుపుకుంటున్నారు. వారిపై క్రిమినల్ కేసులు ఎందుకు పెట్టలేకపోతున్నారో అర్థంకాదు. ఇక ఉన్నత విద్య పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. ఇంటర్మీడియేట్ అనేది సామాన్యులకు అందుబాటులో లేకుండాపోతున్నది. కొన్నిప్రైవేట్ కాలేజీలు ఇంటర్మీడియేట్‌కు రెండేళ్లకు పదిలక్షల వరకు వసూలు చేస్తున్నాయి. ఇంజినీరింగ్ విద్యపరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. ఇప్పటికే లక్షలాది మంది ఇంజినీర్లు ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. ఎన్నో కాలేజీలు విద్యార్థులు లేక మూతపడ్డాయి. ప్రధానంగా అమెరికా అధ్యక్షుడుగా ట్రంప్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత అక్కడి తలుపులు కూడా మూసుకుపోయినట్లే చెప్పొచ్చు. ఎంతోమంది అమెరికా నుండి తిరుగు ప్రయాణం పట్టారు. అక్కడి పరిస్థితులు ఏమాత్రం బాగాలేకపోవడంతో అటు చదువు కొనసాగించలేక, చిన్నాచితక ఉద్యోగాలు చేసుకునే అవకాశాలు కనుమరుగు కావడంతో వెనుతిరగక తప్పడం లేదు. ఇక మెడికల్ విద్య అనేది అందని ద్రాక్షపండుగా తయారైంది. లక్ష్మీప్రసన్నులకు మాత్రమే లభ్యమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. మెడికల్ సీటు కోటి రూపాయల వరకు అమ్ముకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇక మెడికల్‌లో పిజి సీటు రెండు నుంచి నాలుగు కోట్లకుపైగా పలుకుతున్నాయి. అంతా బహిరంగమే. దీని గురించి పాలకులకు తెలియంది ఏమీ లేదు. చదివిన, చదువుకుంటున్న వారిని ఎవరిని అడిగినా కథలుకథలుగా చెప్పుకుంటారు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. బాలబాలికలను భావిపౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యావ్యవస్థలను ఇంతటి దారుణ పరిస్థితుల్లోకి నెట్టడం దురదృష్టకరం. మారిన పరిస్థితులకు అనుగుణంగా చట్టాలకు పదునుపెట్టాలి. విద్యను వ్యాపారంగా మార్చేవారిపై ఉక్కుపాదం మోపాలి.

నీలో ఉన్న శక్తిని నీవు తెలుసుకున్నప్పుడే గమ్యం చేరగలవు. కనుక ముందు నీ గురించి నీవే పరిశోధించుకో.



రామకృష్ణ పరమహంస

నువ్వీ కార్యం సాధించలేవు అని అందరూ అన్న పనిని నిర్వహించడమే మనిషి జీవితంలో గొప్ప ఆనందం.



వాల్టర్ బెగెహాట్

# ప్రజావాక్కు



### ఉపాధ్యాయులను బాధ్యులు చేయడం తగదు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పదవతరగతి పరీక్షల మూల్యాంకనంపొరపాట్లు చేసినందున అన్నమయ్య జిల్లాలో ఇద్దరు టీచర్లను, నెల్లూరు జిల్లాలో ఇద్దరు టీచర్లను విద్యా శాఖ అధికారులు సస్పెండ్ చేసినట్లుతెలుస్తోంది. పదవ తరగతి పరీక్షలు మూల్యాంకనంలో జరిగిన తప్పులను సరిచేసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తున్న క్రమంలో ఉపాధ్యాయులను బాధ్యులు చేసింది. వాస్తవానికి స్పాట్ వాల్యుయేషన్ నిబంధనలు పాటిస్తూ ఒకరోజులో అసిస్టెంట్ ఎగ్జామినర్ ఎన్నిపేపర్స్ ఒత్తిడిలేకుండా దిద్దగలడో పరిగణలోకి తీసుకోవాలి. కానీ ప్రభుత్వం పదవతరగతి ఫలితాలను శరవేగంగా విడుదలచేసేందుకు పరీక్షల మూల్యాంకన విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులపై విపరీతమైన ఒత్తిడి పెట్టడం జరుగుతోంది. నిబంధనల మేర మూల్యాంకనం జరపాలని, ఉపాధ్యాయులపై ఒత్తిడిలేని మూల్యాంకనం ప్రతీ సంవత్సరం జరగాలని డిమాండ్ చేస్తున్నాయి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

### 'కోటా'లోనే ఎందుకు విద్యార్థుల ఆత్మహత్యలు?

**ప్రవేశపరీక్షల** శిక్షణకు కేంద్రంగా ఉన్న రాజస్థాన్ రాష్ట్రంలోని 'కోటా' నగరంలో విద్యార్థుల ఆత్మహత్యలు ఆందోళనకర రీతిలో పెరిగిపోతుండటం పై సుప్రీంకోర్టు ఈ మధ్యనే తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. 2023 సంవత్సరంలో నగరంలో 26 మంది విద్యార్థులు ఆత్మహత్యలు, 2025లో ఇప్పటికే 14 ఆత్మహత్యలు నమోదయ్యాయి. ఈ భయంకర సంఖ్య జాతీయస్థాయిలో ఆందోళన రేకెత్తిస్తోంది. తక్షణమే కోటాలో ఆత్మహత్యలను నిరోధించడానికి వ్యవస్థాగత విద్యాసంస్కరణలు చేపట్టాలి. అలాగే ఆ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు తక్షణ పటిష్ట చర్యలు చేపట్టి బాధ్యులైన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలి.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### గురుకులాలలో ఇంటర్మీడియేట్ కోర్సులు

వచ్చే విద్యా సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీమైనారిటీ గురుకులాలలో తప్పనిసరిగా ఇంటర్మీడియట్ స్థాయిలో అన్ని కోర్సులు ఎంపీసీ, బైపిసి, హెచ్ఈసి, సిజిసి, ఎంఇసి అన్నికోర్సులను ప్రవేశపెట్టాలి. హిస్టరీ, సివిక్స్, కామర్స్ వంటి కోర్సులను కూడా తప్పనిసరిగా ప్రారంభించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

### పోలికలు మంచిది కాదు

**ఇందిరాగాంధీ,** నరేంద్ర మోడీల మధ్య ఎవరు గొప్ప అనే సంవాదం ఈ మధ్యతరచుగా పేపర్లలో వ్యాసాలు, సభలలో ఉపన్యాసాలు దర్శన మిస్తున్నాయి. గతంలో జరిగిన ఐదు యుద్ధాల్లోనూ పాకిస్థాన్ భారత్‌చేతిలో చిత్తుగా ఓడిపోయింది. అప్పటి ప్రధానులైన జవహార్‌లాల్ నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరా గాంధీ, వాజ్ పేయి, ఇప్పటి నరేంద్రమోడి ఆచి తూచి వ్యవహరించి భారత్‌కు విజయబాటలు వేసారు. ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ ప్రజాప్రభుత్వమని దేశ విదేశీ నాయకులు కీర్తిస్తున్నారు. పాకిస్థాన్‌మీద చేసిన సర్జికల్‌స్ట్రైక్, ఆపరేషన్ సిందూర్‌ల పర్యవసానంతో మోడీప్రతిష్ట ప్రపంచంలో పైస్థాయికి చేర్చింది. ఇద్దరిమధ్య పోలికలు తీసుకురావడం మంచిది కాదు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### పరిస్థితిని చక్కదిద్దాలి

హైడ్రా కొన్ని దూకుడుగా చేసినా కొన్ని కొన్ని సందర్భాలలో కొంచెం ఆచితూచి నిర్ణయాలు తీసుకోవడం ముఖ్యంగా చెరువులను ఆశాంతము ఆక్రమణ నిర్మితాలైన కళాశాలల విషయంలో ఎకనామిక్ ఇయర్స్ దృష్టిలో పెట్టుకొని సమయము ఇవ్వడము అభినందించవలిసిన విషయమే. అలాగేప్రభుత్వం ఫుటపత్‌లపై ఇష్టారాజ్యంగా షాపులు పెట్టి పాదచారులకు ఎంత ఇబ్బందికరమో, కార్లలో నిత్యంతిరిగే అధికారులకు తెలియదు. ట్రాఫిక్ పోలీసులు పాపం వింత చూసే మనుషుల్లాగే ఉంటున్నారు. లోకల్ ఇన్ఫ్లుయెన్స్‌కి బై చెప్పి ఈ పరిస్థితిని చక్కదిద్దకపోతే ప్రమాదాలు తప్పవు.

- గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

### విద్యుత్ ఛార్జీల వివరాలు

మన రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల బిల్లులో ప్రధానంగా వినియోగం అయిన యూనిట్ల ప్రకారం వినియోగ ఛార్జీ ఉంటుంది. దానిపై కస్టమర్ ఛార్జీ, పన్ను, సర్ఛార్జీ, వగైరా ఉండొచ్చు. ఇది కాక కోడ్‌లో ఉంటూ అదనంగా ఏమి ఊహించలేని ఛార్జీలు కలిపి బిల్లు చాలాఎక్కువగా ఉంటున్నది. కంప్యూటర్‌లో వివరం రానప్పుడు, దానిసూచీ బిల్లు వెనుక నోట్‌లో ఉంటే తెలుస్తుంది. కార్యాలయంలో అవి గతం వినియోగంపై ఛార్జీలు అని చెప్తున్నారు. కొన్ని బిల్లులు మెషిన్‌లోబిల్లు రాలేదని కన్స్యూమర్ ఎప్ ద్వారా చూసి కట్టమని చెప్తున్నారు. కనీసం యూనిట్ల సంఖ్య అయిన తెలియనప్పుడు అమౌంట్‌నీ ఎవరూ ఊహించలేరు. మరి బిల్లు సకాలంలో చెల్లించే ముందే నివృత్తి కావాలి.

-బొల్లోజు మేఘానధ్, విశాఖపట్నం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఎంతకాలం ఈ వాచావాత్సల్యం?

**కనీస మద్దతు ధర ఏప్రాతిపదికపై నిర్ణయిస్తారో రైతులు పెడుతున్న ఖర్చులు ఎలా అంచనా వేస్తారో ఎవరికీ అర్థంకాని నిగూఢరహస్యంగా మారిపోయింది. కనీస మద్దతు ధర నిర్ణయించడానికి ఎలాంటి స్థిరమైన గణిత నమూనా లేదని వ్యవసాయోత్పత్తుల వ్యయాల ధరల కమిషన్‌కు 1998లో భానుప్రతాప్‌సింగ్ కమిటీ అధికారికంగా ప్రకటించింది. పూర్వపరాల్లోకి వెళ్లితే 1967లో దేశంలో ఏర్పడిన ప్రత్యేక పరిస్థితుల ఆధారంగా 'ఝా' కమిటీ సిఫారసు మేరకు వ్యవసాయోత్పత్తుల ధరల కమిషన్‌ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ తర్వాత కాలంలో వ్యవసాయరంగంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా డాక్టర్ 'సేన్' కమిటీ సూచనల మేరకు వ్యవసాయోత్పత్తుల వ్యయాల ధరల కమిషన్‌ను ఏర్పాటు చేశారు. మద్దతు ధర నిర్ణయించడంలో కీలకపాత్ర వహించేది ఈ కమిషనే.**

దామెర్ల సాయిబాబ

మాటలు కోటలు దాటుతుంటే చేతలు గడప దాటలేదంటారు. వ్యవసాయం విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు ఇందుకు అద్దం పడుతున్నాయి. కోట్లాది రూపాయలతో ఎన్నో రాయితీలతోపాటు రైతుల సంక్షేమం కోసం మరెన్నో కార్యక్రమాలు చేపడుతున్నా రైతుల జీవన విధానంలో ఆశించిన మార్పులు రావడం లేదు. ఎవరెన్ని మాట్లాడినా, ఎంత చేశామని చెప్పుకుంటున్నా దేశంలో రైతుల పరిస్థితి నానాటికీ దిగజారిపోతున్నది. కారకులు ఎవరైనా, కారణాలు ఏమైనా రైతులు ఎంతోకాలంగా బలైపోతూనే ఉన్నారు. 'నీ చేతన్ నా చేతన్ వరమడిగిన కుంతి చేత వాసవి చేతన్... అరయంగ కర్ణుడీల్గే ఆరువ్వురి చేతన్ అన్నట్లు రైతుల ఈ దుస్థితికి ఎంతో మంది మరెన్నో విభాగాలతోపాటు ప్రకృతి చేస్తున్న విన్యాసాలు కూడా కారణాలవుతున్నాయి. ప్రకృతి ఎందుకోఏమోకానీ రైతులపట్ల పగబట్టి పంతం పూని, దెబ్బ మీద దెబ్బ కొడుతున్నదేమోననిపిస్తున్నది. అయితే అతివృష్టి, లేకుంటే అనావృష్టితో అన్నదాతలు అల్లాడిపోతున్నారు. ఈసారి ఖరీఫ్ సీజన్‌పై అకాల వర్షాలు, వడగండ్ల వానలు విరుచుకుపడ్డాయి. పండించిన పంటలు అమ్ముకోవడంలో రైతులు పడిన, పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రంలో పాలకులు తీసుకుంటున్న జాగ్రత్తలు, ఇస్తున్న ఆదేశాలు కిందిస్థాయిలో అమలు జరగడం లేదనే చెప్పొచ్చు. రైతులకు చేయూతనిచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం క్వింటాలుకు ఐదువందల రూపాయలు బోనస్ ప్రకటించింది. మార్కెట్లో ఈసారి రెండువేలకు మించి ధర లేకపోవడంతో రైతుల్లో అధికశాతం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తమ ధాన్యాన్ని తీసుకువస్తున్నారు. కేంద్రప్రభుత్వం ప్రకటించిన రూ. 2,300తోపాటు ఐదు వందల బోనస్‌తో క్వింటాలుకు రూ.2,800 వస్తుండడంతో రైతులకు కొంత ఊరట లభిస్తున్నది. అయితే ధాన్యం కొనుగోలు దగ్గర రైతులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. గత రెండు నెలల నుంచి కురుస్తున్న అకాల వర్షాలు వారికి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. కొనుగోలు కేంద్రాల్లోకి తీసుకువచ్చిన తర్వాత కూడా కళ్లముందే నీటిపాలవుతుంటే నిస్సహాయంగా చూస్తున్న అన్నదాతల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. కొన్ని కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం ఉండదు. ధాన్యపు రాశులకు రక్షణ ఉండదు. ఒకపక్క ప్రభుత్వం ఒక్క నిముషం కూడా ఆలస్యం చేయకుండా రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రకటనలు ఇస్తుంటే కిందిస్థాయిలో ఒక్కరోజు కాదు, రెండు రోజులు కాదు వారాల తరబడి వేచిచూడాల్సిన పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. వర్షం వస్తే నానిపోతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో తమ ధాన్యాన్ని సత్వరం కొనుగోలు చేయాలంటూ రోడ్ల మీదకు వచ్చి ధర్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా అధికారుల మధ్య సమన్వయం లేకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. విక్రయించడంలోనే కాదు విత్తే దగ్గర నుంచి రైతులు పడుతున్న కష్టాలు అన్నీఇన్నీ కావు. మొత్తం వ్యవసాయరంగానికి మూలం విత్తనాలు. ఎరువులు, గిట్టుబాటు ధర, అలాగే మొలచిన మొక్కలకు చీడపీడలు ఆశించకుండా కాపాడే క్రిమిసంహారక మందులు, మారిన వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఈ అంశాలు వ్యవసాయరంగంలో అత్యంత ప్రధానమైనవి. నాణ్యమైన విత్తనాలు, సరసమైన ధరలకు సకాలంలో అందించాలి. ప్రయత్నం చేస్తున్నట్లు గత రెండు, మూడు దశాబ్దాలుగా పాలకులు చెబుతూనే ఉన్నారు. కానీ వాస్తవ పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. ఈ యేడాది రెండు వారాలముందే నైరుతిరుతుపవనాలు దేశంలోకి ప్రవేశించాయి. తెలుగురాష్ట్రాలను తాకాయి. అటు ధాన్యాన్ని అమ్ముకోవడం ఒక సమస్య అయితే ఇప్పుడు విత్తనాలు, ఎరువులతో సాగుకు సమాయత్తం కావాల్సిన తరుణం. గత మంగళవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ముందస్తు వానలు రావడంతో అందుకు అనుగుణంగా రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని తక్షణం కొనుగోలు చేయాలని, అలాగే సాగుకు ముందస్తు ప్రణాళికతో అడుగులు వేయాలని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి అన్ని జిల్లా కలెక్టర్లతో మాట్లాడారు. అలాగే నకిలీ విక్రేతలపై కొరడాలు ఝుళిపించాలని, ఏ పరిస్థితుల్లోనూ నకిలీ, నాసిరకం విత్తనాలు సరఫరా కాకూడదని ఆదేశాలు ఇచ్చారు. ఇప్పుడే కాదు గతంలో ఉన్న పాలకులు కూడా ఇలాగే ఎన్నో హెచ్చరికలు, ఆదేశాలు ఇచ్చారు. వందలాది క్వింటాళ్ల నకిలీ, నాసిరకం విత్తనాలు, క్రిమిసంహారక మందులు పట్టుబడ్డాయి. కొందరిని జైళ్లకు పంపించారు. అయినా ఇది ఆగడం లేదు. అంతేకాదు రెండేళ్ల క్రితం తెలంగాణ హైకోర్టు కూడా ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. విత్తనాల కోసం రైతులు ప్రైవేట్ వ్యాపారులపై ఆధారపడాల్సివస్తుందని, వారిపై ప్రభుత్వ నియంత్రణ లేదంటూ అందిన ఒక లేఖను హైకోర్టు ప్రజాప్రయోజన వ్యాజ్యంగా పరిగణనలోకి తీసుకుంది. దీనిపై అప్పటి ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యవసాయరంగ కార్యదర్శి, రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్‌తోపాటు మరి కొందరు ఉన్నతాధికారులకు నోటీసులు ఇచ్చింది. అప్పట్లో కొంత కలకలం రేపి చర్యలు చేపట్టారు. ఆ తర్వాత మామూలే. వాస్తవానికి నకిలీ, నాసిరకం విత్తనాల సమస్య రానురాను తీవ్రరూపం దాలుస్తున్నది. తల తాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి మొత్తం పెట్టుబడి పెట్టి శ్రమంతా చేసిన తర్వాత కోతకు వచ్చేసమయంలో అవి నాసిరకమో? నకిలీవని తెలితే రైతు కుప్పకూలిపోతున్నాడు. మళ్లీ పెట్టుబడికి డబ్బు తెచ్చే మార్గం లేక, మరో తోవలేక, ఆత్మాభిమానం చంపుకొని అప్పులవారి ముందు తలవంచుకోలేక అన్నదాతలు బలవర్మణాలకు గురవుతున్నారు. ఒక్కరు కాదు, ఇద్దరు కాదు దేశంలో వేలాది మందిని నేల తల్లిని నమ్ముకున్న హాలికులు అదే భూమిలో అర్థాంతరంగా కలిసిపోతున్నారు. ఇదేదో ఇప్పుడు ఈ ప్రభుత్వాలు వచ్చిన తర్వాత ప్రారంభం కాలేదు. మొన్న పొగాకు రైతులు, నిన్నపత్తి రైతులు, మిర్చి రైతులు పండ్లతోటల రైతులు ఇలా ఒక్కరేమిటి అన్ని రకాల రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. విత్తన చట్టం అన్నదాతల కంటే దళారులకే ప్రయోజనకరంగా ఉందనే ఆరోపణలను కొట్టివేయలేం. వాస్తవంగా ఆయా రాష్ట్రాల వ్యవసాయశాఖ అధికారులు దుకాణాల నుంచి నమూనాలు సేకరించి పరీక్షిస్తే తప్పవిత్తనాల అక్రమ వ్యాపారం బయటపడే అవకాశం లేదు. ఆ మేరకు ప్రయోగశాలలు లేకపోవడమో, అవినీతి చోటుచేసుకోవడంతో క్షేత్రస్థాయిలో పరిస్థితులు అదుపు తప్పిపోతున్నాయి. ఇక కేంద్రప్రభుత్వం మొన్న బుధవారం వరితోసహా పధ్నాలుగు పంటలకు మద్దతు ధర ప్రకటించింది. ఇదిసాగులో పెరిగిన పెట్టుబడులకుఏమాత్రం అనుగుణంగా లేదని రైతులు పెదవి విరుస్తున్నారు. వరి పంటకు కేవలం అరవైతొమ్మిది రూపాయలు పెంచారు. మిగిలిన పంటల విషయంలో కూడా అంతంత మాత్రంగానే ఉంది. ఈమద్దతు ధర ఏమాత్రం గిట్టుబాటు కావడంలేదు. కనీస మద్దతు ధర ఏప్రాతిపదికపై నిర్ణయిస్తారో రైతులు పెడుతున్న ఖర్చులు ఎలా అంచనా వేస్తారో ఎవరికీ అర్థం కాని నిగూఢరహస్యంగా మారిపోయింది. కనీస మద్దతు ధర నిర్ణయించడానికి ఎలాంటి స్థిరమైన గణిత నమూనా లేదని వ్యవసాయోత్పత్తుల వ్యయాల ధరల కమిషన్‌కు 1998లో భానుప్రతాప్‌సింగ్ కమిటీ అధికారికంగా ప్రకటించింది. పూర్వపరాల్లోకి వెళ్లితే 1967లో దేశంలో ఏర్పడిన ప్రత్యేక పరిస్థితుల ఆధారంగా 'ఝా'కమిటీ సిఫారసు మేరకు వ్యవసాయోత్పత్తుల ధరల కమిషన్‌ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ తర్వాత కాలంలో వ్యవసాయరంగంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా డాక్టర్ 'సేన్' కమిటీ సూచనల మేరకు వ్యవసాయోత్పత్తుల వ్యయాల ధరల కమిషన్‌ను ఏర్పాటుచేశారు. మద్దతు ధర నిర్ణయించడంలోకీలకపాత్ర వహించేది ఈ కమిషనే. ఏదిఏమైనా విధానాలు అమలులో ఉన్న లోపాలకారణంగా రైతులకు న్యాయమైన గిట్టుబాటు ధర లభించడం లేదనేది వాస్తవం. ఖర్చుపెరిగి, రాబడితగ్గి అన్నదాతలు అప్పులపాలైపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. నిజమైన భారతదేశం గ్రామాల్లో ఉన్నదని, గ్రామస్వరాజ్యం సాధించిన రోజే స్వాతంత్ర్య ఫలాలు అందినట్లని మహాత్ముడు చేసినప్రవచనం నేటికీ ప్రామాణికమైనదే. ఇప్పుడు రైతులకు కావాల్సింది వాచావాత్సల్యం కాదు. రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం దేశానికి ఏమాత్రం క్షేమంకాదు. వారికున్న ఏకైక ఉపాధి వారిపాలిట మృత్యువు కాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. ●

ఒక్క మాట

# ఉద్యమకారుల త్యాగాలు గుర్తించాలి

ప్రొ. ననుమాస స్వామి

పోరాటమే శ్వాసగా సాధించిన తెలంగాణ నిత్య ఉద్యమ స్ఫూర్తికి నిదర్శనంగా నిలుస్తుంది. విద్యార్థుల బలిదానాల వల్ల, ఉద్యమకారుల త్యాగాల వల్ల ఏర్పడిందే తెలంగాణ రాష్ట్రం. 60 ఏళ్లుగా కంటున్న తెలంగాణ ప్రజల ప్రత్యేక రాష్ట్ర కల 2014లో నెరవేరింది. 2025 జూన్ 2 నాడు యావత్ తెలంగాణ ప్రజలు రాష్ట్రావతరణ పండుగ జరుపు కొనే శుభ సమయమిది. ఇప్పటికీ తెలంగాణ ప్రజల ఆకాంక్షలు ఇంకా నెరవేరకుండానే మిగిలి ఉన్నాయి. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు భారతీయులందరూ సంతోష పడ్డట్టుగానే తెలంగాణ ప్రజలు మా రాజ్యం మాకు వచ్చిందని సంతోష పడ్డారు. రాజకీయ పార్టీల పాలన ఎలా ఉన్నప్పటికీ దేశభక్తి ప్రధానంగా సాగినవిధంగానే స్వరాష్ట్రంలోనూ ప్రజలు సాగుతూ వచ్చారు. చూస్తుండగానే దశాబ్ద కాలం గడిచి పోయింది. తొలుత ఒక పార్టీ, మలిత ఒక పార్టీలకు తప్ప తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అమరుల త్యాగాలకు సరియైన న్యాయం జరగలేదు. ఉద్యమకారుల పెన్షన్లు, స్థలాలహామీలు అటకెక్కాయి. తెలంగాణ అమరుల త్యాగాల స్ఫూర్తి, చరిత్రకు అద్దం పట్టే స్మారక భవనం నిరుపయోగంగా ఉంది. 'నానాటికి తీసికట్టు నాగంబొట్టు' నానుడిని జ్ఞాపకం తెప్పిస్తున్నాయి. 2023 సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభయహస్తం పేరుమీద ఇచ్చిన భగవద్గీత లాంటి ఎన్నికల ప్రణాళికలో, తెలంగాణ ఏర్పడాలని సమైక్య రాష్ట్రంలో తొలి, మలి దశ ఉద్యమంలో పోరాడిన యోధుల త్యాగాలను గుర్తించి వారికి గౌరవ వేతనం ఇస్తామని, ఇంటి స్థలం 250 గజాల ఇస్తామని స్పష్టంగా హామీ ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ప్రాణాలకు తెగించి పోరాడిన తొలిమలి తెలంగాణ ఉద్యమకారుల అనంత త్యాగాలపై పాలకులు చూపుతున్న వివక్షతను మండలిలో, అసెంబ్లీలోనూ ప్రజా ప్రతినిధులు కొందరు లేవనెత్తారు. పాలకులు ఇప్పటికైనా ఉద్యమకారుల త్యాగాలను గుర్తించాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే 1969 ఉద్యమకారుల నాయకుడొకరు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని 2015లో కల్సి జైలుపాలైన ఉద్యమకారులకు పెన్షన్లను ఇవ్వాలని కోరారు. ఆయన భూరి మనస్సుతో నూతన తెలంగాణ రెండో అవతరణ(2016) దినోత్సవ వేడుకల్లో 100మంది ఉద్యమకారులకు పెన్షన్ అమలుకు ఒక జాబితా తయారుచేసి ప్రకటించబోయారు. నకిలీ ఉద్యమకారులు ఆ పెన్షన్ జాబితాను వేడుకల సభలోనేతీవ్రంగా అడ్డుకొన్నారు. అంతేగాదు సభ రసాభాసమవుతుందని ముఖ్యమంత్రి ముందే గ్రహించి రాష్ట్రగవర్నర్ మాట్లాడ్డం ఆపగానే తాను ప్రసం గించకుండానే ఆ వేదిక దిగిపోయిన దుర్గతి పట్టింది. అంతే ఆనాటి నుండి ఏ ముఖ్యమంత్రి వచ్చినా ఉద్యమకారుల పెన్షన్ల ఊసేఎత్తలేదు. ఉద్యమకారుల త్యాగాలవల్లే రాష్ట్రం ఏర్పడిందని పెన్షన్లు వారి హక్కు అంటూ అదివారికి గౌరవ వేతనమని కోర్టుచెప్పిన విషయం విస్మరించొద్దు. సెంట్రల్ జైలులో శిక్ష అనుభవించిన 278 మంది ఉద్యమకారులు ఇటీవల తెలంగాణ హైకోర్టు నుండి పెన్షన్ అర్హత సంపాదించారు. వారి పెన్షన్ల కోసం ప్రజాప్రతినిధులు రాష్ట్ర ముఖ్య మంత్రికి లేఖలురాశారు. ముఖ్యమంత్రి కార్యాలయ సెక్రెటరీ ఆదేశాలతో ప్రిన్స్‌ఫల్ సెక్రటరీరెవిన్యూ శాఖ వారు పెన్షన్ పాలసీ రూపొందించేందుకు అనుమతి ఇవ్వాలిందిగా రెవిన్యూ మంత్రికి రాశారు. ముఖ్యమంత్రి గుర్తింపు పొందిన తొలి ఉద్యమకారులకు 2025 జూన్ 2 నాడు తెలంగాణ 11వ అవతరణోత్సవాన్ని పురస్కరించుకొని పెన్షన్లని ప్రకటిస్తే ప్రతిష్టాత్మకంగా ఉంటుంది. ●

# పొగాకు ఉత్పత్తులను నిషేధించలేమా?

డి. మోహన రావు

రెండువేల ఇరవైఐదులో మనం నిలబడి ఉన్న ఈ తరుణంలో, మన సమాజం ఎదుర్కొంటున్న అత్యంత ప్రమాదకరమైన, నిశ్శబ్ద హంతకులలో పొగాకు వినియోగం ఒకటి. పొగాకు కోరల్లో చిక్కుకుని వేలాదిమంది మరణిస్తున్నారు. ఆకర్షణీయమైన ప్యాకింగ్లతో, రకరకాల రుచులతో యువతను పొగాకు ఉత్పత్తులకు ఆకర్షించేటట్లు పరిశ్రమలు చేస్తున్నాయి. పొగాకు, నికోటిన్ ఉత్పత్తులపై పరిశ్రమ వ్యూహాలను, మత్తెక్కించే మాయమాటలతో చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే, పొగాకు పరిశ్రమ మన భవిష్యత్తును, ముఖ్యంగా యువతను, ఎలా తమ వ్యూహాలతో వలలో వేసుకుంటుందో తెలియజేయాలి. రుచికరమైన ఫ్లేవర్లు, ఆకర్షణీయమైన డిజైన్లతో పిల్లలను, యువతను ఎలా ఆకర్షిస్తున్నారో మనం తెలుసుకోవాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ గ్లోబల్ టొబాకో ట్రెండ్స్ రిపోర్ట్ 2000–2030 (2024) ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికీ 125 కోట్ల మందికి పైగా పొగాకును వినియోగిస్తున్నారు. ఇది ప్రతి ఐదుగురిలో ఒకరు పొగాకును వాడుతున్నారని స్పష్టం చేస్తోంది. 2000లో వయోజన జనాభాలో మూడింట ఒక వంతు పొగాకు వాడుతుండగా, 2022 నాటికి ఈ సంఖ్య ఐదింట ఒక వంతుకు తగ్గింది. తక్కువ, మధ్య ఆదాయ దేశాలలో పొగాకు వినియోగం వేగంగా తగ్గుతున్నప్పటికీ, ఆగ్నేయాసియా ప్రాంతంలో అత్యధికంగా 26.5శాతం పొగాకు వినియోగదారులున్నారు. ఆ తర్వాత యూరోపియన్ ప్రాంతం (25.3శాతం)తో, 2030 నాటికి యూరోపియన్ ప్రాంతంలోనే అత్యధిక రేట్లు ఉంటాయని ప్రపంచ ఆరోగ్యసంస్థ అంచనా. 2025 నాటికి పొగాకు వినియోగంలో 30శాతం తగ్గింపు అనే ప్రపంచలక్ష్యాన్ని మనం చేరుకోలేదని, కేవలం 25శాతం తగ్గుదల మాత్రమే ఉంటుందని అంచనా. మరీ ఆందోళనకరమైన విషయమేమిటంటే యువతను ఎలావలలో వేసుకుంటున్నారు అనే పరిశోధన చేసింది. దీని ప్రకారం 3.9కోట్ల మంది 13నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సున్న పిల్లలు పొగాకును ఉపయోగిస్తున్నారు. ఇది పరిశ్రమ ఆకర్షణీయమైన వ్యూహాలకు నిదర్శనం. 2025 నాటికి ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తాజా అంచనాలు హెచ్చరిస్తున్నాయి, ముఖ్యంగా యువతను లక్ష్యంగా చేసుకుని పొగాకు పరిశ్రమ అనుసరిస్తున్న మార్కెటింగ్ వ్యూహాల వల ప్రపంచవ్యాప్తంగా ఏటా సుమారు 80 లక్షల మంది పొగాకు కారణంగా మరణిస్తున్నారు. ఇందులో 70 లక్షల మందికి పైగా ప్రత్యక్ష పొగాకు వాడకం వల్ల, సుమారు 13 లక్షల మంది సెకండ్‌హ్యాండ్ పొగాకుకు గురికావడం వల్ల మరణిస్తున్నారు. ఈ మరణాలలో 80 శాతం అల్ప, మధ్య ఆదాయ దేశాలలోనే సంభవిస్తున్నాయి. ఇది పేదరికం ఆరోగ్య అసమానతలకు అద్దం పడుతోంది. పొగత్రాగే వారికి దగ్గరగా ఉండేవారు పీల్చే




'సెకండ్ హ్యాండ్ పొగ' కూడా అంతే ప్రమాదకరం. దీని వలన ఏటా ప్రపంచవ్యాప్తంగా 13లక్షల మంది మరణిస్తున్నారు. ఈ సెకండ్‌హ్యాండ్ పొగాకుకు గురై ఏడాదికి అరవైఐదు వేలమంది పిల్లలు మరణిస్తున్నారు, ఇది మన నిర్లక్ష్యానికి నిదర్శనం. నివేదికల ప్రకారం, 2025 నాటికి ఈ సంఖ్యలు పెద్దగా తగ్గలేదు, ఎందుకంటే బహిరంగ ప్రదేశాలలో పొగత్రాగడం ఇంకా కొనసాగుతోంది. అమాయకులను విషపు కోరల్లోకి లాగుతోంది. దురదృష్టవశాత్తు, పొగాకు ఉత్పత్తి, వినియోగంలో ప్రపంచంలో మనదేశం రెండవ స్థానంలో ఉంది. దేశంలో సిగరెట్, బీడీ, చుట్ట, హుక్కాల రూపంలో పీల్చడం ద్వారా, అలాగే ఖైనీ, గుట్కా వంటి నమిలే పొగాకు రూపంలో వినియోగిస్తున్నారు. భారత ప్రభుత్వ నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్ 2024 సర్వే ప్రకారం, 10నుండి 14 సంవత్సరాల వయస్సుగల పిల్లలు రెండు కోట్ల మందికి పైగా పొగాకు వ్యసనానికి గురవుతున్నారు. ప్రతిరోజూ దాదాపు 5500 మంది కొత్తగా ఈ వ్యసనంలోకి అడుగుపెడుతున్నారు. ప్రతి ఏటా సుమారు 13.5 లక్షల మంది మరణాలకు పొగాకు కారణమవుతుంది. భారతదేశ జి.ఎ.టి.ఎస్. (గ్లోబల్ అడల్ట్ టొబాకో సర్వే) ఇండియా 2 (2016–17) ప్రకారం, 15 సంవత్సరాలు పైబడిన పెద్దలలో మొత్తం పొగాకు వినియోగం 28.6శాతం (2009–10 లో 34.6శాతం నుండి తగ్గుదల)పురుషులలో ఇది 42.4శాతం కాగా, మహిళలలో 14.2శాతం. ధూమపానం వలన పది లక్షల మంది, నమలడం, పీల్చడంవంటి ఇతర మార్గాల ద్వారా 3.5 లక్షల మంది ప్రజలు చనిపోతున్నారు. గ్లోబల్ యూత్ టోబాకో సర్వే 2024 ప్రకారం, సిగరెట్ తాగే అలవాటు ప్రారంభమయ్యే సగటు వయస్సు 11.5 సంవత్సరాలు కాగా, బీడీకి 10.5 సంవత్సరాలు, పొగరాని పొగాకు వినియోగంలో 9.9 సంవత్సరాలుగా ఉంది. ఈగణాంకాలు పరిశ్రమ వ్యూహాలు ఎంతగా పని చేస్తున్నాయో, మన భవిష్యత్తును ఎలా ప్రశ్నార్థకం చేస్తున్నాయో స్పష్టం చేస్తున్నాయి. దేశంలో 15 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న జనాభాలో 28.6శాతం మంది పొగాకును ఉపయోగిస్తున్నారు. పొగాకు వినియోగం పల్లెలలో కంటే పట్టణాలలో ఎక్కువగా ఉంది. ఇళ్లల్లో 48.8శాతం, పనిచేసే ప్రదేశంలో 26.2శాతం, రెస్టారెంట్లలో 7.4శాతం, బస్సులు, రైళ్లలో 13.3శాతం మంది సెకండ్ హ్యాండ్ పొగాకుకు గురవుతున్నారు. ఈ పరిస్థితి మారాలి. ప్రతి పౌరుడికి స్వచ్ఛమైన గాలి పీల్చేహక్కు ఉంది. పొగాకు వాడకం ద్వారా ఒక వ్యకి ఆయుః ప్రమాణం 15 సంవత్సరాలు తగ్గిపోతుంది. ప్రపంచవ్యాప్తంగా సంభవించే క్యాన్సర్ మరణాలలో 25శాతం పొగాకు వాడకం వల్ల సంభవిస్తున్నాయి. క్యాన్సర్, క్షయ, ఆస్తమా, సిఒపిడి వంటి శ్వాసకోశ వ్యాధు లతో పాటు గుండెవ్యాధులు, బ్రెయిన్ స్ట్రోక్‌తో సహా మధు మేహం, బి.పి వంటి అనేక దీర్ఘకాలిక వ్యాధులకు పొగాకు వాడకం ప్రధాన కారకం. దీనిలో ఉండే నికోటిన్ అనారోగ్యం కలిగిస్తుంది. పొగాకు నమలడం వల్ల చిగుళ్లు, దంత సమస్యలు, నోటి నుండి జీర్ణాశయం వరకూ ఉండే అవయవాల క్యాన్సర్లు, ల్యుకోప్లాకియా లాంటి వ్యాధులు వస్తాయి. పొగాకు వినియోగం ప్రపంచ ఆర్థికవ్యవస్థపై గణనీయమైన భారాన్ని మోపుతుంది. ఆరోగ్య సంరక్షణ ఖర్చులు ఉత్పాదకత కోల్పోవడం వల్ల ఏటా సుమారు 1.4 ట్రిలియన్ల నష్టం అంచనా వేయబడింది. ●

# జెకె అభివృద్ధిని ఎవ్వరూ అడ్డుకోలేరు..!

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



**జమ్ము, మే 30:** జమ్మూకశ్మీర్‌లో ప్రారంభమైన అభివృద్ధి ఎలాంటి అవాంతరాలు ఎదురైనా కొనసాగుతుందని కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా ఉద్ఘాటించారు. భారత్‌కు హాని తలపెట్టాలని చూసిన వారికి తగిన రీతిలో సమాధానం ఇస్తామని హెచ్చరించారు. పూంచ్ జిల్లాలో పర్యటించిన అమిత్ షా, పాకిస్థాన్ దాడుల్లో దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించారు. ఈ దాడుల్లో మరణించినవారి కుటుంబాలను పరామర్శించిన అమిత్ షా వారికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. అనంతరం బాధిత కుటుంబాల్లోని యువకులకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. పాక్ దాడుల సమయంలో కశ్మీరీ పౌరులు, అధికారులు చూపిన ధైర్యం, దేశభక్తి దేశానికి మరింత బలాన్నిచ్చాయని అమిత్ షా పేర్కొన్నారు. దెబ్బతిన్న ప్రాంతాలకు కేంద్రం త్వరలోనే పునరావాస ప్యాకేజీ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. దాడుల సమయంలో పౌరులను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో రాష్ట్ర అధికార యంత్రాంగం చురుకుగా పనిచేసిందని అమిత్ షా ప్రశంసించారు. జమ్మూకశ్మీర్ అభివృద్ధి ఆగిపోవడం కానీ, నెమ్మదించడం కానీ జరగదు. 2014లో ఎంత వేగంతో అభివృద్ధి ప్రారంభమైందో, అంతే వేగంతో కొనసాగుతుంది. నరేంద్ర మోడీ ప్రధాని అయ్యాక బంకర్లు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. దాదాపు 9,500పైగా బంకర్లు నిర్మించాం. బంకర్లు ఆ మూడు రోజుల్లో పౌరుల ప్రాణాలు కాపాడడంలో కీలక పాత్ర పోషించాయి. పెద్దసంఖ్యలో మరిన్ని బంకర్లను భారత ప్రభుత్వం నిర్మిస్తుంది. వీటి సాయంతో ఏదైనా సమస్య వచ్చినప్పుడు ప్రజలను కాపాడగలమని హోం మంత్రి అన్నారు. పాక్ దురాక్రమణలను సమర్థవంతంగా అడ్డుకున్న బీఎస్ఎఫ్‌ను కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రశంసించారు. బీఎస్ఎఫ్ దెబ్బకు జమ్మూకశ్మీర్ సరిహద్దుల్లోని 118కిపైగా శత్రు స్థావరాలు ధ్వంసం అయ్యాయని ఆయన అన్నారు. అంతేకాదు పాక్‌కు చెందిన నిఘా నెట్‌వర్క్‌ను బీఎస్ఎఫ్ కూల్చేసిందని, దానిని మరమ్మత్తు చేయడానికి చాలా (45) సంవత్సరాలు పడుతుందని అమిత్ షా పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత అమిత్ షా మొదటి సారిగా జమ్మూకశ్మీర్‌లో రెండు రోజుల పర్యటన చేపట్టారు. జమ్మూకశ్మీర్ భద్రతా పరిస్థితిని, అమర్‌నాథ్ యాత్ర సంసిద్ధతను సమీక్షించారు. పాకిస్థాన్ దాడులకు గురైన వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్‌ను అమిత్‌షా ప్రశంసించారు. బీఎస్ఎఫ్ భారతదేశపు మొదటి రక్షణ శ్రేణిగా పనిచేస్తుంది. ఎడారులు, పర్వతాలు, అడవులు సహా అత్యంత కఠినమైన భూభాగాల్లో అచంచలమైన అంకిత భావంతో బీఎస్ఎఫ్ పనిచేస్తోంది. భారత సరిహద్దులపై ఏ రకమైన దాడి జరిగినా, అది వ్యవస్థీకృతమైనా, అసంఘటితమైనా, రహస్యమైనా, బహిరంగమైనా సరే మొదట దానిని ఎదుర్కొనేది బీఎస్ఎఫ్ జవాన్లే. వారి శౌర్యం, త్యాగం ప్రశంసనీయమని అమిత్ షా కొనియాడారు.



## ప్రభుత్వ ఇంజినీర్ ఇంట్లో ఆదాయానికి మించి ఆస్తులు

## విజిలెన్స్ తనిఖీతో నోట్లకట్టలు బయటకు విసిరిన అధికారి!

**భువనేశ్వర్, మే 30:** ఒక ప్రభుత్వ ఇంజినీర్ ఇంట్లో ఆదాయానికి మించి ఆస్తులు బయటపడ్డాయి. విజిలెన్స్ అధికారులు రావడంతో కంగుతిన్న అధికారి ఏం చేయాలో పాలుపోక నోట్లను కట్టలను బయటకు విసిరాడు. ప్రత్యక్ష సాక్షుల సమక్షంలో కిటికీ నుంచి విసిరిన నగదును అధికారులు రికవరీ చేశారు. ఈ సోదాల్లో భాగంగా రూ.రెండు కోట్లకు పైగా నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడికి చెందిన మొత్తం ఏడు ప్రాంతాల్లో జరిగిన సోదాల్లో 20 మంది అధికారులు పాల్గొన్నారు. వారు నోట్ల కట్టలు లెక్కపెడుతోన్న దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి.

## పాక్‌కు సిమ్‌కార్డులు సరఫరా చేస్తున్న రాజస్థాన్ వాసి అరెస్టు

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ భారత్‌లో చేస్తున్న గూఢచర్యం తవ్వేకొద్దీ బయటకొస్తోంది. దేశంలో విధ్వంసం సృష్టించడమే లక్ష్యంగా భారత పౌరులనే టార్గెట్ చేసుకుని నెట్‌వర్క్ నడుపుతున్నది. వివిధ ప్రలోభాలకు గురిచేసి తన దారిలోకి తెచ్చుకుని ఇండియన్ ఆర్మీ, సైనిక స్థావరాల రహస్యాలను చేజిక్కించుకుంటున్నది. 'పహల్గామ్' ఉగ్రదాడి తర్వాత భారత్‌లో ఉంటూ పాక్‌కు సహకరిస్తున్నవారిపై ప్రభుత్వం నిఘా సారించింది. ఇలా దాయాది వలలో చిక్కుకున్న వాళ్లు ఒక్కొక్కరుగా బయటపడుతున్నారు. తాజాగా పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్(ఐఎస్ఐ)కు అక్రమంగా భారత సంస్థలకు మొబైల్ సిమ్ కార్డులను సరఫరా చేస్తున్న రాజస్థాన్‌కు చెందిన కాసిమ్ అనే వ్యక్తిని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. డీగ్ జిల్లాలోని గంగోరా గ్రామానికి చెందిన కాసిమ్ (34) రెండుసార్లు పాకిస్తాన్‌కు వెళ్లాడని దాదాపు 90 రోజులపాటు అక్కడే ఉన్నాడని అధికారులు తెలిపారు. మొదట 2024 ఆగస్టులో, అనంతరం 2025 మార్చిలో పాక్‌కు వెళ్లాడని చెప్పారు. ఈ సందర్భంగా పాక్ గూఢచారి సంస్థ ఇంటర్‌సర్వీసెస్ ఇంటెలిజెన్స్(ISI) అధికారులను కలిసినట్లు అనుమానాలున్నాయని ఒక సీనియర్ పోలీసు అధికారి వెల్లడించారు. భారత సైన్యంతోపాటు ప్రభుత్వ సంస్థలకు చెందిన కీలక సమాచారాన్ని సేకరించడానికి భారత మొబైల్ నంబర్లను దుర్వినియోగం చేస్తున్నాడని స్పెషల్ సెల్‌కు నిఘా సమాచారం అందింది. ఆయన మొబైల్ సిమ్ కార్డులను భారత్‌లో కొనుగోలు చేసి, ఇక్కడి పౌరుల సహాయంతో సరిహద్దు మీదుగా పాక్‌కు పంపాడనే ఆరోపణలున్నాయని తెలిపారు. తమకు అందిన ఇన్‌పుట్ మేరకు చట్టప్రకారం కాసిమ్‌పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామన్నారు.



## రాజ్యసభ సభ్యులకు 'స్మార్ట్' కంప్యూటర్లు!

**న్యూఢిల్లీ, మే 30:** రాజ్యసభ సభ్యులకు కంప్యూటర్ పరిజ్ఞానం మరింత పెంపొందించేదిశగా సెక్రటేరియట్ చర్యలుచేపట్టింది. ఛైర్మన్‌జగదీప్ ధన్‌ఖడ్‌సూచనలమేరకు కేంద్రం కొత్త ప్రతిపాదనలు మంజూరు చేసింది. వీటివల్ల ఇపుడు రాజ్యసభ సభ్యులు తమ విధులు మరింత వేగంగా నిర్వర్తించుకునేందుకువీలుగా వారికి స్మార్ట్ గాడ్జెట్లు అందుతున్నాయి. వీటితోపాటు స్మార్ట్ టివిలు, స్మార్ట్ ప్రొజెక్టర్లు వేరబుల్స్ ఇతర గాడ్జెట్లు కూడా వారికి సమకూరుతున్నాయి. కంప్యూటర్ సామగ్రి కొనుగోలుకోసం ప్రత్యేకించి ఏర్పాటుచేసిన ప్రత్యేకపథకం కింద వీరికి ఈసామగ్రిని అందిస్తున్నారు. ఈనెల 23వ తేదీనే ఇందుకు సంబంధించిన సమావేశం జరిగింది. కంప్యూటర్ సామగ్రి మొత్తం రాజ్యసభ



సభ్యులకు అందుబాటులోకి వస్తుంది. ఎన్నికయిన, నామినేటెడ్ రాజ్యసభసభ్యులు మూడేళ్లకు మించి కొనసాగేవారికి రెండులక్షల రూపాయలు కేటాయిస్తారు. అలాగే రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికల్లో వచ్చిన ఎంపిలకు రూ.1.50 లక్షలు కేటాయిస్తారు. అదనంగా మూడేళ్లపాటు ఎంపిలకు లక్షరూపాయలు చొప్పున అందుబాటులోకి వస్తాయి. రాజ్యసభ సభ్యులకు ఇప్పటికే డెస్క్‌టాప్ కంప్యూటర్, లాప్‌టాప్, పెన్‌డ్రైవ్, ప్రింటర్, స్కానర్, యుపిఎస్, స్మార్ట్‌ఫోన్ వంటివి అందుతున్నాయి. ఇపుడు కొత్తగా స్మార్ట్ టివిలు, స్మార్ట్ డిస్‌ప్లేలు, స్మార్ట్ ప్రొజెక్టర్లు, పోర్టబుల్‌ప్రొజెక్టర్‌స్క్రీన్‌లు కూడా ఇస్తారు. టాబ్ కంప్యూటర్లు, కీబోర్డులు, స్మార్ట్ స్పీకర్లు, వేరబుల్స్ అంటే స్మార్ట్ వాచ్‌లు వంటివి అందుబాటులోకి వస్తాయి. వీటితోపాటే యాంటివైరస్ సాఫ్ట్‌వేర్,స్పీకర్లు, హెడ్‌ఫోన్, మైక్రోఫోన్, వెబ్‌కామ్, బ్లూటూత్ హెడ్‌సెట్, ఎయిర్‌పాడ్స్ వంటివికూడా అందిస్తారు.

# పార్లమెంటులో తమిళ ప్రజల వాణి వినిపిస్తా

## స్టాలిన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కమల్‌హాసన్



**చెన్నై, మే 30:** మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) అధినేత పార్టీ నేత కమల్ హాసన్ తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. చెన్నైలోని డీఎంకే ప్రధాన కార్యాలయంలో వీరిద్దరూ సమావేశమయ్యారు. తన పార్టీకి రాజ్యసభ సీటు కేటాయించడం పట్ల కమల్ హాసన్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన దేశానికి డీఎంకే పొత్తు అవసరం ఉందని వ్యాఖ్యానించారు. అందుకే తాను ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. స్టాలిన్ ఆహ్వానం మేరకు కమల్ ఆయనను కలిశాను. రాజ్యసభ నామినేషన్ కోసం సలహాలు ఇచ్చారు. త్వరలోనే నామినేషన్ కోసం ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పారు. నా గొంతు తొలిసారిగా రాజ్యసభలో వినిపించబోతుంది. తమిళనాడు హక్కుల కోసం రాజ్యసభలో నా గొంతును వినిపిస్తాను. వివాదస్పద కన్నడ వ్యాఖ్యలపై తాను క్షమాపణలు చెప్పబోనని మరోసారి స్పష్టం చేశారు. తాను చెప్పినదాంట్లో తప్పు లేదని వాస్తవమేనన్నారు. కావాలనే దీనిని రాజకీయం చేస్తున్నారని తెలిపారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ ప్రజలు తన ప్రేమను అర్థం చేసుకుంటారని చెప్పారు. ఇప్పటికే తాను అనేక బెదిరింపులను ఎదుర్కొన్నానని, ప్రజాస్వామ్య దేశంలో చట్టంపై నమ్మకం ఉందన్నారు. త్వరలో తమిళనాడులో ఖాళీ కానున్న ఆరు రాజ్యసభ స్థానాలకు జూన్ 19న ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఆరుగురు రాజ్యసభ సభ్యుల పదవీలం 2025 జూలై 25న ముగియనుంది. ఈ నేపథ్యంలోనే నామినేషన్ల దాఖలు ప్రక్రియ జూన్ 2న ప్రారంభమవుతుంది.

ఆరు సీట్లకు గానూ 4 స్థానాల్లో పోటీ చేయనున్నట్లు ఇప్పటికే డీఎంకే ప్రకటించింది. అందులోనే ఒక స్థానానికి మిత్రపక్షమైన ఎంఎన్ఎంకు కేటాయించింది. ప్రస్తుతం రాజ్యసభ ఎంపీగా ఉన్న న్యాయవాది విల్సన్‌కు డీఎంకే మరోసారి అవకాశం ఇచ్చింది. మిగిలిన రెండు స్థానాలకు ఎస్ఆర్ శివలింగం, రుక్కయ్య మాలిక్ అలియాస్ కవిగ్నార్ సల్మాను కేటాయించినట్లు ప్రకటనలో తెలిపింది. ఈ క్రమంలోనే అత్యవసర సమావేశం ఏర్పాటు చేసిన మక్కల్ నీది మయ్యం పార్టీ కమల్ హాసన్‌ను రాజ్యసభకు ఎంపిక చేస్తూ నిర్ణయం తీసుకుంది.

## పంజాబ్‌లో బాణాసంచా తయారీ యూనిట్‌లో పేలుడు

# 5గురు మృతి, 25 మందికి గాయాలు

**అమృత్‌సర్, మే 30:** పంజాబ్‌లో రాష్ట్రంలోని ఓ బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు జరిగింది. ఈ పేలుడులో 5 మంది మృతి చెందగా, 25 మందికి పైగా కార్మికులు గాయపడ్డారు. ముక్తసర్ సాహిబ్ జిల్లాలోని లంబి నియోజకవర్గం పరిధిలోని సింఘే వాలాఫరీదకోట్ కోట్లిలో ఈప్రమాదం జరిగింది. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం, ఈ పేలుడు జరిగిన చోట అక్కడ రెండు క్రాకర్ యూనిట్లు ఏర్పాటు చేశారు. ఒక యూనిట్‌లో క్రాకర్లు తయారు చేసి, మరో యూనిట్‌లో క్రాకర్లు ప్యాక్ చేస్తారు. అయితే క్రాకర్లు తయారు చేసే చోట ఈ పేలుడు జరిగింది. పేలుడు కారణంగా భవనం కూలిపోయింది. ఈ ఘటనలో ఐదుగురు కార్మకులు మృతి చెందారు. కొంత మంది శిథిలాల కింద చిక్కుకున్నారు. అనంతరం కొందరిని సివిల్ ఆసుపత్రికి, మరికొందరిని ఎయిమ్స్‌కి తరలించారు. ఎస్ఎస్‌పి అఖిల్ చౌదరి ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. బాణసంచా కర్మాగారంలో అర్ధరాత్రి 1 గంటల సమయంలో పేలుడు జరిగింది. ఈ ఫ్యాక్టరీలో 4550 మంది వరకు వలస కార్మికులు పనిచేస్తున్నారు. వారందరికీ ఆ ఫ్యాక్టరీ లోపల వసతి ఉంది.



పేలుడులో ఐదుగురు కార్మికులు మృతి చెందారు. గాయపడిన 2025 మంది కార్మికులను బయటికి తీసుకువచ్చి ఆసుపత్రికి తరలించాం. ఇంకా కొంత మంది శిథిలాల కింద చిక్కుకున్నారు. వారిని బయటకు తీసుకురావడానికి సహాయక చర్యలు కొనసాగుతున్నాయని డిఎస్‌పి జస్పాల్ సింగ్ చెప్పారు. నేను ప్యాకింగ్ పని చేస్తాను. మేము ప్యాకింగ్ చేసిన తర్వాత నిద్రపోయాము. అకస్మాత్తుగా వెనుక నుంచి పెద్ద శబ్దం వినిపించింది. వెంటనే పరిగెత్తి బయటకు వెళ్లి చూసే సరికి భవనం కూలిపోయింది. ఆ సమయంలో చాలా మంది కార్మికులు శిథిలాల చిక్కుకున్నారు. 25 మందికి పైగా కార్మికులు లోపల పనిచేస్తున్నారు. ఆ కార్మికులందరూ వలస వచ్చిన వారేనని కార్మికుల్లో కొందరు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం, ఫ్యాక్టరీ యజమాని టార్సేమ్ సింగ్ తన భార్య పేరుతో ఫ్యాక్టరీ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. కానీ ఇంకా లైసెన్స్ రాలేదు. అతను అనధికారికంగా ఫ్యాక్టరీని ప్రారంభించారు. దీనితో అతడిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# భారత్‌దాడులు ఆపాలని ప్రపంచదేశాలకు మొరపెట్టుకున్న పాక్

## ఐఎన్ఎస్ విక్రాంత్ వద్ద రక్షణమంత్రి రాజ్‌నాథ్

**న్యూఢిల్లీ, మే 30:** భారత నౌకాదళానికి చెందిన విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్‌ను శుక్రవారం కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ సందర్శించారు. అక్కడి అధికారులతో మాట్లాడిన తర్వాత మంత్రి మాట్లాడుతూ మనదేశం శక్తివంతమైన దాడులుచేయడంతో భారత్‌ను ఆపాలని పాకిస్థాన్‌ప్రపంచదేశాలను వేడుకుంది. మనం నంబంధనలప్రకారం సైనిక చర్యలను ఆపేశామని రాజ్‌నాథ్ అన్నారు. ఆపరేషన్ సమయంలో నావికాదళం పాత్ర అమోఘమని అన్నారు. పాక్ గడ్డపై ఉన్న ఉగ్రవాద స్థావరాలను వైమానిక దళం నేటమట్టంచేసింది. అదే



సమయంలో నావికా దళం సముద్రంలో చూపిం చిన సంసిద్ధత పాక్ నావికా దళాన్ని ఎక్కడికీ కదలనీయకుండా చేసిం దన్నారు. మీ ముందస్తు మోహరింపుతో పాక్ ధైర్యంపై దెబ్బకొట్టారని మీరు పాక్‌పై చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదని, మీ సన్నద్ధతే దాయాదికి గట్టి హెచ్చరిక అన్నారు. భారత నావికాదళ శక్తిని సైనిక చర్యలను సామర్థ్యాలను చూసి శత్రుదేశం భయాందోళనకు గురయిందన్నారు. ఆపరేషన్ సింధూర్ ఇంకా ముగియలేదని ఇచ్చింది విరామం మాత్రమేనన్నారు. పాక్ మరో తప్పుచేస్తే ఈసారి కోలుకునే అవకాశమే లేకుండా గట్టిగా ప్రతిస్పందిస్తామని హెచ్చరించారు. పాకిస్థాన్‌లోని కరాచి పోర్టు లక్ష్యంగా ఐఎన్ఎస్ విక్రాంత్ బ్రహ్మోస్ క్షిపణులతో కూడిన యుద్ధనౌకలు జలాంతర్గాములను మోహరించిన సంగతి తెలిసిందే.



### జిన్‌పింగ్ కుమార్తె యుఎస్‌లో

# రహస్యంగా అధ్యయనం

### ట్రంప్ విధానాలపై చైనాలో ఆందోళనలు

**వాషింగ్టన్, మే 30:** అమెరికాలోని చైనీయుల వీసాలను రద్దు చేసేందుకు సన్నద్ధమవుతున్నట్లు ఆ దేశ విదేశాంగ మంత్రి మార్కో రూబియో ప్రకటించిన సంగతి తెలిసిందే. అమెరికా నిర్ణయంపై చైనా విద్యార్థుల్లో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో అమెరికాకు చెందిన రాజకీయ కార్యకర్త లారా లూమర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ కుమార్తె జి మింగ్జి మసాచుసెట్స్‌లో నివసిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. మింగ్జిను కెమెరా ముందుకు తీసుకొచ్చి ఆమె తండ్రి విధానాల గురించి ప్రశ్నిస్తానంటూ లూమర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమ్యూనిస్టులు తమ దేశానికి చెందిన వారు కాదని ఆమె వ్యాఖ్యానించారు. లూమర్ వ్యాఖ్యలతో జి మింగ్జి అంశం తెరపైకి వచ్చింది. దీంతో ఆమె గురించి తెలుసుకునేందుకు నెటిజన్లు ఆసక్తి చూపుతున్నారు.


**అంత్యంత రహస్యంగా జీవనం..** చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ కుమార్తె జి మింగ్జి. ఆమె జీవితం అత్యంత రహస్యంగా కొనసాగుతోంది. చైనాలోని బెజియాంగ్ యూనివర్సిటీలో చదువుకున్నారు. ఈ తర్వాత వేరే పేరుతో హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో సైకాలజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత ఆమె తిరిగి చైనాకు వెళ్లిపోయారు. అయితే, తన చదువు కొనసాగించేందుకు ఆమె తిరిగి హార్వర్డ్‌కు వచ్చి ఉండవచ్చని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. మింగ్జి ఉంటున్న ప్రాంతం, ఆమె వ్యక్తిగత జీవితానికి సంబంధించిన అన్ని విషయాలను చైనా అధికారులు ఎప్పటికప్పుడు ఎవరికీ తెలియకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. దీంతో ఆమె ఎక్కడ ఉంటుంది, ఏం చేస్తుంది అనే దానిపై కచ్చితమైన సమాచారం లేదు. కాగా ఆమె ప్రభుత్వ భద్రతలో మసాచుసెట్స్‌లో ఉంటున్నట్లు పలు కథనాలు వెల్లడిస్తున్నాయి. యుఎస్‌లో చదువుతున్న చైనా విద్యార్థుల్లో కొందరి వీసాలు రద్దు చేయనున్నట్లు రూబియో ప్రకటించారు. వారిలో చైనా కమ్యూనిస్టు పార్టీతో సంబంధాలున్న వారు కూడా ఉంటారన్నారు. అయితే దీని బీజింగ్ తీవ్రంగా ఖండించింది. ఆ దేశ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి మావో నింగ్ మాట్లాడుతూ యుఎస్ చర్య రాజకీయ ప్రేరేపితమైనదన్నారు. జాతీయ భద్రత ముసుగులో అమెరికా భావజాలాన్ని ఆయుధంగా ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. ఇదిలా ఉండగా యుఎస్‌లోని ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి ట్రంప్ సర్కారుకు మధ్య వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే జి మింగ్జి గురించి బయటకు రావడం గమనార్హం.

## కెనడాలోని రెండు ప్రావిన్స్‌ల్లో భీకర కార్చిచ్చు..

## సురక్షిత ప్రాంతాలకు వేలాదిమంది తరలింపు!



**ఒట్టావా, మే 30:** కెనడా పశ్చిమాన సెస్కెట్చివాన్ ప్రావిన్స్‌లో కార్చిచ్చు వ్యాపించడంతో అత్యవసర పరిస్థితి విధించారు. ఇప్పటికే మాంటోబా ప్రావిన్స్‌లో దీని కారణంగా దాదాపు 17,000 మందిని ఇళ్లు ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. తాము తీవ్రమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నామని సస్కట్చెవాన్ ప్రావిన్స్ ప్రీమియర్ స్కాట్‌మో పేర్కొన్నారు. విపత్తును ఎదుర్కోవడానికి సిద్ధంగా అన్ని చర్యలూ తీసుకొన్నామన్నారు. ఈ ప్రావిన్స్ నుంచి 4,000మందిని తరలించారు. 6,69,000 ఎకరాల్లో కార్చిచ్చు వ్యాపించింది. పరిస్థితి ఏమాత్రం అనుకూలంగా లేదని రానురాను సంక్లిష్టంగా మారే అవకాశముందని సిబ్బంది చెబుతున్నారు. ఇక బుధవారం మాంటోబా ప్రావిన్స్‌లో అత్యవసర పరిస్థితి విధించారు. చిన్నచిన్న ఊళ్లను ఖాళీ చేయిస్తున్నారు. ఇటీవల కాలంలో ఎన్నడూ ఈ స్థాయి కార్చిచ్చుచూడలేదని అధికారులు అంటున్నారు. ప్రజలను తరలించేందుకు కెనడా వైమానిక దళం రంగంలోకి దిగింది. ఈ ప్రావిన్స్‌లో 1,73,000 ఎకరాలు కాలి బూడిదయ్యాయి. రెండు లేదా మూడు రోజులు వర్షం పడితేగానీ ఈ కార్చిచ్చు అదుపులోకి రాదని భావిస్తున్నారు. ఇక్కడి నుంచి వస్తున్న పొగ అమెరికాలోని మెన్నెసోటా, మిషిగాన్ తదితర రాష్ట్రాల వైపు వెళుతోంది. ఈ రెండు ప్రావిన్సుల్లోనే 2025లో 15 లక్షల ఎకరాలు దగ్ధమయ్యాయి. కెనడా సహజ వనరుల విభాగం లెక్కల ప్రకారం మొత్తం 6,000 కార్చిచ్చులు కలిపి 3.7కోట్ల ఎకరాలను కాల్చేసినట్లు తెలుస్తోంది. కెనడా కార్చిచ్చుల వల్ల అమెరికాలో ప్రజలు శ్వాసకోశ ఇబ్బందులు పడుతున్నట్లు ది అమెరికన్ లంగ్ అసోసియేషన్ 2025లో ఇచ్చిన స్టేట్ ఆఫ్ ది ఎయిర్ రిపోర్టు పేర్కొంది.



## అమెరికా కాల్పుల విరమణ ప్రతిపాదనకు హమాస్ తిరస్కృతి

**గాజాసిటీ, మే 30:** గాజాలో కాల్పుల విరమణ, బందీల విడుదల కోసం అమెరికా ప్రతిపాదనలను హమాస్ తిరస్కరించింది. ఈ విషయాన్ని బిబిసికి ఆ సంస్థ నాయకుడు తెలిపారు. అంతకుముందు అమెరికా ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్‌తో జరిపిన చర్చల్లోని అంశాలకు.. ఈ ప్రతిపాదనలు పూర్తి వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. ఇక అమెరికా ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్ ఇటీవల ఓ కాల్పుల విరమణ ప్రతిపాదనను తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. దీని ప్రకారం హమాస్ సజీవంగా ఉన్న 10 మంది బందీలను అప్పగించడంతోపాటు 18 మంది మృతదేహాలను కూడా ఇవ్వాలి. రెండు దశల్లో ఇది జరగాలి. దీనికి ప్రతిగా ఇజ్రాయెల్ 60 రోజులు కాల్పుల విరమణను పాటించడంతోపాటు తమ బందీలుగా ఉన్న పాలస్తీనా ఖైదీలను అప్పగించాల్సి ఉంటుంది. వాస్తవానికి హమాస్ వద్ద 58 మంది బందీలు ఉన్నారు. వారిలో కనీసం 20 మంది సజీవంగా ఉన్నట్లు ఇజ్రాయెల్ బలంగా నమ్ముతోంది. అయితే దీనిపై ఇజ్రాయెల్ ప్రభుత్వం అధికారికంగా స్పందించలేదు. కానీ, ప్రధాని నెతన్యాహూ మాత్రం బాధిత కుటుంబాలతో మాట్లాడుతూ తాను ఆ ఒప్పందానికి అంగీకరిస్తానని చెప్పారు. ప్రస్తుతం గాజాను పూర్తిగా మూసేసిన ఇజ్రాయెల్ మార్చి 18 నుంచి ఎదురుదాడులు కొనసాగిస్తోంది. దీంతో అప్పటివరకు అమెరికా, ఖతార్, ఈజిప్టు సంయుక్తంగా కుదిర్చిన కాల్పుల విరమణ ఒప్పందం నీరుగారిపోయింది. ఇటీవల మే 19 నుంచి మరింత విస్తృతంగా ఇజ్రాయెల్ దళాలు ఆపరేషన్ చేపట్టాయి. అవి గాజాను పూర్తిగా అధీనంలోకి తీసుకొంటాయని నాడు నెతన్యాహూ వెల్లడించారు. గత 10 వారాల్లో దాదాపు 4,000 మంది ప్రజలు గాజాలో మరణించినట్లు హమాస్ ఆధ్వర్యంలోని ఆరోగ్య శాఖ లెక్కలు చెబుతున్నాయి.

ఇక ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌లో 22 కొత్త యూదు ఆవాసాల ఏర్పాటుకు ఇజ్రాయెల్ పచ్చజెండా ఊపింది. అంతేకాదు ప్రభుత్వం అనుమతి లేకుండా నిర్మించిన అవుట్ పోస్టులకూ చట్టబద్ధత కల్పించనుంది. ఈ మేరకు గురువారం ఇజ్రాయెల్ ప్రకటించింది. ఈ కీలక నిర్ణయం పాలస్తీనా దేశం ఏర్పడకుండా అడ్డుకుంటుందని ఇజ్రాయెల్ రక్షణమంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ పేర్కొనడం గమనార్హం. 1967 యుద్ధంలో ఇజ్రాయెల్ వెస్ట్‌బ్యాంక్‌ను ఆక్రమించింది. అప్పటి నుంచి అక్కడికి ఇజ్రాయెలీ పౌరులను భారీగా తరలిస్తూనే ఉంది. వారికోసం వందల సంఖ్యలో అపార్టుమెంట్లు నిర్మించింది. సకల సదుపాయాలూ కల్పించింది. ఈ తలరింపును వెస్ట్‌బ్యాంక్‌లోని 30లక్షల మంది పాలస్తీనియన్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

## భారత్‌తో సత్సంబంధాల దిశగా అడుగులు



### కెనడా విదేశాంగ మంత్రి అనితా ఆనంద్

**ఒట్టావా, మే 30:** భారత్, కెనడాల మధ్య సంబంధాలను పునర్ నిర్మించుకోవడంపై దృష్టి సారించామని కెనడా విదేశీ వ్యవహారాల మంత్రి అనితా ఆనంద్ పేర్కొన్నారు. ఇటీవల ఆమె విదేశాంగ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ ఆమెతో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా పలు దౌత్యపరమైన విషయాల గురించి కూడా వీరు చర్చించారు. ఈ నేపథ్యంలోనే అనిత ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ న్యూఢిల్లీతో సంబంధాలు మెరుగుపరుచుకోవడం కోసం ఎదురుచూస్తున్నామన్నారు. ఇందుకు ఒక్కో అడుగు ముందుకు వేస్తున్నట్లు తెలిపారు. నిజ్జర్ హత్య కేసును అనిత ప్రస్తావిస్తూ చట్టబద్ధమైన పాలనపై ఎప్పటికీ రాజీపడదన్నారు. ఈ కేసుపై విచారణ కొనసాగుతోందన్నారు. ఇదే సమయంలో భారత్‌తో సంబంధాలు మెరుగుపరుచుకోవడం కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలతో సత్సంబంధాలు ఏర్పచుకోవడంలో ఇది ఒకభాగమని ఆమె వెల్లడించారు. ఇక ట్రూడో అధికారంలో ఉన్న సమయంలో భారత్‌తో దెబ్బతిన్న సంబంధాలను తిరిగి పునరుద్ధరిస్తామని కెనడా ప్రధాని మార్క్ కార్నీ ఇప్పటికే అనేకసార్లు పేర్కొన్నారు. కెనడియన్లు వ్యక్తిగతంగా, ఆర్థికంగా, వ్యూహాత్మకంగా భారత్‌తో సంబంధాలు కలిగి ఉంటారన్నారు. సంబంధాలు తెగిపోవడానికి కారణమైన విభేదాలను పరిష్కరించడానికి తాము కృషి చేస్తామన్నారు. దశాబ్దాల తరబడి మిత్రదేశాలుగా ఉన్న భారత్, కెనడాల మధ్య సంబంధాలు ఇటీవల బాగా దెబ్బతిన్నాయి.

కెనడా మాజీ ప్రధాని ట్రూడో గతంలో ఖలిస్థానీ ఉగ్రవాది హారీదీప్‌సింగ్ నిజ్జర్ హత్య వెనక భారత్ ఏజెంట్ల హస్తం ఉండొచ్చని చేసిన వ్యాఖ్యలతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తలు నెలకొన్నాయి. భారత్ వెంటనే వాటిని తిప్పికొట్టింది. ఆ క్రమంలోనే వరసగా జరిగిన కొన్ని పరిణామాలతో ఉభయదేశాల దౌత్య, వాణిజ్యసంబంధాలు క్షీణించాయి.



రైల్వే డీజిల్ షెడ్డులో విరిగి పడిన పైకప్పు పెచ్చులు

# రైల్వే డీజిల్ షెడ్డులో విరిగిపడిన పైకప్పు పెచ్చులు

## - ఆందోళన చెందుతున్న కార్మికులు

**గుంతకల్లు రైల్వే,మే 30,ప్రభాతవార్త** గుంతకల్లు రైల్వే డీజిల్ షెడ్డులో మరోసారి పైకప్పు పెచ్చులు విరిగిపడిన సంఘటన శుక్రవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. గుంతకల్లు రైల్వే డీజిల్ షెడ్డులో సీనియర్ డిఎంఇ మంగాచార్యులు ఛాంబర్ బయట ఆఫీస్ సహాయకుడు కూర్చునే ప్రాంతంలో ఈ సంఘటన జరిగింది. భోజన విరామం కావడంతో ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో అదృష్టవశాత్తు ప్రమాదం తప్పింది. స్థానిక రైల్వే స్టేషన్‌లో ప్లాట్ ఫాం నెంబర్ 6-7లో గత శుక్రవారం తెల్లవారుజామున 4గంటల సమయంలో కర్నూలుకు చెందిన మణికంఠ అనే బాలుడిపై స్టేషన్‌లో పైకప్పు పెచ్చులు విరిగిపడి తీవ్ర రక్తస్రావంతో మృతిచెందిన సంఘటన మరువక ముందే తాజాగా శుక్రవారం మధ్యాహ్నం డీజిల్ షెడ్డులో పైకప్పు పెచ్చులు విరిగిపడటంతో షెడ్డులో పనిచేసే సిబ్బంది భయాందోళనలకు గురయ్యారు. గతంలో కూడా సీనియర్ డిఎంఇ కార్యాలయంతో పాటు పలు చోట్ల పైకప్పు పెచ్చులు విరిగిపడుతున్నాయని పలువురు కార్మికులు తెలిపారు. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండ తగు చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు.

# కడప-గుంతకల్లు మధ్య ప్రత్యేక రైలు

**గుంతకల్లు రైల్వేస్ 30,ప్రభాతవార్త** రాయలసీమలోని కడప,అనంతపురం జిల్లాల్లో ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని జూన్ 2నుంచి కొత్తగా ప్రత్యేక రైలు సర్వీసులను ప్రవేశపెడుతున్నట్లు రైల్వే అధికార వర్గాలు తెలిపాయి. కడప నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 07521ప్రత్యేక రైలు జూన్ 2నుంచి ప్రతిరోజు ఉదయం 7.45గంటలకు కడప నుంచి బయలుదేరి ఎర్రగుంట్ల 8.13/15,కొండాపురం 8.39/40,తాడిపత్రి 9.13/15, గుత్తి 10.03/05,గుంతకల్లుకు 11.15గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో గుంతకల్లు నుంచి కడప వెళ్లే నెంబర్ 07522ప్రత్యేక రైలు జూన్ 2నుంచి గుంతకల్లు నుండి మధ్యాహ్నం 1.30గంటలకు బయలుదేరి గుత్తి 1.55/57, తాడిపత్రి 2.40/42,కొండాపురం 3.13/15,ఎర్రగుంట్ల 3.43/45,కడపకు సాయంత్రం 5.15గంటలకు చేరుకుంటుంది.


# మరికొన్ని ప్రత్యేక రైళ్లు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే,మే 30,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల నుంచి తిరుపతి,మధురై,నాగర్ కోయిల్ మధ్య ప్రస్తుతం నడుపుతున్న రైలు సర్వీసులను ప్రయాణికుల సౌకర్యార్థం పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రతి ఆది,శుక్రవారాల్లో చర్లపల్లి నుంచి తిరుపతికి బయలుదేరే నెంబర్ 07017బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జూన్ 1నుంచి 29వరకు ప్రతి సోమ,శనివారాల్లో తిరుపతి నుంచి చర్లపల్లికి బయలుదేరే నెంబర్ 07018బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 2నుంచి 30వరకు పొడిగించారు. అలాగే ప్రతి సోమవారం కాచిగూడ నుంచి మధురైకు బయలుదేరి వెళ్లే నెంబర్ 07191రైలును జూన్ 9నుంచి జూలై 28వరకు పొడిగించడంతో పాటు ప్రతి బుధవారం మధురై నుంచి కాచిగూడకు బయలుదేరే నెంబర్ 07192రైలు జూన్ 11నుంచి జూలై 30వరకు ప్రతి శుక్రవారం కాచిగూడ నుంచి నాగర్ కోయిల్‌కు బయలుదేరే నెంబర్ 07435రైలును జూన్ 13నుంచి జూలై 11వరకు ప్రతి ఆదివారం నాగర్ కోయిల్ నుంచి కాచిగూడకు బయలుదేరే నెంబర్ 07436రైలును జూన్ 15నుంచి జూలై 13వరకు పొడిగించారు.

# కదిరిదేవరపల్లి పాసింజర్ పునరుద్ధరణ

**గుంతకల్లు రైల్వే,మే 30,ప్రభాతవార్త** నైరుతి రైల్వే హుబ్లీ డివిజన్ పరిధిలోని అనంతపురం జిల్లా రాయదుర్గం-కదిరిదేవరపల్లి స్టేషన్ల మధ్య జరుగుతున్న రైలుమార్గం భద్రతా పనుల కారణంగా గుంతకల్లు-కదిరిదేవరపల్లి-గుంతకల్లు మధ్య పాక్షికంగా రద్దు చేసిన తిరుపతి-కదిరిదేవరపల్లి-తిరుపతి పాసింజర్ రైలు సర్వీసులను జూన్ 1నుంచి పునరుద్ధరిస్తు సంబంధిత ఉన్నతాధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. తిరుపతి నుంచి కదిరిదేవరపల్లి వెళ్లే నెంబర్ 57405పాసింజర్‌ను జూన్ 1నుంచి,కదిరిదేవరపల్లి నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 57406పాసింజర్ రైలును జూన్ 2 నుంచి పునరుద్ధరించారు. ఈ రైళ్లు గుంతకల్లు-కదిరిదేవరపల్లి-గుంతకల్లు మధ్య నిర్ణీత వేళల్లో యధావిధిగా నడుపుతున్నట్లు తెలిపారు.

# మార్కెట్ అవసరాలకు అనుగుణంగా..విద్యార్థులకు టెక్నాలజీలో ప్రావీణ్యత : ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



ఏపిఎస్ఎస్‌డిసి, ఇన్ఫోసిస్ సంయుక్తంగా ఏర్పాటుచేసిన మొబైల్ టెక్నాలజీ బస్‌ను సందర్శించిన జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, జెఆర్‌సి విద్యాసంస్థల ప్రతినిధులు.

**జగ్గయ్యపేట, మే 30, ప్రభాతవార్త :** సమకాలీన ప్రస్తుత మార్కెట్ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు టెక్నాలజీలో ప్రావీణ్యత అందించే దిశగా ప్రభుత్వం అవకాశాలు కల్పిస్తోందని ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు. ఏపిఎస్ఎస్‌డిసి, ఇన్ఫోసిస్ సంయుక్తంగా ఏర్పాటుచేసిన మొబైల్ టెక్నాలజీ బస్‌ను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, జెఆర్‌సి విద్యాసంస్థల ప్రతినిధులు సందర్శించారు. ఏపిఎస్ఎస్‌డిసి, ఇన్ఫోసిస్ లిమిటెడ్ -హైదరాబాద్ సంయుక్తంగా రూపొందించిన మొబైల్ టెక్నాలజీ బస్‌ను జెఆర్‌సి విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కిల్‌హబ్ వారి సమన్వయంతో ఏర్పాటుచేసిన ఈబస్సును ఎమె ్మల్యే రాజగోపాల్, చైర్మన్ రాఘవేంద్ర పరిశీలించారు. విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ), రోబోటిక్స్, వెబ్ టెక్నాలజీ వంటి ఆధునిక రంగాల్లో శిక్షణిస్తున్న నేపథ్యంలో ఈశిక్షణలు ఇన్ఫోసిస్ కంపెనీకి చెందినప్రత్యేక నిపుణులచే వ్యార్తిగా ప్రాక్టికల్ పద్ధతిలో చేవడంతున్నారు. దీనిద్వారా విద్యార్థులు ప్రస్తుత మార్కెట్ అవసరాలకు అనుగుణంగా టెక్నాలజీలో ప్రావీణ్యత సాధించగలుగు తున్నట్లు జెఆర్‌సి విద్యాసంస్థల ప్రతినిధులు వెల్లడించారు. కాగా కార్యక్రమంలో జెఆర్‌సి విద్యాసంస్థల చైర్మన్ రంగాపురం నరసింహారావు, కార్యదర్శి-కరస్పాండెంట్ పెనుగొండ వెంకటరాజీవ్, జెఆర్‌సి ప్రిన్సిపాల్ జూటూరి వెంకటేశ్వర్లు, వైస్-ప్రిన్సిపాల్ కెవిన్ రమేష్, అమ్మాణి కళాశాల ప్రిన్సిపాల్ డి సుధీర్‌కుమార్, లైఫ్‌స్కిల్స్ కాలేజీప్రిన్సిపాల్ తంగెళ్ళ వెంకటేశ్వరరాజు, కళాశాల ప్రతినిధి కొత్తమాసు మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ఎస్‌హెచ్‌జి మహిళలకు సకాలంలో అవసరమైన రుణాలు ఇవ్వాలి : మంత్రి కొండపల్లి శ్రీనివాస్



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**సచివాలయం,మే 30,ప్రభాతవార్త :** స్వయం సహాయక సంఘాలకు డిజిటల్ వార్షిక రుణ ప్రణాళిక ద్వారా నమోదు చేసుకున్న రుణాలను కావలసిన వారికి ఇవ్వాలని రుణులుమంజూరు చేసేటప్పుడు ఆ సంఘానికి ఉన్న గుర్తింపు,అర్హతను బట్టి రుణాలు ఇవ్వాలని రాష్ట్ర సూక్ష్మ,చిన్న మధ్యతరహా పరిశ్రమలు,గ్రామీణ పేదరిక నిర్మూలన,ప్రవాసాంధ్రుల సాధికారిత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం వార్షిక రుణ ప్రణాళిక,మహిళా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల రుణాల మంజూరుపై సెర్ప్ కార్యాలయంలో సీఈఓ వాకాటి కరుణ అధ్యక్షతన బ్యాంకర్లతో సమావేశం జరిగింది.ఈ సమావేశంలో వర్చువల్ గా పాల్గొన్న ముఖ్యఅతిథి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల రుణమొత్తం రెండు లక్షలు దాటినట్లయితే వారికి అవసరమైన రుణులు ముద్ర,పిఎంఈజిపి,పిఎంఎఫ్ఎంఈ లేదా ఇతర స్కీమ్‌ల ద్వారా వారికి కావలిసిన రుణాలు పొందే విధంగా బ్యాంక్ మేనేజర్లు సభ్యులకు సహకరించాలని కోరారు. విశ్వాస్ స్కీమ్ ద్వారా ఎక్కువ మంది లబ్ధి పొందే విధంగా బ్యాంకర్స్ సహకరించాలని ఎస్‌హెచ్‌జి సభ్యుల కుల,ఆదాయ వివరాలను సెర్ప్ అధికారులు బ్యాంక్‌లకు ఇవ్వాలని కోరారు.సెర్ప్ ముఖ్య కార్యనిరా ్వహణాధికారి వాకాటి కరుణ మాట్లాడుతూ మహిళలు పొదుపు చేసుకున్న రూ.22వేల కోట్లలో సగం మొత్తం 50శాతం వారికి కావలసినప్పుడు అంతర్గత రుణాలుగా ఉపయోగించుకునే విధంగా బ్యాంకర్స్ సహకరించాలన్నారు.మిగిలిన సగం 50శాతం వారికి అధికమొత్తంలో వడ్డీ వచ్చే విధంగా ఫిక్స్‌డ్ డిపాజిట్స్ చేయడం ద్వారా సంఘ సభ్యులకు అధికవడ్డీ వచ్చే విధంగా బ్యాంకర్లు సహకరించాలని కోరారు.ప్రతినెలా 10వ తేది లోపు బ్యాంకుల ద్వారా మంజూరు చేసిన రుణాల వివరాలను సెర్ ్ప ఆఫీసుకు పంపించాలని బ్యాంకర్లకు విజ్ఞప్తి చేశారు.రాష్ట్రస్థాయి బ్యాంకర్స్ కమిటీ కన్వీనర్ భాస్కరరావు మాట్లాడుతూ అన్ని బ్యాంకుల వారు డిజిటల్ ఎంసిపి ద్వారా వచ్చిన రుణ ప్రతిపాదనలు మాత్రమే అంగీకరించాలని,సంఘ సభ్యులకు అవసరమైన రుణాలు త్వరితగతిన మంజూరు చేయాలని ఆదేశించారు.బ్యాంకర్ లాగిన్‌లో ఉన్న రుణ ప్రతిపాదనలు త్వరితగతిన క్లియర్ చేయాలని ఆయన ఆదేశించటమైంది.ఈ సమావేశంలో స్త్రీనిధి బ్యాంక్ ఎండి ప్రసాదరావు పలువురు బ్యాంకర్లు పాల్గొన్నారు.

# యోగాంధ్ర 2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

**సచివాలయం,మే 30,ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈనెల 21నుంచి నెలరోజులపాటు నిర్వహించే యోగాంధ్ర-2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు.రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన ్ఫరెన్స్ నిర్వహిస్తు ఈ నెల 21నుంచి జరుగుతున్న యోగాంధ్ర-2025 కార్యక్రమాల ప్రగతిని సమీక్షిస్తున్నారు.ముఖ్యమంత్రి ఆకాంక్షకు అనుగుణంగా ఆరోగ్య ఆనంద స్వరా ్ణంధ్ర సాకారానికై ఈనెల 21న ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యోగాంధ్ర కార్యక్రమాన్ని మంచి స్ఫూర్తి ్తతో ముందుకు తీస్కెళ్ళేందుకు అధికారులు,ఉద్యోగులంతా సమిష్టిగా ముందుకు అడుగులు వేయాలన్నారు.విశాఖపట్నం వేదికగా జూన్ 21న జరగనున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాల్గొంటున్న సందర్భంగా ప్రపంచానికి యోగా విశిష్టతను తెలియపర్చే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పండుగ వాతావరణంలో కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రజలు అందరూ యోగా అనేది ఒక జీవిత విధానంగా అనుసరించేలా ఈ శిక్షణా కార్యక్రమాలు జరిగే విధంగా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్లును ఆదేశించారు. ఒక్కొక్క జిల్లాలో ఒకొ ్కక్క థీమ్‌తో 26జిల్లాలో 26థీమ్‌లతో యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహించేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందించి జిల్లా కలెక్టర్ అందరికి కమ్యూనికేట్ చేయడం జరిగిందని,ఆ కార్యాచరణ ప్రణళికను పటిష్టంగా అమలు పరచాలని ఆదేశించారు.రాష్ట్ర వైద్య,ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ సిఎస్ ఎం.టి.కృష్ణబాబు,సాధారణ పరిపాలనా శాఖ (పొలిటికల్) ప్రిన్సిపాల్ సెక్రటరీ ముఖేష్‌కుమార్ మీనా,

రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార ్యదర్శి సురేష్‌కుమార్,రాష్ట్ర సమాచార,పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా,రాష్ట్ర వైద్య,

ఆరోగ్య,కుటుంబ సంక్షేమం కమిషనర్ వీరపాండ్యన్,ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్‌కుమార్ తదితరులతోపాటు అన్ని జిల్లాల కలెక ్టర్లు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాలో ఆరేళ్ల బాలికపై అత్యాచారాన్ని ఖండించిన మహిళా కమీషన్ చైర్మన్ శైలజా రాయపాటి

**విజయవాడ.మే30,ప్రభాతవార్తప్రతినిధి:** కర్నూలు జిల్లా కౌతాళం మండలం వల్లూరు గ్రామంలో ఆరేళ్ల బాలికపై రంగస్వామి అనే రాక్షసుడు అత్యాచారాన్ని చేయడం కలచివేసిందని "ఎక్స్" వేదికగా మహిళా కమీషన్ చైర్మన్ శైలజా రాయపాటి అన్నారు.ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మానవత్వం మంటగలిసే ఇటువంటి దురాగతాలకు తావులేకుండా నిందుతలకు తగిన శిక్ష వేయాలి. ఘటనపై స్థానిక అధికారులతో సమాచారం తెలుసుకోవడం జరిగింది. నిందితుడిపై పోక్స్ చట్టం కింద కేసు నమోదు చేశారు. బాలికకు మహిళా కమీషన్ అండగా ఉంటుంది.

సరిగ్గా ఏడాది క్రితం ఇదే జిల్లాలోని హోళగుంద మండలంలో బి.హల్లీ గ్రామంలో ఏడేళ్ల బాలికపై అత్యాచారం చేసినందుకు బోయ రంగన్న అనే వ్యక్తికి జిల్లా మహిళా స్పెషల్ సెషన్స్ కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఇటువంటి ఘటనలకు పాల్పడుతున్న వారిపై మహిళా కమీషన్ కొరడా ఝులిపిస్తుంది. నిందుతులు ఎంతటి వారైనా సరే చట్టం శిక్ష నుంచి తప్పించుకోలేరు.

వాగు దాటేలోగా ప్రసవించిన వంతాల లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించనున్న మహిళా కమీషన్ ఛైర్మన్ శైలజా రాయపాటి..

తాజాగా అల్లూరి సీతారామరాజు జిల్లా పోతంగి పంచాయితీ కోసంగి గ్రామానికి చెందిన వంతాల లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించనున్నట్లు మహిళా కమీషన్ ఛైర్మన్ శైలజా రాయపాటి తెలిపారు. పురిటి నొప్పులు వస్తున్నాయని తెలిసి ఆంబులెన్స్ కి సమాచారం ఇచ్చిన కుటుంబ సభ్యులు అయితే అంబులెన్స్ ఆ ప్రాంతానికి చేరుకోలేకపోవడంతో ఆ గర్భిణిని వాగు దాటించే తరుణంలో కాన్పు కావడం విని కలత చెందాను. ఆ తల్లి బిడ్డ వివరాలు తీసుకొని త్వరలోనే ఆ కుటుంబాన్ని పరామర్శిస్తాను. గిరిపుత్రులకు రోడ్డు సౌకర్యాలు, సదుపాయాలు లేక ఎన్నో అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా అనారోగ్యంతో బాధపడుతున్న వారిని ఢోలీలో ఆసుపత్రికి తీసుకువెళుతుంటే మార్గమధ్యలోనే మరణిస్తున్న సంఘటనలు, కాన్పులు అవుతున్న ఘటనలు అనేకమైనవి చూశాం. ఇటువంటి ఘటనలు మరో సారి కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందిరిపై ఉంది. అణ్యంపుణ్యం ఎరుగని అడవి బిడ్డలకు అండగా నిలవాలి.

# తెలుగు రాష్ట్రాల మీదుగా గ్వాలియర్-బెంగళూరు మధ్య కొత్త రైలు - రైల్వే బోర్డు గ్రీన్ సిగ్నల్




**గుంతకల్లు రైల్వే,మే 30,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల మీదుగా త్వరలో గ్వాలియర్-బెంగళూరు-గ్వాలియర్ మధ్య కొత్త రైలు సర్వీసులను నడిపేందుకు రైల్వే బోర్డు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాయలసీమ, తెలంగాణ మీదుగా త్వరలో ప్రారంభం కాబోతున్న ఈ రైళ్ల నిర్వహణకు సంబంధించి రైల్వే బోర్డు కోచింగ్ విభాగం సంచాలకులు సంజయ్,ఆర్ నీలం ఆదేశాలు జారీ చేశారు. గ్వాలియర్ నుంచి బెంగళూరు వెళ్లే నెంబర్ 11086వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 3గంటలకు గాల్వియర్ నుంచి బయలుదేరి కాచిగూడ శనివారం సాయంత్రం 5.20/30,ధర్మవరం తెల్లవారుజామున 2.50/55,బెంగళూరుకు ఆదివారం ఉదయం 7.35గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బెంగళూరు నుంచి గ్వాలియర్ వెళ్లే నెంబర్ 11085వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఆదివారం మధ్యాహ్నం 3.50గంటలకు బెంగళూరు నుంచి బయలుదేరి ధర్మవరం 7.45/50,కాచిగూడ సోమవారం తెల్లవారుజామున 3.25/35,గాల్వియర్‌కు మంగళవారం ఉదయం 10.25గంటలకు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో శివపూరి,గుణ,అశోక్ నగర్,బినా,విధిష,బేతుల్,నాగ్‌పూర్,సేవగ్రామ్,చంద్రాపూర్,బల్హార్షా ,సిర్పూర్ కాగజ్ నగర్, బెల్లంపల్లి,కాజీపేట్,మహబూబ్ నగర్,గద్వాల,కర్నూలు,డోన్,అనంతపురం, హిందూపురం,యలహంక స్టేషన్లలో నిలుస్తాయి.

# సీపెట్ డిప్లొమా కోర్సుల దరఖాస్తు గడువు పొడిగింపు

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** సీపెట్ డిప్లొమా కోర్సులకు ధరఖాస్తు గడువును జూన్ ఒకటో తేదీ వరకు పొడిగించినట్లు డైరెక్టర్ సిహెచ్ శేఖర్ తెలిపారు. పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు గురువారంతో ముగిసినందున అభ్యర్థులు ధరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ కోర్సులకు ఏపి ప్రభుత్వం ఫీజు రీయంబర్స్‌మెట్ సదుపాయం కల్పించిందని, సీపెట్ ప్రవేశ పరీక్షలను జూన్ 8న నిర్వహించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 7893586494 నెంబరులో సంప్రదించాలని సూచించారు.

# తిరుమల సమాచారం

## మెరుగైన భద్రతా వ్యవస్థ అవసరం

### అలిపిరిలో బహుళ స్థాయి వాహనతనిఖీ సాంకేతికత : డిజిపి హరీష్‌కుమార్‌గుప్త



**తిరుమల,మే 30ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచప్రఖ్యాతిగాంచిన ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమల ఆలయంతోబాటు లక్షలాదిమంది భక్తుల భద్రతకు ప్రస్తుత పరిస్థితుల్లో మెరుగైన భద్రతా వ్యవస్థ ఏర్పాట్లు అవసరం ఉందని రాష్ట్ర డిజిపి హరీష్‌కుమార్‌గుప్త ఉద్ఘాటించారు. తిరుమల ప్రత్యేకతను దృష్టిలో ఉంచుకుని నిరంతరం ఇప్పుడున్న భద్రతకు అదనంగా అన్ని రకాల సాంకేతిక పరిజ్ఞానంతోబాటు అలిపిరి వద్ద బహుళస్థాయి వాహనతనిఖీ వ్యవస్థ, డిఫెన్స్ ఏజెన్సీలతో కలసి సెన్సార్ సిస్టమ్,ఆధునిక భద్రత పరికరాలు,సైబర్‌భద్రత బలోపేతం చేయాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ డిజిపిగా పూర్తిస్థాయిలో నియమితులైన హరీష్‌కుమార్‌గుప్త శుక్రవారం తిరుమలలోని అన్నమయ్యభవనంలో టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, అదనపుడిజి శాంతిభద్రతలు మధుసూదన్‌రెడ్డి,ఇంటెలిజెన్స్ అదనపు డిజి మహేశచంద్రలడ్డా, అనంతపురం రేంజి డిఐజి షిమోషిబాజ్‌పేయి, ఐఎస్‌డబ్ల్యు ఎస్‌పి ఆరిఫ్‌హాఫీజ్, తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు, తిరుమల అదనపు ఎస్పీ ఐ.రామకృష్ణ, టిటిడి విఎస్‌ఒలు ఎస్టీవిరామ్‌కుమార్, సురేంద్ర, తిరుమల డిఎస్పీ విజయశేఖర్‌తో కలసి సుదీర్ఘసమీక్ష నిర్వహించారు. దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తిరుమలలో భద్రతను మరింత బలోపేతం చేయాలన్నారు. అంతర్జాతీయస్థాయిలో తిరుమల ప్రాధాన్యతతో ఇక్కడ హైసెక్యూరిటీ అమలుకావాలన్నారు. అదనంగా భద్రత సిబ్బంది నియామకం, అత్యాధునిక పరికరాలు, అలిపిరి తనిఖీ కేంద్రంలో సెన్సార్ పరికరాలు తదితర వాటిపై సుదీర్ఘంగా చర్చించి కొన్ని అంశాలు అమలుకు ఆమోదం తెలిపారు.

## నాణ్యమైన ప్రమాణాలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు

### - ఎస్వీబిసి అభివృద్ధిపై టిటిడి ఛైర్మన్ నాయుడు



**తిరుమల,మే 30ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఎస్వీబిసిలో ఆధ్యాత్మిక కార్యక్రమాలను నాణ్యమైన ప్రమాణాలతో రూపొందించడంతో బాటు యువతకు చేరువయ్యేలా కార్యక్రమాలు ప్రసారం జరగాలని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు సూచించారు. ఎస్వీబిసిలో ప్రసారమవుతున్న కార్యక్రమాలు నాణ్యత, అభివృద్ధిపై శుక్రవారం తిరుమలలోని అన్నమయ్యభవనంలో టిటిడి ఇఒ శ్యామలరావు,అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరితో కలసి సమీక్షించారు. సాంకేతిక కంటెంట్ నిపుణులు శ్రీనివాసరెడ్డి,రవికుమార్ ఎస్వీబిసి కార్యక్రమాల ప్రమాణాలను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేలా చూడాలన్నారు.జెఇఒ ఎస్వీబిసి సిఇఒ వీరబ్రహ్మం, ఎస్వీబిసి ఓఎస్‌డి పద్మావతితో కలసి ఛానెల్ ప్రతినిదులు పాల్గోన్నారు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి



**తిరుమల,మే 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలకు మంచిరోజులు కలగాలని, సుఖసంతోషాలతోఉండాలని దేవుని ప్రార్థించినట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. శుక్రవారం ఉదయం కేంద్రమంత్రి మురుగన్, రాష్ట్రమంత్రి ఆనం రామనారాయణరెడ్డి, అదనపుడిజి మధుసూదన్‌రెడ్డివేర్వేరుగా ఉదయం విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుమలచరిత్ర ప్రతిబింబించేలా ఎస్వీ మ్యూజియం అభివృద్ధి -టిటిడి ఛైర్మన్ నాయుడు



**తిరుమల,మే 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమల కొండ, శేషాచలం, శ్రీనివాసుడు శ్రీవేంకటేశ్వరస్వామిగా ఆవిర్భ వించిన అంశాలపై తిరుమలలోని మ్యూజియంలో చరిత్ర ప్రతిబింబించేలా అభివృద్ధి జరగాలని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధికారులకు ఆదేశాలిచ్చారు. టిసిఎస్‌సంస్థ సిఎస్ఆర్ క్రింద రూపొందిస్తున్న గ్యాలరీలను ఆయన శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. తిరుమల క్షేత్ర వైభవం, పురాణాల విశిష్టత ప్రతిబింబించేలా భక్తులకు ఆధ్యాత్మిక జ్ఞానం అందించేలా మ్యూజియాన్ని అభివృద్ధిచేసి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలన్నారు. శుక్రవారం సాయంత్రం ఛైర్మన్ బిఆర్‌నాయుడు డిప్యూటీ ఇఒ,ఇన్‌ఛార్జి చీఫ్ మ్యూజియం అధికారి సోమన్నారాయన, ఆరోగ్యఅధికారి మధుసూదన్,ఏవిఎస్ఒ విశ్వనాథ్, మ్యూజియం క్యూరేటర్ శివకుమార్‌తో కలసి ఆయన సందర్శించారు.

ఇక్కడ విగ్రహాలు, స్వామివారి వైబవం తెలిపే విషయాలను గమనించారు.

# దళితబంధు అక్రమాలపై విచారణకు తెలంగాణ సిఎంకు 'గుడ్ గవర్నెన్స్' లేఖ

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** దళితుల అభివృద్ధికై గత ప్రభుత్వం నుంచి కొనసాగుతున్న 'దళితబంధు' రుణ పథకం క్షేత్రస్థాయిలో అక్రమాలు వెలుగుచూస్తున్నాయని ఫోరం ఫర్ గుడ్ గవర్నెస్ ఆరోపించింది. విచారణ జరిపిస్తే మోసాలు బయటపడుతాయని సంస్థ అధ్యక్షుడు ఎం.పద్మనాభరెడ్డి శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాసారు. మూడేళ్ల క్రితం రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో దళితబంధు అమలు చేసేందుకు రూ.17,700కోట్లు బడ్జెట్‌లో కేటాయించారని, అయితే ఐదేళ్లలో రూ.1.7లక్షల కోట్లతో లబ్ధిదారులకు అందించాలని నిర్ణయించిందని వివరించారు.

ఎంపిక విషయంలో కలెక్టర్లు కాకుండా రాజకీయ నేతలతో చేయడంతో అనుచరులకు ఇచ్చినట్లు విమర్శలు ఉన్నాయని పేర్కొన్నారు. అసలు లబ్ధిదారులకు అందకపోవడంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకంతో చెడు ప్రచారం జరిగే అవకాశం ఉందని వెల్లడించారు. దళితబంధు పథకాన్ని మొదటగా తుర్కపల్లి మండలం, వాసాలమర్రి గ్రామంలో అమలు చేశారు. ఇక్కడ ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ విచారణ చేయగా 52 కుటుంబాలు ఉంటే 73 మందికి అందజేసినట్లు అధికార లెక్కలు ఉండడంతో మోసాలకు పాల్పడుతున్నారని నిర్ధారణకు వచ్చినట్లు లేఖలో ప్రస్తావించారు.



సెస్ ఆడిటోరియంలో ఫ్యాక్ట్‌షీట్లను విడుదల చేస్తున్న మంత్రి సీతక్క

## గ్రామీణప్రాంత స్థితిగతులపై మరిన్ని అధ్యయనాలు జరగాలి

### ఫ్యాక్ట్‌షీట్లను ఆవిష్కరించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్ (బేగంపేట), మే 30, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంత స్థితిగతులపై మరిన్ని అధ్యయనాలు జరగాలని, వాటి ద్వారానే ప్రభుత్వం ప్రత్యేక పాలసీలను తీసుకువచ్చి బడ్జెట్ కేటాయింపుచేసే ఆస్కారం ఉంటుందని, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్(సెస్) ఆధ్వర్యంలో పేదరికం, అసమానతలపై దృష్టి సారించి ప్రధానంగా ఆరోగ్యం, పోషకాహారం, విద్యాభ్యాసం, నైపుణ్యాలు, ఉపాధి, సామాజిక భావోద్వేగ అభివృద్ధి, పని, కుటుంబ జీవితాలు, గృహ లక్షణాలు వంటి అంశాలపై జరిపిన అధ్యయనాలకు సంబంధించి ఫ్యాక్ట్ షీట్స్‌ను శుక్రవారం బేగంపేటలోని సెస్ ఆడిటోరియంలో విడుదల చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీతక్క మాట్లాడుతూ సెస్ ఆధ్వర్యంలో చేపడుతున్న సర్వేలు అధ్యయనాలు ప్రభుత్వాలకు మార్గనిర్దేశం చేస్తాయన్నారు. సమాజ పరిస్థితులు ఏవిధంగా ఉన్నాయో ఈ అధ్యయనాలు తెలియజేస్తాయని తద్వారా ప్రభుత్వం బడ్జెట్‌లో ఎంత మేర కేటాయించాలనేది స్పష్టత వస్తుందన్నారు. దీంతో అసమానతలను రూపుమాపేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రభుత్వం తరుపున గిరిజన ప్రాంతాల్లోని 14,18ఏళ్ల లోపు చిన్నారులకు చిక్కీల రూపంలో బలవర్ధకమైన ఆహారాన్ని అందించే కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు.

## ఎయిర్‌పోర్టులో 10 కిలోల గంజాయి స్వాధీనం

**శంషాబాద్, మే 30, ప్రభాతవార్త:** బ్యాంకాక్ నుండి వచ్చిన ఓ ప్రయాణికుడి వద్ద శంషాబాద్ ఎయిర్ పోర్ట్ అధికారులు పది కిలోల గాంజా స్వాధీనం చేసు కున్నారు. ఈ సంఘటన శుక్రవారం శంషాబాద్ ఎయిర్ పోర్టులో చోటు చేసుకున్నది. బ్యాంకాక్ నుండి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వస్తున్న థాయ్ ఎయిర్‌లైన్స్ 329 నంబర్ గల విమానంలో వచ్చిన ప్రయాణికుని వద్ద గంజాయి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అధికారులు శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. పట్టుబడిన నిందితుడి వద్ద 10 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.

## ఆదిలాబాద్ జిల్లాలో అబ్కారీ కొలువుల పేరిట అమాయకులకు టోకరా.. మోసగాడి అరెస్టు

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** ఆదిలాబాద్ జిల్లాలో అబ్కారీ ఉద్యోగాల పేరిట అమాయకులను మోసం చేసిన వైనం వెలుగు చూసింది. పలువురు అ మాయకుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేసి నకిలీ ఐడి కార్డుతో పాటు, నకిలీ అప్పాయింట్‌మెంట్ లేఖలను కూడా ఇచ్చిన మోసగాడిని జిల్లాలోని ఒకట వ పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్‌లోని అల్కాపూరి కాలనీకి చెందిన వినయ్‌కుమార్ ఈ నేరానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఆదిలాబాద్ పట్టణంలోని నిరుద్యోగులను ఈ మోసగాడు తెలివిగా మోసం చేసి పది లక్షల రూపాయలకు పైగా కాజేసినట్లు తేలిందని పోలీసులు వెల్లడించారు. వినయ్‌కుమార్ వద్ద నుంచి సెల్‌ఫోన్‌తోపాటు నకిలీ పత్రాలను జప్తు చేశారు. ఈ గోల్‌మాల్‌లో ఇతనికి సహకరించిన రమేష్ అనే మరో మోసగాడు పరారీలో ఉన్నాడని, అతని కోసం గాలిస్తున్నామని పట్టణ పోలీసులు తెలిపారు. ఈ తరహా మోసాల పట్ల నిరుద్యోగులు జాగ్రత్తగా ఉండాలని పోలీసులు కోరారు.



నిరుద్యోగ జెఎసి ధర్నాలో నినాదాలు చేస్తున్న ఆర్.కృష్ణయ్య

## తక్షణమే నోటిఫికేషన్లు విడుదల చేయాలి

### మహాధర్నాలో రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (ధర్నాచౌక్), మే 30, ప్రభాతవార్త:** కొత్త జిల్లాలకు, ఇతర ఆఫీసులకు అదనపు పోస్టులు సృష్టించి, జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ నిరుద్యోగ జెఎసి ఆధ్వర్యంలో చైర్మన్ మోతీలాల్ నాయక్ అధ్యక్షతన హాలో నిరుద్యోగి-చలో ధర్నాచౌక్ పేరుతో జాబ్ క్యాలెండర్ ప్రకారం విడుదల చేయాల్సిన 13 నోటిఫికేషన్లు జూన్ 2న విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరై ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఆరేళ్ల క్రితం కొత్త జిల్లాలను, కొత్త కార్యాలయాలను ఏర్పాటు చేశారు కానీ ఇంతవరకు కొత్త పోస్టులను, సిబ్బందిని నియమించకుండా, పాత పోస్టులతో, పాత సిబ్బందినే సర్దుబాటు చేశారని గుర్తు చేశారు. వెంటనే వీటికి పోస్టులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి, జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పృధ్వీ, తెలంగాణ విఠల్, వేముల రామకృష్ణ, రఘు, హరికృష్ణ, నందగోపాల్, ఉదయ్, సతీష్, రాజేందర్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న డా.చిన్నారెడ్డి

## ప్రజావాణికి అందిన దరఖాస్తులు 234

**హైదరాబాద్ (బేగంపేట) మే 30, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 234 దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 37 దరఖాస్తులు, రెవెన్యూ శాఖకు సంబంధించి 44 దరఖాస్తులు, హోంశాఖకు సంబంధించి 18దరఖాస్తులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం 55 దరఖాస్తులు, మున్సిపాల్‌శాఖకు సంబంధించి 18 దరఖాస్తులు, ప్రవాసీ ప్రజావాణికి 1 దరఖాస్తు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 60 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు. ఎన్‌సీసీ క్యాడెట్స్‌కు ఉన్నత చదువుల కోసం ఒక శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని చిన్నారెడ్డిని కోరగా విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణాకు ఫోన్ చేసి సమస్య వివరించి పరిష్కరించాలని చిన్నారెడ్డి సూచించారు. సిఎం ప్రజావాణీ ఇన్‌చార్జి, ప్రణాళికా సంఘం వైస్‌చైర్మన్ డా.జి.చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్యాదేవరాజన్ దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు తెల్సుకుని ఫోన్‌లో మాట్లాడి సమస్యలు పరిష్కరించారు.

## ప్రతి ఐటిడిఏలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేయాలి

### పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** ప్రతి ఐటిడిఏ పరిధిలో ట్రైబల్ మ్యూజి యం ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు రీడింగ్‌హాళ్లు ఏర్పాటు చేయాలని పం చాయతీరాజ్ శాఖ మంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్లతో ఆమె సచివాలయంలో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రథమ ప్రాధాన్యంగా తీసుకోవాలని, రాజీవ్ యువవికాసం, ఇందిరమ్మ గిరిజన వికాసాన్ని విజవంతంగా చేసి చూపించాలన్నారు. అంతే కాకుండా పాఠశాలలు తెరిచేలోపు వాటి మరమ్మతులను పూర్తి చేయాలన్నారు.

ఆదివాసీ గిరిజన ప్రాంతాల్లో వాగులు, వంకల మీద బ్రిడ్జిలను బలోపేతం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, ఆదివాసం గిరిజన పిల్లలకు పౌష్టికాహారం అందచేయాలన్నారు. మేడారం జాతరకు అవసరమైన రహదారులు నిర్మా ణం, మౌలిక వసతులు కల్పన యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. మరింత నిబద్ధత, అంకిత భావంలో పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా అంకిత భావతంతో పనిచేసిన ఐటిడిఏ పిఒలను మంత్రి సీతక్క సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్‌రెడ్డి, ఏటూరునాగారం ఐటిడిఏ పిఒ చిత్రామిశ్రా, ఉట్నూరు ఐటిడిఏ పిఒ కుష్బుగుప్తా, ఐటిడిఏ భద్రాచలం పిఒ రాహుల్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## గ్రామ పాలన అధికారుల ఫలితాలు విడుదల



### సదస్సులు ముగిసేలోగా జిపిఒల నియామకం

### మంత్రి పొంగులేటికి ధన్యవాదాలు తెలిపిన లచ్చిరెడ్డి

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారమే గ్రామ పరిపాలన అధికారుల (జిపిఒ) నియామకం జరుగు తుందని తెలంగాణ డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో భూ సమస్యలను పరిష్కరించేందుకే గ్రామానికో అధికారిని నియమించబోతున్నారన్నారు. గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థ బలోపేతంతో భూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దే అవకాశం ఏర్పడుతుందన్నారు. జీపీఓల నియామకంతో రెవెన్యూ వ్యవస్థ కూడా బలోపేతం అవుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి కృషి ఫలితంగానే ఇదంతా సాధ్యమైందన్నారు. జీపీఓల నియామకానికి సంబంధించిన ప్రక్రియ వేగవం తంగా సాగుతుంది. అందులో భాగంగానే ఇటీవల జీపీఓల నియామకానికి పరీక్షను నిర్వ హించారు. శుక్ర వారం పరీక్ష ఫలితాలు విడుదల అయ్యాయి. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు వి.లచ్చిరెడ్డి, కె.రామకృష్ణ, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, జీపీఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు గరికె ఉపేందర్ రావు, లక్ష్మి నరసింహా, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేని శ్రీనివాస్‌రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. భూ సమస్యలకు శాశ్వతంగా పరిష్కారం చూపే లక్ష్యంతోరాష్ట్రంలో భూభారతి చట్టాన్ని ప్రభుత్వం తెచ్చిందని ఈ సందర్భంగా లచ్చిరెడ్డి పేర్కొన్నారు. భూ భారతిపై భూ యజమానులకు, రైతులకు, ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందన్నారు. ఇప్పటికే రెండు విడుతల సదస్సులు విజయవంతం అయ్యాయన్నారు. జూన్ 3 నుంచి జరిగే మూడో విడత సదస్సుల నాటికి జీపీఓలో విధుల్లో చేరే అవకాశం ఉందన్నారు. రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## శాంతిభద్రతల రక్షణలో పోలీసులు రాజీ పడొద్దు

### కామారెడ్డి జిల్లా పోలీసు విభాగం పనితీరుపై డిజిపి సమీక్ష

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** రాష్ట్ర డిజిపి జితేందర్ శుక్రవారం కామారెడ్డి జిల్లా పోలీసు విభాగం పనితీరును సమీక్షించారు. జిల్లా పోలీసు విభాగం కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఐజి చంద్రశేఖర్‌రెడ్డితోపాటు ఎస్‌పి రాజేష్ చంద్ర సహా ఇతర అధికారులు పాల్గొన్నారు. హైదరాబాద్ నుంచి కామారెడ్డికి వచ్చిన డిజిపి జితేందర్‌కు జిల్లా పోలీసు విభాగం తరపున గౌరవవందనం లభించగా.. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల నిర్వహణసహా అనేక అంశాల్లో తెలంగాణ పోలీసు విభాగం దేశంలో మొదటి స్థానంలో ఉందని, ఇందులో కామారెడ్డి పోలీసుల పాత్ర కూడా ఉందని తెలిపారు. దీనిని ఇలాగే కొనసాగించాలని ఆయన కోరారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు రాజీ పడకూడదని, నేరాల నివారణ, ట్రాఫిక్ నిర్వహణ, సైబర్ నేరాల కట్టడికి కఠినంగా వ్యవహ రించాలని డిజిపి కోరారు.

జిల్లాలో ప్రతీ సబ్ డివిజన్, ప్రతీ సర్కిల్‌ల వారిగా సమీక్షలు నిర్వహించిన డిజిపి ఆయా ప్రాంతాలలో వున్న పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. దీంతోపాటు ముఖ్యమైన కేసుల పురోగతిని అడిగి తెలుసు కుని, తగిన సూచనలు చేశారు. నేరాలు జరిగిన తరువాత విచారించే బదులు అవి జరగకుండా చర్యలు తీసుకోవాలని డిజిపి ఆదేశించారు.

ప్రజలు ఎల్లవేళలా శాంతితో కూడిన సమాజాన్ని కోరుకుంటా రని, ఈ విషయంలో పోలీసుల పాత్ర కీలకం అని ఆయన అన్నారు. ప్రజలకు భద్రత కల్పించడం పోలీసుల విధి అని ఆయన తెలిపారు. ప్రజల అభిప్రాయాలను పోలీసులు గౌరవించాలని, ప్రతీ కేసులో విచారణ పక్కాగా జరగాలని ఆయన కోరారు. రోడ్డు ప్రమా దాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆ యన కోరారు. ఈ విషయంలో హైవే అథారిటీ, రవాణా శాఖతో సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించారు. అంతకుముందు జిల్లా ఎస్‌పి రాజేష్ చంద్ర జిల్లా పోలీసు విభాగం పనితీరుపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. కాగా కామారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయాన్ని సంద ర్శించిన డిజిపి జితేందర్‌ను నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, పోలీసు కమిషనర్ సాయిచైతన్య మర్యాద పూర్వకంగా కలిశారు.

## నిజాయితీ చాటుకున్న ఆర్‌టిసి సిబ్బంది

### అభినందించి, సన్మానించిన సంస్థ ఎండి సజ్జనార్

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిజి ఎస్‌ఆర్‌టిసి) సిబ్బంది నిజాయితీ చాటుకున్నారు. ఆర్‌టిసి బస్సుల్లో ప్రయాణించి తమ బ్యాగులను, విలువైన వస్తువులను మరచిపోయిన ప్రయాణికుల తిరిగి భద్రంగా అందజేశారు. అలా అందజేసిన ఆర్‌టిసి సిబ్బందిని సంస్థ ఎండి విసి సజ్జనార్ శుక్రవారం వారిని బస్‌భవన్‌కు పిలిపించుకుని అభినందించడమే కాకుండా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, వెంకన్న, సిటిఎం (కమర్షియల్) శ్రీధర్, సిపిఎం ఉషాదేవి పాల్గొన్నారు. ఈ నెల 25న సూర్యాపేట హైదరాబాద్ మార్గంలో వెళ్తోన్న బస్సులో ప్రయాణికురాలు తన బ్యాగ్‌ను మరిచిపోయారు. బస్సు సూర్యాపేట బస్‌స్టేషన్‌కు చేరుకోగానే ఆ బ్యాగ్‌ను కండక్టర్ కె అంజయ్య, డ్రైవర్ యాకుబ్ పాషా గుర్తించారు. అందులో రూ.6 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, మొబైల్ ఫోన్ ఉన్నాయి. వెంటనే వారు బ్యాగ్‌ను సూర్యాపేట డిపోలో అప్పగించారు. అనంతరం ఆర్‌టిసి అధికారుల సమక్షంలో ఆ బ్యాగ్‌ను ప్రయాణికురాలికి అందజేశారు. ఇంకొక ఘటనలో.. హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ పుష్పక్ బస్సులో ఒక ప్రయాణికురాలు రూ.8 లక్షల విలువైన బంగారు ఆభరణాలతో కూడిన బ్యాగ్‌ను మరిచిపోయారు. ఈ నెల 15న బస్సు ఎయిర్ పోర్ట్ నుంచి లింగపల్లికి వస్తుండగా అల్విన్ క్రాస్‌రోడ్ వద్ద ఆ బ్యాగ్‌ను డ్రైవర్ ముబిన్ గుర్తిం చారు. దానిని మియాపూర్-2 డిపో అధికారులకు అందజేశారు.



మరొక ఘటనలో ఎయిర్‌పోర్ట్ బస్సులో శిల్పారామం వద్ద ఒక ప్రయా ణికుడు బ్యాగ్‌ను మరిచిపోయారు. అందులో రూ.3.50 లక్షల నగదు, 2 బంగారు గాజులు, ల్యాప్ టాప్.. మొత్తం 5 లక్షల విలువైన వస్తువులు ఉన్నా యి. వాటిని డ్రైవర్ రమేశ్ గుర్తించి.. అధికారుల సమక్షంలో ప్రయాణికుడికి అందజేశారు. ఈ నెల 25న ఈ ఘటన జరిగిందని ఆర్‌టిసి అధికారులు తెలిపారు. మానవత్వం చాటుకున్న సూర్యాపేట, మియాపూర్-2 డిపోలకు చెందిన సిబ్బంది కె అంజయ్య, డ్రైవర్లు యాకుబ్ పాషా, ముబీన్, రమేశ్‌ను ఆర్‌టిసి ఎండి సజ్జనార్ అభినందించారు. వారందరినీ హైదరాబాద్ బస్ భవన్‌కు పిలిపించుకుని ఉన్నతాధికారులతో కలిసి శుక్రవారం సన్మానించారు. మూడు వేర్వేరు ఘటనల్లో ప్రయాణికులు పోగొట్టుకున్న రూ. 19 లక్షల విలువైన బ్యాగ్‌లను ప్రయాణికులకు అందజేయడం ఆర్‌టిసి సిబ్బంది నిజాయితీకి నిదర్శనమని సజ్జనార్ అన్నారు. ఆర్‌టిసి సిబ్బంది ఒక వైపు సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూనే.. సేవాభావం కలిగి ఉండటం గొప్పవిషయమని కొనియాడారు.

## స్టాక్ మార్కెట్ పెట్టుబడుల పేరిట రూ. 150 కోట్లకు కుచ్చుటోపి

### జీడిమెట్ల పోలీస్‌స్టేషన్‌కు బారులు తీరిన బాధితులు

**హైదరాబాద్ (కుత్బుల్లాపూర్), మే 30, ప్రభాతవార్త:** స్టాక్ ఎక్స్చేంజ్‌లో పెట్టుబడులు పెడితే లక్షకు లక్ష లాభం మీ పెట్టుబడికి భరోసా భారీ ప్రకటనలతో ఒక స్టాక్ ఎక్స్చేంజ్ పేరుతో ఘరాన మోసానికి పాల్పడిన సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర కలకలంరేపింది. బాధితులు, పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. స్వాతి, బాలాజీలు పెన్‌గ్విన్ చాటింగ్ స్టాక్ మార్కెట్ కంపెనీ పేరుతో ఒక సంస్థను ప్రారంభించారు.

ఈ పేరు ద్వారా అమాయకులను బురిడి కొట్టించి లక్ష రూపాయలు పెట్టుబడి పెడితే కొద్ది రోజుల్లోనే లక్షకు లక్ష తిరిగి ఇస్తామని మొదట పెట్టుబడి పెట్టిన లక్ష రూపాయలకు కంపెనీ గ్యారెంటీ ఉంటుందని నమ్మించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఈ కంపెనీకి పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని పెట్టుబడుదారులను నమ్మించారు. కంపెనీలో కేవలం 150మందికే స్థానం ఉందని, ఆలోచించినా ఆశాభంగం అని ప్రకటనలు గుప్పించడంతో పొట్టపట్టుకుని కూడబెట్టిన డబ్బులు ఈ కంపెనీలో పెట్టుబడులు పెట్టారు. కొన్ని సంవత్సరాల వరకు అధిక వడ్డీని వినియోగదారులకు అందిస్తూ పెట్టుబడిదారులను నమ్మించారు. దీంతో కంపెనీ కోట్ల రూపాయలకు పడగెత్తడంతోపాటు వినియోగదారులతో కిటకిటలాడింది.

గత కొద్దిరోజులుగా కంపెనీ వ్యవహారంపై అనుమానం వచ్చిన వినియోగదారులు తమ పెట్టుబడులను తిరిగి చెల్లించాలని ఒత్తిడి చేయడంతో ఒక్కసారిగా కంపెనీ మూతపడింది. ఉన్నట్టుండి కంపెనీ మూతపడడంతో దిక్కుతోచని వినియోగదారులు పోలీసలను ఆశ్రయించారు. ఒకరితరువాత ఒకరిగా వందలమంది జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌కు చేరుకోవడంతో పోలీసులు కూడా ఖంగుతిన్నారు. జీడిమెట్ల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ గడ్డం మల్లేష్ ఆధ్వర్యంలో బాధితుల నుండి ఫిర్యాదులు తీసుకుని స్వాతి బాలాజీలపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. ఈ మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## జూన్ 1న ఎడ్‌సెట్ పరీక్ష

### 38,758 మంది దరఖాస్తు

### కన్వీనర్ వెంకట్రామ్‌రెడ్డి

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బిఈడీ కాలేల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించే ఎడ్ సెట్-2025 పరీక్షను జూన్ 1న నిర్వహించనున్నారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 74 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎడ్‌సెట్-2025కి 38,758 మంది దరఖాస్తు చేసుకున్నారని ఎడ్ సెట్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ బైరు వెంకట్రామ్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 7,218 మంది పురుషులు ఉండగా, 31,539 మంది మహిళలున్నారు. పరీక్షను జూన్ 1న రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు మరో సెషన్‌ను నిర్వహించనున్నారు. పరీక్షను సిబిటి విధానంలో నిర్వహించనున్నారు. నిమిషం ఆలస్యం అయినా పరీక్షా కేంద్రంలోనికి అనుమతించబోమని.. పరీక్షా కేంద్రంలోనికి పరీక్షకు 2 గంటల ముందు నుంచే అనుమతిం చనున్నట్టు అధికారులు ప్రకటించారు.

## జంతువుల రవాణా సవ్యంగా జరిగేలా చూడాలి

### ఎస్‌పిలు, కమిషనర్లకు డిజిపి జితేందర్ ఆదేశం

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** వచ్చే నెల ఏడవ తేదీన జరగనున్న బక్రీద్ సందర్భంగా జంతువుల రవాణా సవ్యంగా సాగేలా చర్యలు తీసుకోవాలని ఆయా జిల్లాల ఎస్‌పిలు, కమిషన ర్లను డిజిపి జితేందర్ ఆదేశించారు. పలు సందర్భాలలో పశువులు ముఖ్యంగా ఆవులతో పాటు చిన్న వయస్సులో వున్న లేగ దూడలను కొందరు అక్రమంగా రవాణా చేస్తుంటారని, వీటి ని ఆపేందుకు ఇంకొందరు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటారని, ఇలాంటి ఘటనలు ఆయా ప్రాం తాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తాయని డిజిపి తెలిపారు. ఈ మేరకు డిజిపి కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. జంతువుల రవాణా అంతా నిబంధన ల మేరకే జరగాలని, ఎక్కడా వీటి ఉల్లంఘన వుండకూడదని, ప్రతీచోట వెటర్నరీ వైద్యులు అందుబాటులో వుండాలని, వారి అనుమతి తరువాతే రవాణా జరగాలని డిజిపి ఆదేశించారు. బక్రీద్ సందర్భంగా గతంలో కొన్నిచోట్ల అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకున్న ఉదంతాలు వున్నందునా పోలీసు అధికారులు ఎక్కడా పొరపాట్లకు తావులేకుండా చూడాలని ఆయన ఆదేశించారు. బక్రీద్ సందర్భంగా ఎవరైనా చట్టాన్ని ధిక్కరిస్తే వారిపై కఠినంగా వ్యవహరించాలని డిజిపి ఆదేశించారు.




సిఐటియు నూతన కార్యాలయ ప్రారంభోత్సవ సభలో మాట్లాడుతున్న సీఐటియూ జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్

## శ్రామికవర్గ పోరాటాలకు కేంద్రం సిఐటియు నూతన కార్యాలయం

### సిఐటియు జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్

**హైదరాబాద్ (ముషీరాబాద్), మే 30, ప్రభాతవార్త:** శ్రామిక వర్గ పోరాటాలకు కేంద్రం సీఐటియూ నూతన కార్యాలయమని సీఐటియూ జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ అన్నారు. శుక్రవారం ముషీరాబాద్‌లోని రిసాలగడ్డలో సీఐటియూ నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం సీఐటియూ 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీఐటియూ సీనియర్ నాయకులు పి.రాజారావు జెండా ఆవిష్కరించారు. చుక్క రాములు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభలో తపన్‌సేన్ మాట్లాడుతూ సీఐటి యూ కార్యాలయం మొత్తం కార్మికుల నుండి వసూలు చేసిన నిధితోనే కట్టటం జరిగిందని, కార్మికులు ఇలా నిధిని ఇవ్వటం అభినందనీయమన్నారు. దేశంలో పాలకులు అవలంభిస్తున్న విధానాలు ప్రజలు, కార్మికుల మధ్య కుల మతవిద్వేషాలు రెచ్చగొడుతూ ఐక్యతను విచ్ఛిన్నం చేసేవిగా ఉంటున్నాయని విమర్శించారు.

## ప్రాణం తీసిన పార్కింగ్ గొడవ

### ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు

### పరారీలో నిందితుడు

**హైదరాబాద్ (ఎల్‌బినగర్), మే 30, ప్రభాతవార్త:** పార్కింగ్ చేసిఉన్న కారును తాకించాడనే కోపంతో ఓ వ్యక్తిని చితకబాదగా అతడు మృతి చెందాడు. ఈ విషయంపై అపార్టుమెంట్ వాసులు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారు పట్టించుకోలేదు. కాగా ఈ ఘటన చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. కొత్తపేట డివిజన్ న్యూమారుతినగర్ కాలనీ వైష్ణవి రుతిక అపార్టుమెంట్‌లో ఈనెల 21న ఈ ఘటన జరిగింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన గంద్ర నాగిరెడ్డి(48) రియల్ ఎస్టేట్ వ్యాపారి. అదే అపార్ట్‌మెంట్‌లో అద్దెకుంటున్న పూరి కామాక్షి ఇంటికి ఆమె అల్లుడు కృష్ణ రాజమండ్రి నుంచి వచ్చాడు. అతడు తన కారును అపార్ట్‌మెంట్ వద్ద పార్కు చేశాడు. ఆ తర్వాత వచ్చిన నాగిరెడ్డి కూడా అతడి కారు వెనక తన కారు పార్కు చేశాడు. అయితే కృష్ణ తిరిగి వెళుతుండగా ఆయన కారుపై గీతలు కనిపించడంతో నాగిరెడ్డిని పిలిపించాడు. ఇద్దరి మధ్య జరిగిన గొడవ ఘర్షణకు దారితీసింది. ఈ సందర్భంగా జరిగిన దాడిలో రియల్ ఎస్టేట్ వ్యాపారి నాగిరెడ్డికి బలమైన గాయాలు కాగా బాధితుడిని ఆస్పత్రికి తరలించగా పరీక్షించి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కాగా అదేరోజు రాత్రి మృతుడు నాగిరెడ్డి భార్య పోలీసులకు ఫిర్యాదు చేసి పదిరోజులు దాటినా వారు ఈ విషయాన్ని గోప్యంగా ఉంచారు. ఇదిలా ఉండగా నాగిరెడ్డిపై దాడిచేసి అతని మరణానికి కారణమైన నిందితుడు కృష్ణ అదేరోజు పారిపోగా కామాక్షి కూడా ఇంటికి తాళం వేసి వెళ్లిపోయింది. పోస్టుమార్టం నిమిత్తం నాగిరెడ్డి మృతదేహాన్ని ఆయన సొంత గ్రామానికి తీసుకువెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు.



మృతుడు నాగిరెడ్డి (ఫైల్)



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న బాధిత కుటుంబసభ్యురాలు సంతోష్‌గుప్తా, న్యాయవాది అతుల్ అగర్వాల్, శ్రీనివాస్ తదితరులు

## అగ్నిమాపక శాఖ నిర్లక్ష్యం వల్లే 17 మంది ప్రాణాలు పోయాయి

### గుల్జార్‌హౌజ్ అగ్నిప్రమాద ఘటనపై న్యాయవిచారణ జరపాలి: బాధిత కుటుంబసభ్యులు

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** ఇటీవల గుల్జార్‌హౌస్‌లో జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై ప్రభుత్వం న్యాయ విచారణ జరిపించాలని, అగ్నిమాపక శాఖ నిరక్ష ్యల్ల వల్లే 17 మంది తమ కుటుంబసభ్యుల ప్రాణాలు కోల్పోయా రని బాధిత కుటుంబసభ్యురాలు సంతోష్‌గుప్తా ఆరోపించారు. ఈ మేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో గోషామహల్ నివాసి శ్రీనివాస్, న్యాయవాది అతుల్ అగర్వాల్‌తో కలిసి ఆమె మాట్లాడారు. ఈ అగ్నిప్రమాదంలో తల్లిదండ్రులు, సోదరుడు, బాబాయి కుటుంబాలతోపాటు తన కూతుర్ని కూడా కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటన జరిగిన ఇన్ని రోజులైనా ప్రభుత్వ అధికారులు నిరక్ష ్యంగా మాట్లాడడం తమను తీవ్రంగా కలిసివేస్తుందని అందుకే మీడి యా ముందుకు రావాల్సి వచ్చిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ సైతం ఇప్పటివరకు తమని సంప్రదించలేదని ఇంత పెద్ద ఘటన జరిగి నప్పటికీ ప్రభుత్వ అధికారుల నిరక్ష ్యం స్పష్టంగా కనిపిస్తున్న నేపథ్యంలో ఈ ఘటనపై జ్యూడిషియల్ ఎంక్వయిరీ నిర్వహించి బాధ్యులపై చర్యలు

# 'సోమో ఐరానిక్ ఆర్ట్ క్రియేషన్స్'

ఘనంగా ' సోమో ఐరానిక్ ఆర్ట్ క్రియేషన్స్' కొత్త ప్రస్తుతం టాలీవుడ్ ప్రపంచ స్థాయికి ఎదిగిన సంగతి తెలిసిందే. టాలీవుడ్ నుంచి సినిమాలు వస్తున్నాయంటే అందరి దృష్టి పడుతోంది. ఇలాంటి టాలీవుడ్‌లో ఇప్పుడు ఓ కొత్త ప్రొడక్షన్ కంపెనీ వచ్చింది. 'సోమో ఐరానిక్ ఆర్ట్ క్రియేషన్స్' అంటూ ఓ కొత్త ప్రొడక్షన్ హౌస్ రాబోతోంది. గురువారం నాడు ఈ కొత్త బ్యానర్ లోగోని లాంచ్ చేశారు. అనంతరం 'సోమో ఐరానిక్ ఆర్ట్ క్రియేషన్స్' బ్యానర్ అధినేత జేజే మీడియాతో ముచ్చటించారు. ఆయన ఏం చెప్పారంటే టాలీవుడ్‌లోకి నిర్మాతగా వస్తుండటం ఆనందంగా ఉంది. మా లాంటి కొత్త వారిని టాలీవుడ్ ఎంతో ఘనంగా స్వాగతిస్తోంది. ఇక్కడి పెద్దలు మాకు ఎంతో గైడెన్స్



ఇచ్చారు. ఫిల్మ్ ఛాంబర్‌లో మా సంస్థను రిజిస్టర్ చేశాం. మాకు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నుంచి కూడా సహకారం లభించింది. మా సంస్థ లోగోను నేడు ఆవిష్కరించడం ఆనందంగా ఉంది. మా సంస్థ లోగోలో చూపించినట్టుగా ఆ వెలుగుని అంతటా పంచాలని ఆశిస్తున్నాం.

పరిశ్రమలో పరస్పర సహకారం, ఎదుగుదల అనే కాన్సెప్ట్‌తో ఆ లోగోను డిజైన్ చేయించాం. ఇక్కడ మేం కొత్త వారిని ఎంకరేజ్ చేయడానికి, కొత్త కథల్ని తెరపైకి తీసుకు రావడానికి ప్రయత్నిస్తాం. మా 'సోమో ఐరానిక్ ఆర్ట్ క్రియేషన్స్' బ్యానర్‌పై త్వరలో ఒక భారీ సినిమా ప్రారంభం కానుంది. భవిష్యత్తులో ఎన్నో మంచి చిత్రాలను నిర్మించాలన్నదే మా లక్ష్యం అని తెలిపారు.

# '8 వసంతాలు'

మైత్రీ మూవీ మేకర్స్, ఫణీంద్ర నర్సెట్టి అనంతిక సనీల్‌కుమార్ '8 వసంతాలు' జూన్ 20న వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్ పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన '8 వసంతాలు' ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహించిన కాన్సెప్ట్ సెంట్రిక్ మూవీ. అనంతిక సనీల్‌కుమార్ లీడ్ రోల్ పోషించారు. నవీన్ యెర్నేని,వై రవిశంకర్ నిర్మించిన '8 వసంతాలు' సోల్ ఫుల్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతోందని ప్రోమోలు ప్రామిస్ చేశాయి. మేకర్స్ ఈ మాన్సూన్ సీజన్‌లో సినిమాని థియేటర్స్ లోకి తీసుకు రావడానికి సిద్ధమయ్యారు. జూన్ 20న ఈ సినిమా థియేటర్లలో విడుదల కానుంది.



హృదయాన్ని కదిలించే ప్రేమ గాథ మరో మూడు వారాలలో ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని పంచబోతోంది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో అనంతిక సనీల్‌కుమార్ బ్యూటీఫుల్ గా వున్నారు. అద్భుతమైన చీరలో ఆమె ఎలిగెంట్ గా కనిపించారు. ఆమె జుట్టులో గులాబీ ఆమె లుక్, క్యారెక్టర్ నేచర్‌ని అద్భుతంగా ప్రజెంట్ చేస్తోంది. వరుస మ్యూజికల్ హిట్స్ ని అందిస్తున్న హేషమ్ అబ్దుల్ వహాబ్ ఈ చిత్రానికి మ్యూజిక్ సమకూరుస్తున్నారు. ఈ చిత్రానికి మ్యూజిక్ పరంగా చాలా ప్రాముఖ్యత ఉంటుంది. విశ్వనాథ్ రెడ్డి డీఓపీ గా వర్క్ చేస్తున్నారు. అరవింద్ ములే ప్రొడక్షన్ డిజైన్‌ను, శశాంక్ మాలి ఎడిటింగ్‌ను పర్యవేక్షిస్తున్నారు. బాబాసాయి కుమార్ మామిడిపల్లి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. మేకర్స్ రెగ్యులర్ అప్‌డేట్స్‌తో దూకుడుగా ప్రమోషన్స్ చేయడానికి రెడీ అవుతున్నారు.

తారాగణం: అనంతిక సనిల్‌కుమార్, హను రెడ్డి, రవితేజ దుగ్గిరాల, సంజన, కన్నా, స్వరాజ్ రెబ్బాప్రగడ, సమీరా కిషోర్.

సాంకేతిక సిబ్బంది:
రచన, దర్శకత్వం: ఫణీంద్ర నర్సెట్టి,
నిర్మాతలు: నవీన్ యెర్నేని,
వై రవిశంకర్
,బ్యానర్: మైత్రీ మూవీ మేకర్స్,
సిఇఒ: చెర్రీ,
సంగీతం: హేషమ్ అబ్దుల్ వహాబ్, డీఓపీ: విశ్వనాథ్ రెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్: అరవింద్ మ్యూల్,
ఎడిటర్: శశాంక్ మాలి,
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: బాబాసాయి కుమార్ మామిడిపల్లి,
యాక్షన్ కొరియోగ్రఫీ: వింగ్ చున్ అంజి,
పీఆర్వో: వంశీశేఖర్,
మార్కెటింగ్: ఫస్ట్ షో.

# పోలీస్ కంప్లెయింట్



సూపర్ స్టార్ కృష్ణ పుట్టినరోజు సందర్భంగా 'పోలీస్ కంప్లెయింట్' మూవీ నుంచి వరలక్ష్మి శరత్ కుమార్ ఫస్ట్ లుక్ విడుదల హారర్ థ్రిల్లర్ బ్యాక్‌డ్రాప్‌లో సరికొత్త కాన్సెప్ట్ మూవీలో సూపర్ స్టార్ కృష్ణ మీద స్పెషల్ సాంగ్ సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఛాలెంజింగ్ రోల్స్ చేస్తూ ప్రేక్షకులకు దగ్గరైన నటి వరలక్ష్మి శరత్ కుమార్. బ్లాక్ బస్టర్ సినిమాలు చేసి స్టార్ రేంజ్ కు చేరిన వరలక్ష్మి శరత్ కుమార్.. తాజాగా తెలుగులో 'పోలీస్ కంప్లెయింట్' మూవీ చేస్తోంది. ఈ మూవీ లోని వరలక్ష్మి శరత్ కుమార్ ఫస్ట్ లుక్‌ను సూపర్ స్టార్ కృష్ణ జన్మదినం సందర్భంగా చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ సినిమాలో పవర్‌ఫుల్ క్యారెక్టరైజేషన్‌తో పాటు, తొలిసారి ఆద్యంతం వినోదాన్ని కలిగించే పాత్రలో వరలక్ష్మి నటించడం విశేషం. ఈ చిత్రంలో సూపర్ స్టార్ కృష్ణ మీద స్పెషల్ సాంగ్ షూట్ చేసామని, అది సినిమాకే మెయిన్ హైలెట్ అని ఈ సందర్భంగా నిర్మాతలు తెలిపారు. ఈ చిత్రాన్ని ఎమ్మెస్కె ప్రమిదశ్రీ ఫిలిమ్స్, శ్రీ విష్ణు గ్లోబల్ మీడియా సంస్థల సంయుక్త బ్యానర్లలో సింగపూర్ బాలకృష్ణ, మల్లెల ప్రభాకర్ సంయుక్తంగా నిర్మిస్తుండగా, అఘోర (తెలుగు, తమిళం), ఆప్త, పౌరుషం, రాఘవరెడ్డి, ఆదిపర్వం వంటి చిత్రాలను రూపొందించిన దర్శకుడు సంజీవ్ మేగోటి తెరకెక్కిస్తున్నారు.

# మైత్రీహాసిక చిత్రం'రామాయణం'

యాష్ వర్సస్ రణబీర్: రామాయణంలో భారీ యాక్షన్ మొదలైంది భారతీయ సినీ ప్రపంచంలో అతి ప్రతిష్టాత్మకంగా మారిన మైతీహాసిక చిత్రం 'రామాయణం' ఇప్పుడు మరింత అంచనాలను పెంచింది. ప్రముఖ నటుడు, నిర్మాత 'రాకింగ్ స్టార్ యాష్' ఈ భారీ ప్రాజెక్టులో రావణుని పాత్రలో కనిపించబోతుండగా, హాలీవుడ్‌కు చెందిన ప్రఖ్యాత స్టంట్ డైరెక్టర్ గై నోరిస్‌తో కలిసి యాక్షన్ సన్నివేశాలపై పని చేస్తున్నారు. గై నోరిస్ గతంలో 'మాడ్ మ్యాక్స్: ఫ్యూరీ రోడ్', 'ది సుసైడ్ స్క్వాడ్' వంటి హాలీవుడ్ బ్లాక్‌బస్టర్ చిత్రాలకు స్టంట్ దర్శకత్వం వహించారు. ఇప్పుడు ఆయన 'రామాయణం' కోసం ప్రత్యేకంగా భారతదేశానికి వచ్చి యాక్షన్ సన్నివేశాల రూపకల్పనలో నిమగ్నమయ్యారు. ఈ చిత్రం, భారతీయ పౌరాణిక గాథను ప్రపంచస్థాయిలో ఆవిష్కరించేందుకు రూపొందించబడుతోంది.



యాష్ ఈ సినిమాలో నటుడిగా మాత్రమే కాకుండా సహనిర్మాతగా కూడా వ్యవహరిస్తున్నారు. చిత్రీకరణ మొదలైనప్పటి నుంచే యాష్ సృజనాత్మకంగా పూర్తిగా చొరవ చూపుతూ, ప్రతి అంశంలో భాగస్వామిగా మారారు. ఆయన పాత్ర యాక్షన్‌తో నిండినది,' రామాయణం'లోని రావణుడిని మరింత శక్తివంతంగా, చూపించేందుకు ప్రత్యేక శ్రమ తీసుకుంటున్నారు. తాజాగా విడుదలైన సెట్స్ ఫొటోల్లో యాష్ ఒక శక్తివంతమైన, యుద్ధ సిద్ధంగా కనిపిస్తూ ఆకట్టుకున్నారు. ఆయన శారీరక రూపాంతరం రావణుని పాత్రకు పూర్తి న్యాయం చేస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ మైతీహాసిక చిత్రానికి నితేష్ తివారీ దర్శకత్వం వహిస్తుండగా, నమిత్ మల్హోత్రా కలిసి నిర్మిస్తున్నారు.





# నవీన్‌చంద్ర చేతుల మీదుగా 'యముడు' టీజర్

ఆకట్టుకునే విజువల్స్, ఆర్ఆర్ రెగ్యులర్ కమర్షియల్, లవ్, యాక్షన్ చిత్రాల కంటే కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలనే ఆడియెన్స్ ఎక్కువగా ఆదరిస్తున్నారు. ఇలాంటి ట్రెండ్‌లోనే ప్రస్తుతం ఓ మైథలాజికల్, సస్పెన్స్, క్రైమ్, థ్రిల్లర్ చిత్రం రాబోతోంది. జగన్నాధ పిక్చర్స్ పతాకంపై జగదీష్ ఆమంచి హీరోగా నటిస్తూ స్వీయ దర్శకత్వం వహించిన చిత్రం 'యముడు'. 'ధర్మో రక్షతి రక్షితః' అనే ఉప శీర్షిక. ఈ చిత్రంలో శ్రావణి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇది వరకే ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ జనాల్లో క్యూరియాసిటీని పెంచేసింది.

తాజాగా 'యముడు' చిత్రం నుంచి టీజర్‌ను రిలీజైంది. ఈ మూవీ టీజర్‌ను ప్రముఖ హీరో నవీన్ చంద్ర రిలీజ్ చేశారు. టీజర్‌ను చూసిన అనంతరం చిత్రయూనిట్‌ను అభినందించారు. ఇక ఈ టీజర్‌ను గమనిస్తే ఇదొక మైథలాజికల్, సస్పెన్స్, క్రైమ్, థ్రిల్లర్ మూవీ అని అర్థం అవుతుంది. సిటీలోఉన్న అమ్మాయిలు మిస్ అవుతుండటం, నాటకాల్లో యముడు వేషం వేసే వ్యక్తికి ఈ హత్యలకు సంబంధం ఉందేమో అన్నట్టుగా టీజర్‌ను కట్ చేశారు. యముడు భూలోకంకి వచ్చి నరకంలో విధించే శిక్షలన్నీ ఇక్కడే విధిస్తాడేమో అన్నట్టుగా కనిపిస్తోంది.

'ధర్మంతు సాక్షాత్ భగవత్ ప్రణీతం' అనే డైలాగ్ చూస్తుంటే, ఈ సినిమా హిందూ ధర్మాన్ని ఆధారంగా చేసుకుని కొత్త దృక్పథాన్ని చూపించబోతుందన్న ఆసక్తి కలుగుతుంది. హిందు ధర్మం నుంచి ఓ కొత్త పాయింట్‌తో ఆసక్తికరంగా సినిమాను మల్చినట్టు అనిపిస్తుంది. టీజర్‌లో విష్ణురెడ్డి వంగా కెమెరా వర్క్, భవాని రాకేష్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ మరింత ప్రభావవంతంగా అనిపించింది. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని అప్డేట్లను మేకర్లు ప్రకటించనున్నారు.



నటీనటులు : జగదీష్ ఆమంచి, శ్రావణి శెట్టి, ఆకాశ్ చల్లా తదితరులు.

సాంకేతిక బృందం:
బ్యానర్ : జగన్నాధ పిక్చర్స్,
కథ, దర్శకుడు, నిర్మాత : జగదీష్ ఆమంచి,
రైటర్ : హరి అల్లసాని, జగదీష్ ఆమంచి,
స్క్రీన్ ప్లే : శివ కుంద్రపు, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : రజిని ఆమంచి, ఎడిటర్ : కెసిబి హరి, డిఓపి : విష్ణు రెడ్డి వంగా,సంగీతం : భవాని రాకేష్,
పీఆర్వో : సాయి సతీష్.

# నేచురల్ థ్రిల్లర్‌గా 'మార్గన్'

సూపర్ నేచురల్ థ్రిల్లర్‌గా రాబోతోన్న 'మార్గన్' అందరినీ ఆకట్టుకుంటుంది.. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో విజయ్ ఆంటోని.

మల్టీ టాలెంటెడ్ విజయ్ ఆంటోని నటించిన కొత్త చిత్రం'మార్గన్'. లియో జాన్ పాల్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను విజయ్ ఆంటోని ఫిలింస్ కార్పొరేషన్ నిర్మిస్తుండగా, సర్వాంత్ రామ్ క్రియేషన్స్ బానర్ పై జె.రామాంజనేయులు సగర్వంగా సమర్పిస్తున్నారు. మర్డర్ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ మూవీని జూన్ 27న విడుదల చేస్తున్నారు. ఈ సినిమా ద్వారా విజయ్ ఆంటోని మేనల్లుడు అజయ్ ధీషన్‌ను విలన్‌గా పరిచయం చేస్తుండటం విశేషం.ఈ చిత్రంలో సముద్రఖని, మహానటి శంకర్, ప్రితిక, బ్రిగిడా, వినోద్‌సాగర్, అజయ్ ధీషన్, దీప్శిఖ, కలక్క పోవదు యారు అర్చన, కనిమొళి, అంతగారం నటరాజన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. పోస్ట్ ప్రొడక్షన్ పనుల్ని పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఇప్పుడు ప్రమోషన్స్‌ను పెంచేసింది. ట్రైలర్‌ను రిలీజ్ చేసి సినిమాపై



అంచనాలు పెంచేసారు మేకర్లు. 'మార్గన్' ట్రైలర్ చూస్తుంటే సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌లా అనిపిస్తోంది. సస్పెన్స్, క్రైమ్, ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌లా కనిపిస్తోంది. ఇక ఇందులో చూపించిన షాట్స్, యాక్షన్ సీక్వెన్స్, విజువల్స్ అందరిలోనూ ఆసక్తిని పెంచేలా ఉన్నాయి. మరీ ముఖ్యంగా విజయ్ ఆంటోనీ యాక్షన్, అజయ్ ధీషన్ ప్రజెన్స్ మరింతగా అంచనాలు పెంచేస్తున్నాయి. ట్రైలర్ లాంచ్‌లో భాగంగా'మార్గన్' టీం హైదరాబాద్‌కు విచ్చేసింది. ఇక్కడ ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో విజయ్ ఆంటోని మాట్లాడుతూ, నాకు లియో జాన్ పాల్ ఐదేళ్లుగా తెలుసు. లీడింగ్ డైరెక్టర్లంతా కూడా లియోని ఎడిటర్‌గా పెట్టుకుంటారు. అతను చాలా గొప్ప ఎడిటర్.'మార్గన్' కథను నాకు చెప్పినప్పుడు అతని స్టైల్ నాకు నచ్చింది. 'మార్గన్' ట్రైలర్ అందరికీ నచ్చింది. నా సిస్టర్ జయ కొడుకు అజయ్‌ని ఈ చిత్రంతో లాంచ్ చేస్తున్నాను. ఇంతకు ముందు 'బిచ్చగాడు 2' సినిమాకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశాడు. అజయ్ డెడికేషన్ చూసి ఈ చిత్రంలో ఛాన్స్ ఇచ్చాను. రామ్ సర్ నాకు చాలా ఏళ్ల నుంచి మంచి స్నేహితుడు. నా మొదటి సినిమా 'నకిలీ'ని తెలుగులో రిలీజ్ చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు మేం ఇద్దరం మంచి స్నేహితులుగా ఉన్నాం. ఆయన నాకు ఎప్పుడూ అండగానే ఉంటూ వచ్చారు. ఇప్పుడు 'మార్గన్'ను రిలీజ్ చేస్తున్నారు. త్వరలోనే 'భద్రకాళి' కూడా రానుంది. నా మూవీ తెలుగులో రిలీజ్ అవుతోందంటే మొత్తం బాధ్యతను భాష్యశ్రీ చూసుకుంటారు. మా కాంబోలో ఇది 12వ చిత్రం. దీప్శిఖ రోల్ అందరినీ ఆకట్టుకుంటుంది. బ్రిగిడా గొప్ప నటి. 'మార్గన్' చాలా గొప్పగా వచ్చింది. ఇదొక సూపర్ నేచురల్ థ్రిల్లర్. సీట్ ఎడ్జ్ ఇంటెన్స్ థ్రిల్లర్‌గా ఉంటుంది. జూన్ 27న రాబోతోన్న 'మార్గన్' మూవీని అందరూ చూడండి అని అన్నారు. లియో జాన్ పాల్ మాట్లాడుతూ, దర్శకుడిగా 'మార్గన్' నాకు మొదటి చిత్రం. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన విజయ్ ఆంటోని సర్, రామాంజనేయులు సర్‌కు థాంక్స్. ఇంత వరకు నేను ఎడిటర్‌గా ఎన్నో చిత్రాలను చేశాను.

# 'థగ్ లైఫ్' గొప్ప సినిమా

"థగ్ లైఫ్' చాలా గొప్ప సినిమా. ప్రేక్షకుల రుణం తీర్చుకోవడానికి తీసిన సినిమా. జూన్ 5న మీ అందరి రెస్పాన్స్ కోసం ఎదురుచూస్తున్నాను: గ్రాండ్ ప్రీరిలీజ్ ఈవెంట్ లో యూనివర్సల్ హీరో కమల్ హాసన్. ఈ సంవత్సరం భారత సినీప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమాల్లో "థగ్ లైఫ్' ఒకటి. కమల్ హాసన్ హీరోగా, లెజెండరీ దర్శకుడు మణిరత్నం దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ హైఓక్టేన్ గ్యాంగ్‌స్టర్ డ్రామా జూన్ 5న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. త్రిష,శింబు కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలై ప్రమోషనల్ కంటెంట్ నేషనల్ వైడ్‌గా సెన్సేషన క్రియేట్ చేసింది. హీరో నితిన్ ఫాదర్ ఎన్ సుధాకర్ రెడ్డి శ్రేష్ఠ్ మూవీస్ ద్వారా ఈ సినిమా తెలుగులో విడుదల కానుంది. గతంలో విక్రమ్, అమరన్ లాంటి బ్లాక్‌బస్టర్లు అందించిన ఈ సంస్థ ఇప్పుడు "థగ్ లైఫ్' భారీగా విడుదల చేయబోతోంది. ఈ రోజు మేకర్స్ వైజాగ్ లో గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు.

ప్రీరిలీజ్ ఈవెంట్‌లో యూనివర్సల్ హీరో కమల్ హాసన్ మాట్లాడుతూ,అందరికీ నమస్కారాలు వైజాగ్ ప్రజలు నన్ను ఎంతగానో దగ్గరకి తీసుకున్నారు. 21 ఏళ్ల వయసులో ఇక్కడికి వచ్చాను. అప్పటికి నా మొహం కూడా ఎవరికి తెలీదు. షూటింగ్ చాలా సాఫీగా జరిగింది. సినిమా రిలీజ్ అయిన తర్వాత ఎక్కడ కూడా నడవలేని ఫ్యాన్ బేస్‌ని 'మరో చరిత్ర' అనే చిత్రం ఇచ్చింది. తర్వాత ఏక్ తుజే కేలియే సినిమా చేసినప్పుడు కూడా తెలుగు ప్రేక్షకులు మన కుర్రాడు హిందీకి వెళ్లి కొట్టాడురా అని అభినందించారు. అలాంటి వైజాగ్లో సాగర సంగమం, ఏక్ తుజే కేలియే, శుభసంకల్పం సినిమాలు చేశాను. ఇది నాకు సొంత ఇల్లు లాంటిది. మంచి ఆర్ట్ ఎక్కడ కనిపించినా దానికి నేను సెల్యూట్ చేస్తాను. అలాగే నేర్చుకున్నాను. నేను కొన్ని బ్యాడ్ ఫిలిమ్స్ చేశాను. అయితే నాబ్యాడ్ ఫిలిమ్స్ మర్చిపోయి కేవలం మంచి సినిమాలనే గుర్తుపెట్టుకున్నా. అందుకుగాను మనస్ఫూర్తిగా మీకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. మంచి సినిమాలు మీకు అందించడం నా బాధ్యత. నేను 15 తెలుగు సినిమాలు చేస్తే అందులో 13 విజయవంతమైన చిత్రాలుగా నిలిచాయి. అది విజయాల్ని మీరే ఇచ్చారు. ఫ్లాప్స్ మాత్రమే నేను ఇచ్చాను. ఇది నిజం. ప్రేక్షకుల రుణం తీర్చుకోవడానికి "థగ్ లైఫ్' సినిమా మీకు అందిస్తున్నాను. ఒక కళాకారుడు చేసే పని ఇదే ఇది. చాలా గ్రేట్ ఫిలిం ఇది. శింబు బెస్ట్ పెర్ఫార్మన్స్ ఇచ్చారు. నెవర్ బిఫోర్ క్యారెక్టర్‌లో కనిపించారు. అభిరామి అద్భుతమైనటువంటి నటన కనబరిచారు. నాజర్‌తో నాది వెరీలాంగ్ జర్నీ. ఆయన లాంటి నటుడు దొరకడం చాలా కష్టం. త్రిష పెర్ఫార్మెన్స్‌ని చాలా ఎంజాయ్ చేస్తారు. చాలా గొప్ప సినిమా చేశామని మేము నమ్ముతున్నాం. జూన్ 5న మేము అనుకున్నది కరెక్టా లేదా అనేది మీరు సినిమా చూసి చెప్పాలి. ఈ సినిమాకి మీరు ఇచ్చే రియాక్షన్ కోసం ఎదురుచూస్తున్నాను. జూన్ 5న అందరం థియేటర్స్ లో కలుద్దాం అన్నారు.



హీరో శింబు మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. తెలుగు అభిమానులందరికీ ధన్యవాదాలు. జూన్ 5న ఈ సినిమా మీ ముందుకు వస్తుంది. తెలుగు ప్రేక్షకులు ఎప్పుడు కూడా మంచి సినిమాలు సపోర్ట్ చేస్తారు. ఈ సినిమా కూడా చాలా మంచి సినిమా. తప్పకుండా మీ అందరికి నచ్చుతుంది. జూన్ 5న మీరందరూ చూడాలని కోరుకుంటున్నాను. ఓజీలో ఒక పాట పాడాను. ఆ పాట త్వరలోనే రిలీజ్ కాబోతోంది. పవన్ కళ్యాణ్ కోసం ఎప్పటినుంచో ఒక పాట పాడాలని ఉండేది. అది ఓజీ తో తీరింది. పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు సినిమా కూడా త్వరలో రిలీజ్ కాబోతుంది.

# 'పరమపదసోపానం'

అర్జున్ అంబటి 'పరమపద సోపానం' నుండి 2వ లిరికల్ సాంగ్ 'బూమ్ బూమ్' విడుదల

'అర్ధనారి' 'తెప్ప సముద్రం' 'వెడ్డింగ్ డైరీస్' వంటి వైద్యమైన సినిమాల్లో హీరోగా నటించి అలరించిన అర్జున్ అంబటి. అటు తర్వాత 'బిగ్ బాస్' రియాలిటీ షో ఫ్యామిలీ ఆడియన్స్‌కి కూడా దగ్గరయ్యారు. అతను హీరోగా రూపొందిన లేటెస్ట్ మూవీ 'పరమపద సోపానం'. జెన్నిఫర్ ఇమ్మాన్యుయేల్ ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తుంది. 'ఎస్.ఎస్.మీడియా' సంస్థ పై గుడిమిట్ల సువర్ణలత సమర్పణలో గుడిమిట్ల శివ ప్రసాద్ నిర్మించారు.గుడిమిట్ల ఈశ్వర్ సహ నిర్మాతగా వ్యవహరించారు. స్టార్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ వద్ద అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేసిన నాగ శివ 'పరమపద సోపానం' చిత్రానికి కథ, మాటలు, స్క్రీన్ ప్లే, దర్శకత్వ బాధ్యతలు నిర్వహించారు. మాస్ మహారాజ్ రవితేజ 'ఈగల్' వంటి భారీ బడ్జెట్ సినిమాతో సంగీత దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న డేవ్ జాండ్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. ప్రపంచవ్యాప్తంగా జూలై 11న గ్రాండ్ గా విడుదల కాబోతోంది 'పరమపద సోపానం'. ఇటీవల ప్రమోషన్లను కూడా మొదలుపెట్టారు. ఇందులో భాగంగా విడుదల తేదీ పోస్టర్ ను అలాగే 'చిన్ని చిన్ని తప్పులేవో' అనే లిరికల్ సాంగ్ ను విడుదల చేశారు.ఈ రెండిటికీ కూడా ప్రేక్షకుల నుండి మంచి స్పందన లభించింది.

ముఖ్యంగా 'చిన్ని చిన్ని తప్పులేవో' పాట బాగా వైరల్ అయ్యి సినిమాపై అంచనాలు పెంచింది. ఇక ప్రమోషన్లలో భాగంగా 2వ లిరికల్ సాంగ్ ను కూడా విడుదల చేశారు చిత్ర యూనిట్ సభ్యులు. 'భూమ్ భూమ్' అంటూ సాగే ఈ పెప్పీ మాస్ నెంబర్‌ను కొద్దిసేపటి క్రితం యూట్యూబ్లో విడుదల చేశారు. స్టార్ సింగర్ గీతా మాధురి ఈ గీతాన్ని ఆలపించారు. ఆమె మాట్లాడుతూ, 'పరమపద సోపానం' లో 'భూమ్ భూమ్' అనే పాటని పాడాను.నాగ శివపూరి వద్ద చాలా సినిమాలకు అసోసియేట్‌గా వర్క్ చేశారు. ఇప్పుడు దర్శకుడిగా మారి మనముందుకు పరమపద సోపానం ని తీసుకొస్తున్నారు. 'భూమ్ భూమ్' పాటని చాలా ఎంజాయ్ చేస్తూ



పాడాను. ఇది మంచి స్వింగ్ ఉన్న పాట. కచ్చితంగా ఈ పాట అందరినీ అలరిస్తుంది. టీం అందరికీ థాంక్స్ అండ్ ఆల్ ది బెస్ట్" అంటూ చెప్పుకొచ్చారు. 'భూమ్ భూమ్' పాటని గీతా మాధురి ఎంతో ఉత్సాహంగా అందరినీ హుషారెత్తించే విధంగా పాడారు.

# అందాల రాణికి బ్లూ క్రౌన్



ప్రపంచ సుందరి పోటీలను ఏటా కోట్లాది మంది వీక్షిస్తారు. ప్రతిభావంతులైన వందలమంది అందాల రాణులు... తమ దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తారు. ఇందులోని ప్రతి దశకూ ప్రత్యేకత ఉన్నా... తుది విజేత ఎంపికకే అత్యంత ప్రాధాన్యత. అందులోనూ అందరినీ ఆకట్టుకునేది కిరీటమే. మరి దీని గురించిన ఆసక్తికరమైన విషయాలు మనమూ తెలుసుకుందామా!

ప్రపంచంలోని అత్యంత పురాతన, ప్రతిష్టాత్మకమైన అందాల పోటీల్లో మిస్ వరల్డ్ పాజెంట్ ఒకటి. దీన్ని 1951లో బ్రిటిష్ టెలివిజన్ హోస్ట్ ఎరిక్ మోర్లీ చిత్రం. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మొదటి నాలుగేళ్ల కిరీటధారణ ఏమీ జరగలేదు. 1955 నుంచి మాత్రమే ఈ సంప్రదాయం మొదలైంది.

**ధగధగలాడే బ్లూ క్రౌన్...** ప్రస్తుతం మిస్వరల్డ్ పోటీల్లో వినియోగిస్తున్న కిరీటాన్ని బ్లూ క్రౌంగా పిలుస్తున్నారు. దీనికి గొప్ప చరిత్రే ఉంది. 1970 వరకూ దీన్ని మిస్ యూకే కిరీటంగా వాడేవారట. మిస్వరల్డ్ పోటీలకోసం అంతకుముందు వాడిన జెస్టర్స్ కిరీటం దెబ్బతినడంతో 1972లో మిస్వరల్డ్ ఎంపికైన బెలిండా గ్రీన్ కి దీన్ని అలంకరించారు.. ఆ తర్వాత 'బ్యూటీ విత్ ఎ పర్పస్' ఇనిషియేటివ్‌లో భాగంగా క్వీన్ ఎలిజబెత్-2 మిస్ వరల్డ్ సంస్థకు ఈ క్రౌన్ బహుమతిగా అందించారు. ఆవిడకు ఆభరణాలు తయారు చేసే వ్యాపారి గారార్డ్స్ ఈ క్రౌన్ డిజైన్ చేశారు. అలా 1979 నుంచి స్వల్ప మార్పులతో మిస్ వరల్డ్ విజేతలకు కిరీటధారణ చేయడానికి దీన్ని వాడుతూ వచ్చారు. ప్రస్తుతం ఉపయోగిస్తున్న క్రౌన్‌ని జపాన్‌కి చెందిన మికిమోటో అనే సంస్థ 2017లో డిజైన్ చేసింది. ఈ క్రౌన్ విలువ సంగతేమోకానీ... దీన్ని 2 మిలియన్ అమెరికన్ డాలర్లకు మాత్రం బీమా చేశారట. ప్రత్యేకత ఇది.. అసలు దాన్ని తుదిపోటీల్లో జరిగే కిరీటధారణ వేడుకలో మాత్రమే వాడతారట. ఆ తర్వాత విజేత రెప్లికాతోనే ఇతర కార్యక్రమాలకు హాజరవుతారు. ఇది కూడా చాలా ఖరీదైనది. నీలి రంగు గ్లోడ్, దాని చుట్టూ వైట్ గోల్డ్ మెరిసిపోయే ఆరు తెల్లటి శాఖలు... వజ్రాలు, ముత్యాలు, నీలాలు, స్ఫటికం వంటి జాతి రత్నాల మేళవింపుతో దీన్ని తీర్చిదిద్దారు. ఇందులో ఏర్పాటుచేసిన ఆరు శాఖలూ ఆరు ఖండాలకు సూచికట.

**నీలం, తెలుపు రంగులు...** దేశాల మధ్య సమగ్రతను స్పష్టం చేసింది. అంతేకాదు. ఈ కిరీటాన్ని విజేత తలకు సరిపోయేలా, అవసరాన్ని బట్టి సర్దుబాటు చేసుకునేలా డిటాచబుల్ బేస్తో తయారు చేశారు. □

# గిరిజన నేత కళల పరిరక్షణకు..



**చదువుకి తగ్గ ఉద్యోగం చేస్తే.... మంచి జీతం వస్తుంది. కానీ, ఆత్మసంతృప్తి కావాలంటే... మనసుకి నచ్చింది చేయాలంటారామె. ఆ ప్రయత్నంలో గిరిజన తెగల సంప్రదాయ నేత కళల పరిరక్షణకు నడుం కట్టారు. వాటికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చిపెట్టారు.కళాకారులకు ప్రతిభకు తగ్గ ఉపాధి కల్పిస్తున్నారు. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ నుంచి ఫ్యాషన్‌గా మారిన రిచా మహేశ్వరి కథ ఇది.**

రిచా పుట్టిపెరిగింది ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో అయినా స్వరాష్ట్రం మాత్రం ఒడిశా, అందుకే ఈ ప్రాంతమంటే ఆమెకు ప్రత్యేకాభిమానం, ఇంజినీరింగ్ పూర్తయ్యాక సాఫ్ట్‌వేర్ రంగంలో స్థిరపడ్డారామె. పదిహేనేళ్ల పాటు వివిధ హోదాల్లో పనిచేసి మంచి జీతం అందుకున్నారు. అయినా ఆమెను అసంతృప్తి వెంటాడేది. ముఖ్యంగా తనకి బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోతున్నా యనీ, యాంత్రికంగా పనిచేయాల్సి వస్తోందనీ బాధపడేవారు. అందుకే, నచ్చిన పని ఏదైనా చేయాలనుకున్నారు. అది వెతుక్కోవడానికి మొదట ఉద్యోగమే మానేయాలనుకున్నారు రిచా. కానీ, తర్వాత మనసు మార్చుకుని ఏడాది పాటు లీవ్ పెట్టి ఒడిశాలోని గ్రామీణ ప్రాంతాలలో పర్యటించారు. అప్పుడే స్థానికంగా ప్రాచుర్యంలో ఉన్న ఎన్నో కళలు, నేతలు గురించి తెలిసింది. ముఖ్యంగా పిప్లీ ఆప్లిక్ వర్క్ నుపట్నాలోని ఖండువా ఇకత్ రిచాను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అదనంగా సంబల్పూర్, సోనేపూర్, బర్పల్లి... వంటి వాటితో పాటు సహజ రంగులతో అలంకరించే కోరాపుట్ కోటపాడ్ శాలువాలు ఇలా గిరిజన తెగల సంప్రదాయ నేత రకాలెన్నో ఉన్నాయని అర్థమైంది. వాటిల్లో కొన్ని ప్రచుర్యంలో ఉన్నా... వాటికి తగిన గుర్తింపు రావాల్సి న అవసరం ఉంది. అందుకే, వాటిని ఆధునిక ప్రపంచానికి పరిచయం చేయాలనుకు న్నారు. స్థానిక గిరిజన నేతల సంఘాల వారితో మాట్లాడారు. ఇందుకు వేదికగా 'బోయిటో' పేరుతో అలంకరణ స్టూడియో ఏర్పాటు చేశారు. కళింగ చరిత్రలో పత్తి వ్యాపారం, పట్టు సేకరణప్రధాన వాణిజ్యంగా ఉండటాన్ని గుర్తించారు. బోట్ ద్వారా ఇదంతా జరగడం, ఆ బోటునే బోయిటో అని పిలుస్తారని తెలిసి తన బ్రాండ్‌కి ఈ పేరే పెట్టారు. అంతేకాదు. ఈ అరుదైన చేనేత నైపుణ్యాలు భవిష్యత్తులో మరుగున పడిపోకుండా డాక్యుమెంటేషన్ కూడా చేస్తున్నారు రిచా.

**ఇబ్బందులెన్నో..** నిజానికి ఈ ప్రయాణం అంత సులువుగా జరగలేదు. ఈ పనులన్నీ ఆచరణలోకి రావడానికి రిచాకు ఆరునెలలకు పైగానే సమయం పట్టింది. 'నా ఆలోచనలిన చెప్పినప్పుడు వాళ్లంతా శ్రద్ధగా వినేవారు కానీ పెద్దగా స్పందించేవారు కాదు. మొదట ఈ పరిస్థితి నాకు



అర్థమయ్యేది కాదు. అలాగని వెనక్కి తిరిగి వెళ్లాను కోలేదు. తరచూ ఆ గిజనులతో మాట్లాడుతూ ఉండటం వల్ల క్రమంగా అనుబంధం పెరిగింది. నేనూ వారి సంస్కృతిని అర్థం చేసుకోగలగాను. అయినా సరే ఎప్పటికప్పుడు బోలెడు సవాళ్లు ఎదురయ్యేవి' అంటారామె. మొదట ఒక 'రింగా' నేయడానికి బోండా కమ్యూనిటీకి చెందిన నలుగురు ఒడియా మహిళలు ఒప్పుకొన్నారు అదే రిచా మొదటి విజయం. అది మొదలు క్రమంగా.. మరింత మంది ముందుకు వచ్చారు. ఇప్పుడు బొయిటో నుంచి చిన్న చిన్న మార్పులతో ట్రెంచ్‌కోట్లు, ప్యాంట్లు, కిమోనో జాకెట్లు.. వంటి అనేక ఉత్పత్తులను తీసుకువచ్చాం. క్రమంగా వారికి ఉపాధి దొరికింది. బోయిటో ఫస్ట్ కలెక్షన్.. 'ది బోయిటో బిగినింగ్స్' పేరుతో భువనేశ్వర్, ముంబయిలతో పాటు ఢిల్లీలోని బికనేర్ హౌస్, గోవాలోని వేల్సాంగ్ ఆర్ట్ అండ్ డిజైన్ గ్యాలరీలో ప్రదర్శించారు. గొప్ప ఆదరణ లభించింది. నేత కళల సంస్కృతిని భవిష్యత్తు తరాలకు అందించడమే లక్ష్యంగా సాగుతున్నా అంటారామె. □

# విహారానికి స్టైల్‌గా వేద్దాం ?



విహారనికి వెళ్లితే ఏ దుస్తులు తీసుకెళ్లాలి అన్నదే సమస్యగా కనిపిస్తుంది! అవును మరి... అనుకూలంగా ఉండాలి, స్టైలిష్‌గానూ కనిపించాలంటే దుస్తుల ఎంపిక కాస్త కష్టమే. అందుకే ఒక డ్రెస్ సూట్‌కేస్‌లోకి వెళితే రెండింటిని బయటికి తీస్తాం. ఈ కష్టాన్ని గమనించారు. కాబట్టే 'ట్రిప్ వేర్', 'వెకే వేర్' అంటూ బోలెడు డిజైన్లు తీసుకొచ్చారు. ఒక రెండో రకాలు కాదు... మ్యాక్సీ డ్రెస్‌లు, ఫ్రాక్‌లు, స్కర్ట్‌లు, ప్యాంట్ సూట్‌లు... ప్రయత్నించాలే కానీ ఎన్నో రకాలు. తేలికగా ఉండటమూ తప్పనిసరి. అందుకే వాళ్ల ఎంపిక కాటన్, రేయాన్, మల్‌మల్ రకాలే! సన్నని షోల్డర్ స్ట్రాప్ నుంచి ఫుల్ లెంత్ హ్యాండ్ అంతా ప్రత్యేకమే! బ్యాగ్, పర్స్ బాదరబందీలు వద్దు అనుకుంటే పాకెట్ రకాలైనా ఎంచుకోవచ్చు. నీటితో నిండిన బీచ్‌లైనా... పచ్చని మొక్కలతో కూడిన పర్వత ప్రాంతాలైనా.... చారిత్రక కట్టడాలున్న ప్రదేశాలైనా... ఏ చోటకైనా నప్పేలా ఉంటాయి. వాటిలో మీ స్టైల్‌కి సరిపోయేవేంటో ఎంచుకోవడమే మీ వంతు తీసుకెళ్లడానికి తేలికగా, శరీరానికి హాయిగా, ఫొటోలకు అనువుగా... స్టైల్‌ని హైలైట్ చేస్తూ భలేగున్నాయి కదూ! జీన్స్, టీ షర్టులను, పక్కన పెట్టి వెకే వేర్లకు ఓటేయండి. మరి!











# బచ్చలి పకోడి



**కావలసినవి పదార్థాలు :** తాజా బచ్చలి ఆకులు-20, శనగపిండి-కప్పు, బియ్యపిండి-చెంచా, కారం-చెంచా, వాముపొడి-అరచెంచా, ఉప్పు-పావుచెంచా, అల్లంముద్ద-అరచెంచా, కొత్తిమీర తరుగు-కాస్త, పచ్చిమిర్చి-2, నూనె-వేయించేందుకు సరిపడా.

**తయారీ :** బచ్చలి ఆకులు కడిగి నీళ్ల లేండా పక్కన ఉంచుకోవాలి. ఒక పాత్రలో శనగపిండి, బియ్యప్పిండి, కారం, ఉప్పు, వాము పొడి, అల్లం ముద్ద, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, కొత్తిమీర తరుగు వేసి తగినన్ని నీళ్లతో చిక్కగా కలియతిపాపలి. బాణలిలో నూనె కాగిన తర్వాత బచ్చలాకులను పిండిలో ముంచి తీసి వేయించుకోవాలి. □

## ఆరోగ్య భాగ్యం

# మిలియరీ టి.బి - 2



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

క్లినికల్‌గా వ్యాధి తీవ్రతను బట్టి రెండు రకాలు.

**అక్యూట్ రకం:** ఇది పిల్లల్లో, యుక్తవయస్కుల్లో, హెచ్ఐవి రోగుల్లో కన్పిస్తుంది. వీరిలో బరువు తగ్గడం, తలనొప్పి, అధికజ్వరం దగ్గు, ఆయాసం, లివర్,స్లీన్ వాపు, వంటి లక్షణాలు 1-2 వారాలుండి అరుదుగా వస్తాయి. వ్యాధిని గుర్తించేలోపు చికిత్స కందదు.

**సబ్ అక్యూట్ / క్రానిక్ :** కారణం లేకుండా నిదానంగా వ్యాధి లక్షణాలు ఒకటి లేదా ఎక్కువ అవయవాల్ని ప్రభావితం చేస్తుంది. రోగం వృద్ధి చెందడానికి చాలా నెలలు పడతాయి. మిలియరీ టి.బి. 5 సంవత్సరాల లోపు పిల్లలు, ముసలి వారిలో (65 సంవత్సరాలు పైబడ్డా), వ్యాధి నిరోధకశక్తి తక్కువగా ఉన్నవారిలో ఎక్కువగా కన్పిస్తుంది. పిల్లల్లో నియోనాటల్ టి.బి. కాంప్లికేషన్ వల్ల వస్తుంది.

**ఎ. రిస్క్ ఫ్యాక్టర్స్ :** స్మోకర్స్, ఆల్కహాలిక్స్, కనెక్టివ్ టిష్యూ డిస్ ఆర్డర్స్, ప్రెగ్నెన్సీ, సిలకోసిస్, కాన్పు తర్వాత, కేన్సర్స్, కార్టికోస్టీరాయిడ్స్, ఇమ్యూన్ సప్రెసివ్ డ్రగ్స్, సైటోటాక్సిక్ డ్రగ్స్ డయాబెటిస్, కిడ్నీ వ్యాధులు, కిడ్నీ ఫెయిల్యూర్ అవయవారినపడి, శస్త్రచికిత్స చేయించుకుననవారు, చైల్డ్ హుడ్ ఇన్ఫెక్షన్స్ వున్న వారిలో రిస్క్ ఎక్కువ.

**బి. కాంప్లికేషన్స్ :** ఫంగల్ ఇన్ఫెక్షన్స్ హిస్టియోసైటోసిస్ కేన్సర్ హెచ్ఐవి, అంటు వ్యాధులు, తట్టు, పాంక్రియోటిక్ వాపు చీము కారడం, టాల్క్ గ్రాన్యులోమాటోసిస్, లివర్ సిర్రోసిస్, అల్వియోలార్ మైక్రోలిథియాసిస్, మెంటల్ డిప్రెషన్ అక్యూట్ రెస్పిరేటరీ డిస్ట్రెస్ సిండ్రోమ్, లివర్ ఇన్‌ఫ్లమేషన్ లంగ్ ఫెయిల్యూర్, బ్రెయిన్ మెనింజైటిస్. కంటిలో దృష్టి లోపాలు, కొరాయిడల్ ట్యూబర్‌కిల్స్ ఏర్పడడం వుంటుంది. చర్మంపై గాయాలు ఎరుపు పసుపు గడ్డలేర్పడి పెళుసుగా ఉండి స్పర్శకు బాధకరంగా ఉంటాయి. వెన్నముకలో వాపు, గడ్డలు, కామెర్లు, కడుపునొప్పి, మలమూత్రాలు గోధుమ రంగులో రావడం, ఆడ్రినల్ లోపం వల్ల అలసట, వికారం, చర్మం చల్లబడడం ఉంటుంది. **వ్యాధి నిర్ధారణ :** రక్త పరీక్ష ల్యూకోపీనియా, రక్తహీనత, థ్రాంబో సైటోపీనియా, ఈఎస్ఆర్ పెరగడం వంటి మార్పులుంటాయి. లంబార్ పంక్చర్‌లో అధిక ప్రోటీన్‌స్థాయి తక్కువ గ్లూకోజ్‌స్థాయి, అధిక లాక్టిక్ ఆసిడ్, అధిక లింఫోసైట్స్ ఉన్నాయి. కంటిలోని రెటినా కోసం ఫండోస్కోపీ చేస్తారు. ఇవేగాక ట్రాన్స్ బ్రాంఖియల్ బయాప్సీ, బోన్‌మాకొ బమాప్సీ, లివర్ బయాప్సీ, లాప్రోస్కోపీ, రక్తపరీక్షలు, సిటిస్కాన్, ఎమ్మార్ఐ, టిబి టెస్ట్‌ల ద్వారా వ్యాధినిర్ధారణ చేయవచ్చు. **చికిత్స...** ఇది మెడికల్ ఎమర్జెన్సీ అనే చెప్పాలి. మెకానికల్ వెంటిలేషన్, శస్త్రచికిత్స అవసరమవుతుంది. ఆంటి రెట్రోవైరల్ థిరపీ, టి.బి. థిరపీ అవసరం ఆంటి బయాటిక్ థిరపీతో నిదానంగా నయం అవుతుంది. అయితే మందుల సైడ్ ఎఫెక్ట్స్ వల్ల కొందరిలో రాష్, లివర్ ఇన్‌ఫ్లమేషన్, దృష్టిలోపాలు, ముదురు గోధుమ రంగులో మూత్రం పోవడం వంటి లక్షణాలుంటే డాక్టర్ని సంప్రదించాలి. రోగి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించాలి.

**హోమియో చికిత్స..** శ్వాసావాయవల్లో రక్త ప్రసరణ తక్కువగా ఉండడం వల్ల ఊపిరి ఆరకపోవడం, దగ్గటం కష్టంగా ఉంటుంది. జ్వరం నీళ్ళ విరేచనాలు గజ్జల్లో మాంసగ్రంథులు వాచి గట్టిపడడం ఛాతీలో సరసరలు. విస్త్రాణతో ఉండేవారికి బేసిలినం మంచిమందు.

**ఆర్స్ అయోడేటం :** తరుచు దగ్గురావడం రాత్రి ఉదయం కఫం ఎక్కువగా రావడం, ఊపిరి సరిగా అందకపోవడం, తలనొప్పి క్షయ సంబంధమైన లింఫ్ గ్రంథుల వాపుకి, మిలియరీ టి.బికిది మంచి మందు.

**ఫాస్పరస్ :** సున్నితంగా ఉండే వారికి క్షయవ్యాధి వల్ల ఎముకలు, లివరు, కండ్లు, చర్మం వంటి అవయవాలు ఎఫెక్ట్ కావడం జ్వరం న్యూమోనియాతో, నరబార్ కైటిస్‌తో ఉండే వారికిది మంచి మందు.

**పైరోజిన్:** రక్త దోషంతో కూడిన జ్వరం తలనొప్పి, వికారం, వాంతులు, దుర్వాసన గల స్రావాలు. చర్మం నల్లబడి మార్పు కొని పోవడం, నిస్త్రాణ అధిక చెమటలుండే వారికిది మంచి మందు. ఇవేగాక కాల్కేరియా కార్బ్, సైలీషియా, కాలీకార్బ్ లైకోపోడియం, ఆసిడ్ నైట్రికమ్ వంటి మందుల్ని లక్షణాల్ని బట్టి వైద్య పర్యవేక్షణలో వాడుకోవాల్సి ఉంటుంది. □


# అవాంఛిత రోమాలు తొలగించాలంటే..

ఈ మధ్య అమ్మాయిల్లో పై పెదవి పైన, గడ్డం దగ్గర, సైడ్‌లాక్స్ దగ్గర అవాంఛిత రోమాలు రావడం ఎక్కువైంది. దీన్ని హిరునసటిజం అంటారు. ఇది ఉన్నవారిలో పురుషులకు ఎక్కడ వెంట్రుకలు వస్తాయో మహిళలకు కూడా అదే ప్రాంతంలో ఒత్తుగా వెంట్రుకలు వస్తుంటాయి. చాలామందిలో పిసిఓఎస్ కారణంగా ఈ సమస్య వస్తుంటుంది. ఇక మరికొంత మందికి ఎలాంటి హార్మోన్ల సమస్య లేకపోయినా పైపెదవి పైన, గడ్డం దగ్గర వెంట్రుకలు వస్తుంటాయి. ఇది వంశ పారంపర్యంగా వస్తుంటుంది. దీనిని హైపర్‌ట్రైకోసిస్ అంటారు. హిర్సుటిజం సమస్య ఉన్నప్పుడు దానికి గల కారణాన్ని తెలుసుకోవాలి. ఇందుకోసం కొన్ని పరీక్షలు చేయించుకోవాల్సి ఉంటుంది. ఏదైనా సమస్య ఉంటే మొదట అందుకు



తగిన చికిత్స తీసుకుని ఆ తర్వాత వెంట్రుకల పెరుగుదలను ఆపడానికి ప్రయత్నించవచ్చు. ఒకవేళ అప్పటికే వెంట్రుకలు ఒత్తుగా పెరిగి ఉంటే వాటిని తొలగించడానికి పర్మనెంట్ హెయిర్ లేజర్ రిడక్షన్ ట్రీట్‌మెంట్ చేస్తుంటారు. అయితే లేజర్ ట్రీట్‌మెంట్‌లోనూ పలు రకాలుంటాయి. ఇందులో ట్రిపుల్ వేవ్‌లెంట్ లేజర్‌ని ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. ఇది వివిధ దశల్లో ఉన్న హెయిర్ ఫాలికల్స్‌ని కంట్రోల్ చేస్తుంది. ఈ ట్రీట్‌మెంట్‌ని నెలకోసారి చేయించుకోవాల్సి ఉంటుంది. సాధారణంగా ఆరు నుంచి ఎనిమిది సెషన్లలో అవాంఛిత రోమాల సమస్య తగ్గిపోతుంది. అయితే పిసిఓఎస్, హార్మోన్ల అసమతుల్యత ఉన్నవారికి ఎక్కువ సెషన్లు తీసుకోవాల్సి వస్తుంది. అవాంఛిత రోమాలకు గల అసలు సమస్యను తెలుసుకుంటే సెషన్ల సంఖ్యను తగ్గించుకునే అవకాశం ఉంటుంది. కాబట్టి మీ సమస్యను గుర్తించి, ఆ తర్వాత సరైన సద్ధతిలో హెయిర్ లేజర్ చేయించుకుంటే మంచి ఫలితం ఉంటుంది. □

# శ్రీ వేంకటేశ్వరుని మహిమలు



కలియుగంలో న్యాయం ధర్మాలను, నీతి నిజాయితీలను పరిరక్షించే బాధ్యతను ఏడుకొండలవాడు తీసుకున్నాడు. ఎవరైనాసరే తిరుమల పవిత్రకు భంగం కలిగిస్తే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. ఇది చాలా విషయాలలో చాలా సార్లు రుజువైంది కూడా. భక్తశంకరుడై, కోరిన కోరికలు తీర్చే కలియుగ దైవమై భాసిల్లుతున్నాడు శ్రీనివాసుడు. భక్తులందరికీ వారివారి మనోసంకల్పానుసారంగా వరాలిచ్చి, వరాల దేవుడన్న బిరుదును గ్రహించాడు. వేంకటాద్రిపై వెలసిన శ్రీ వేంకటేశ్వరస్వామి అత్యంత ప్రభావం కలవారనే విషయం మనకందరికీ తెలిసిందే! వేంకటేశ్వరుడు యొక్క దివ్యమంగళ విగ్రహంలో కనిపించే తేజస్సు, ఆయన సన్నిధానంలో ఎంత సేపయినా అలాగే నిలిచిపోదామా అనే కోరికను కలిగిస్తుంది. కానీ, ఆయన దివ్యరూపాన్ని ఒక్క నిమిషానికి మించి చూడలేము. కారణం 'క్యూ' వరుసలో నిలబడే భక్తుల రద్దీయే! స్వామివారిని దర్శించి, అర్చించిన ప్రతివారి హృదయం అత్యంత ఆనందంతో నిండిపోతుంది. మొక్కుబడులు తీసుకోవడంలో ఆయనకు ప్రత్యేక ఆనందం ఉన్నట్టుంది. ఎన్ని జన్మలెత్తినా ఆయన రూపం నిత్యం మన మనస్సులో నిలబడి పోతుందంటే అతిశయోక్తికాదు. నిత్యకల్యాణం, పచ్చతోరణమై విలసిల్లే తిరుమల క్షేత్రాన్ని కలియుగ వైకుంఠం అంటారు. ఆయన మహిమలు అనంతం. నిత్యం స్వామివారికి జరిగే దీప దూప నైవేద్య అర్చన కార్యక్రమాన్ని, ఆయనకు జరుపబడే ఉత్సవాలను కోటానుకోట్ల భక్తులు చూసి తరిస్తున్నారు. □

ఆధ్యాత్మికం

# పసుపు కురులకీ !

**చర్మానికి ఉపయోగించే సహజ చికిత్సలేవైనా వాటిల్లో కాస్తంత పసుపుకి చోటివ్వాల్సిందే కదూ! ఇన్ఫెక్షన్లను దూరం చేసి, మోము నిగారించేలా చేస్తుందని నమ్మకం. మరి కురులకూ అంతకుమించి మేలు చేస్తుందని తెలుసా?**

**మాస్క్..** అరకప్పు పెరుగుకు అరస్పూను పసుపు, చెంచా తేనె కలిపి, మాడు నుంచి చివర్ల వరకూ పట్టించండి. అరగంటయ్యాక రసాయనాల్లేని షాంపూతో తలస్నానం చేస్తే సరి. ఈ మాస్క్ కురులను మృదువుగా ఉంచడమే కాదు మాడు ఆరోగ్యాన్నీ రక్షిస్తుంది.

**స్క్రబ్..** మృతకణాలను తొలగించుకోవడానికి ముఖానికి అడపాదడపా స్క్రబ్ చేస్తుంటాం కదా! మాడుకీ దీని అవసరం ఉంది. అక్కడ మృతకణాలు చేరి, కురుల ఎదుగుదలకు ఆటంకం కలిగిస్తాయి.కొన్ని సార్లు అలర్జీలకీ కారణమవుతాయి. వాటిని పోగొట్టాలంటే.. దీన్ని ప్రయత్నించండి. పావుకప్పు పెరుగుకు స్పూను చొప్పున ఓట్‌మీల్ పౌడర్, పసుపు, శనగపిండి కలపాలి. పది నిమిషాలు పక్కనపెట్టి, తలకు పట్టించాలి. ఆపై వృత్తాకారంలో అయిదు నిమిషాలు మృదువుగా రుద్ది పావుగంట వదిలేయాలి. ఆపై తలస్నానం చేస్తే సరి. ఈ స్క్రబ్ మాడుకు రక్తప్రసరణ బాగా జరిగేలా చూడటమే కాదు..దానిని ఆరోగ్యంగానూ ఉంచుతుంది. వారానికికోసారి ప్రయత్నిస్తే సరి.

**షాంపూ..** స్క్రబ్, మాస్క్‌లు వేసేంత సమయం లేదంటారా? అయితే షాంపూతో తలస్నానం చేశాక గోరువెచ్చని నీటిలో పసుపు మరోసారి తలను కడిగితే చాలు. ఇది మాడుకు తాజాదనం కలిగిస్తూనే చుండ్రు, స్కాల్ప్ యాక్నేలనూ దూరం చేస్తుంది. □



## ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో..

# పూజ, గుల్వీర్, నందినికి గోల్డ్ మెడల్స్



పూజ



అగసర నందిని



గుల్వీర్ సింగ్

### పారుల్‌కు రజతం

### 18 పతకాలతో రెండో స్థానంలో భారత్

**న్యూఢిల్లీ:** ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2025 భారత్ ఖాతలో మరో 3 స్వర్ణ పతకాలు జమ అయ్యాయి. దీంతో ఇప్పటి వరకూ భారత్ 18 పతకాలతో రెండో స్థానంలో ఉంది. దక్షి ణ కొరియాలోని గుమిలో శుక్రవారం జరిగిన ఈ ఛాంపియన్‌షిప్ నాల్గవరోజున పూజ, అగసర నందిని, గుల్వీర్ సింగ్‌లు స్వర్ణ పతకాలను దక్కిం చుకోగా, పారుల్‌చౌదరి రజతం సాధించింది. మహిళల హైజంప్‌లో భారత అథ్లెట్ పూజ స్వర్ణం సాధించింది. దీంతో ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో బంగారు పతకం సాధించిన రెండవ భారతీయ మహిళా హైజంపర్‌గా నిలిచింది. పూజా సీజన్‌లో అత్యుత్తమ 1.89 మీటర్లు ఎగిరి అద్భుతమైన విజయాన్ని సాధించింది. ఆమె ప్రయత్నం ఆమె సొంత అండర్20 జాతీయ రికార్డును కూడా బద్దలు కొట్టింది. ఆ తర్వాత 18 ఏళ్ల ఆమె సీనియర్ జాతీయ రికార్డును సమం చేయడానికి 1.92 మీటర్లు ప్రయత్నించింది కానీ తప్పిపోయింది. ప్రస్తుత రికార్డు 1.92 మీటర్లు సహానా కుమారి 2012లో నెలకొల్పింది.

పూజకు ముందు, ఆసియా ఛాంపియన్‌షిప్‌లలో హైజంప్‌లో స్వర్ణ పతకం గెలుచుకున్న బాబీ అలోసియస్ ఏకైక భారతీయ మహిళ. 2000 సంవత్సరంలో జరిగిన ఈ టోర్నీలో స్వర్ణం, 2002 లో రజతం సాధించింది. ఇక ఆసియాడ్ కాంస్య పతక విజేత నందిని అగసర సంచలనాత్మక ఫైనల్‌ల్యాప్ ప్రయత్నంతో హెప్టాథ్లాన్ స్వర్ణం గెలుచుకుంది. ఫైనల్ ఈవెంట్ అయిన 800 మీటర్ల కంటే ముందు చైనాకు చెందిన లియు జింగీ కంటే 54 పాయింట్ల వెనుకబడి ఉన్న స్వింగ్ భారత క్రీడాకారిణి 5941 పాయింట్ల వ్యక్తిగత అత్యుత్తమ స్కోరుతో టైటిల్‌ను కైవసం చేసుకో వడానికి తిరిగి దూసుకెళ్లింది. ఈ 800 మీటర్ల పరుగు పందెంలో నందిని 2:15.54 సమయంలో 885 పాయింట్లు సాధించగా, లియు 2:24.87 సమయంలో 759 పాయింట్లు సాధించి, తన ప్రతిభను నిరూపించుకుంది. ఇక గుల్వీర్ సింగ్ ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో తన రెండవ స్వర్ణ పతకాన్ని గెలుచుకున్నాడు, ఉత్కంఠభరిత మైన పురుషుల 5000 మీటర్ల ఫైనల్‌లో కొత్త మీట్ రికార్డును నెలకొల్పాడు.

జాతీయ రికార్డు హోల్డర్ 13:24.77 సమయంతో థాయిలాండ్‌కు చెందిన కీరన్ టుంటివేట్ (13:24.97) మరియు జపాన్‌కు చెందిన నాగియ మోరి (13:25.06)లను అధిగమించాడు. ఈ విజయం గుల్వీర్‌కు సంచలనాత్మక డబుల్ పత కాన్ని అందించింది, అతను అంతకుముందు 10,000 మీటర్లలో ప్రారంభ రోజున 28:38.63 సమయంతో స్వర్ణం సాధించాడు. అలాగే మహిళల 3000 మీటర్ల స్టీపుల్ చేజ్‌లో జాతీయ రికార్డును బద్దలు కొట్టే ప్రయత్నంలో పారుల్‌చౌదరి రజత పతకాన్ని కైవసం చేసుకుంది.



## సింగపూర్ ఓపెన్ టోర్నీలో.. సెమీఫైనల్స్‌కు

# సాత్విక్-చిరాగ్ జోడీ

### వరల్డ్ నంబర్ 1 మలేసియా జోడీ చిత్తు

**న్యూఢిల్లీ:** సింగపూర్ ఓపెన్ టోర్నమెంట్‌లో భారత అగ్రశ్రేణి పురుషుల డబుల్స్ జోడీ రాంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి సెమీఫైనల్స్‌కు చేరారు. సింగపూర్‌లో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో ప్రపంచ నంబర్ 1, మలేషియా ద్వయం గో స్జే ఫీ-నూర్ ఇజ్జుద్దీన్‌పై వరుస గేమ్‌ల విజయంతో సింగపూర్ ఓపెన్ సెమీఫైనల్‌కు దూసుకెళ్లి ఈ సీజన్‌లో తమ తొలి టైటిల్‌ను సాధించే లక్ష్యంతో ఉంది. ఈ మ్యాచ్ మొదటి నాలుగు పాయింట్లలో రెండు సర్వీస్ ఫాల్ట్‌లతో ప్రారంభమైంది. ఈ రెండు జట్లు ప్రారంభ అవకాశంలో కోణీయ రిటర్న్‌లను అమలు చేసేందుకు ప్రయత్నించడంతో పోటా పోటీగా పోరు సాగింది. ఫలితంగా, స్కోరు 1-1 నుండి 7-7కి సమానంగా కదిలింది, తర్వాత విరామ సమయానికి భారత జట్టు మూడు పాయింట్ల పెరుగుదలను పొందింది, సాత్విక్ సర్వ్‌ను మరియు మూడవ షాట్‌ను డిక్టేట్ చేశాడు. సాత్విక్ సర్వీస్ తప్పిదానికి పాల్పడే ముందు భారత జంట 15-11తో ఆధిక్యంలోకి వెళ్లేందుకు ఒత్తిడిని కొనసాగించింది. అయితే ప్రత్యర్థి జట్టులోని ఇజ్జుద్దీన్ జంప్ స్మాష్‌తో 13-15తో అంతరాన్ని తగ్గించాడు. సాత్విక్ చేసిన దారుణమైన ఫోర్‌హ్యాండ్ స్మాష్ భారత్‌ను 18-15తో ముందుకు తీసుకెళ్లింది. ఆ తర్వాత ఇజ్జుద్దీన్ ఒక వైడ్ కొట్టగా, అంతకుముందు లాంగ్ షాట్ పంపిన చిరాగ్ స్ట్రెయిట్ స్మాష్‌తో తనను తాను తిరిగి పొంది మూడు గేమ్ పాయింట్లు సాధించాడు. గోహ్ సర్వీస్ రిటర్న్‌ను నెట్‌లోకి త్రోచేయడం ద్వారా ఇండియన్స్‌కు తొలి గేమ్ మరియు తొలి ఆధిక్యం లభించింది. ఇక రెండవ గేమ్ ప్రారంభంలో చిరాగ్ కొన్ని తప్పిదాలు చేశాడు, కానీ భారత ఆటగాళ్లు హైస్పీడ్ ఎక్స్ఛేంజ్‌లలో వేగం కొనసాగించడంలో బాగా రాణించడంతో స్కోరు 6-6తో ఉంది. ఆ తర్వాత సాత్విక్-చిరాగ్ వరుసగా నాలుగు పాయింట్లు సాధించి, ప్రత్యర్థి ప్రయత్నాలకు అడ్డుకట్ట వేశారు. చిరాగ్ చేసిన బాడీ స్ట్రో ఇజ్జుద్దీన్ బలహీనంగా నెట్‌లోకి రిటర్న్ చేయడంతో, విరామ సమయానికి భారత్ నాలుగు పాయింట్ల ఆధిక్యంలో నిలిచింది. విరామం తర్వాత నెట్ వద్ద పదునైన బ్యాక్‌హ్యాండ్ భారత జట్టును 15-9కి తీసుకెళ్లింది. ఆ తర్వాత సాత్విక్ ఉరుములతో కూడిన స్మాష్‌తో స్కోరును 16-10కి పెంచాడు. భారత జట్టు కొన్ని అనవసర తప్పిదాలు చేసినప్పటికీ, సాత్విక్ మరోసారి పునరాగమనం చేసి ఐదు మ్యాచ్ పాయింట్లు సాధించాడు. ప్రత్యర్థుల మరో తప్పిదం తర్వాత సాత్విక్, చిరాగ్ ద్వయం విజయాన్ని ఖాయం చేసుకుంది.

## హాకీ ఆసియా కప్‌లో..

# పాకిస్థాన్‌కు గుడ్ బై!

### భారత్, పాక్ మధ్య నో మ్యాచ్

**న్యూఢిల్లీ:** ఉద్రిక్తతల కారణంగా ఈ ఏడాది భారత్‌లో జరిగే ఆసియా కప్ హాకీ టోర్నమెంట్‌లో పాకిస్థాన్ పాల్గొనడంపై తీవ్ర సందేహం నెలకొంది. పఠాన్‌కోట్ వైమానిక స్థావరంపై ఉగ్రవాద దాడి జరిగిన కొన్ని నెలల తర్వాత జరిగిన 2016 జూనియర్ ప్రపంచ కప్‌లో పాకిస్తాన్ హాకీ జట్టు చివరిసారిగా భారతదేశంలో బహుళ దేశాల ఈవెంట్‌లో పాల్గొనలేదు. ఆ ఈవెంట్‌లో పాకిస్తాన్ జట్టు స్థానంలో మలేషియా వచ్చింది. మళ్లీ ఇటీవల భారత్, పాక్ మధ్య కాల్పులు జరిగి, ఉద్రిక్త వాతావరణం నేపథ్యంలో ఆసియా హాకీ కప్ టోర్నమెంట్ జరగనుంది. ఈ ఆసియా కప్ ఆగస్టు 27 నుండి సెప్టెంబర్ 7 వరకు బీహార్‌లోని రాజ్‌గిర్‌లో జరుగుతుంది. ఆతిథ్య భారతదేశం, పాకిస్తాన్, జపాన్, కొరియా, చైనా, మలేషియా, ఒమన్ మరియు చైనీస్ తైపీదేశాలు వచ్చేఏడాది నెదర్లాండ్స్ మరియు బెల్జియంలో జరగనున్న ప్రపంచ కప్‌కు అర్హత టోర్నమెంట్ అయిన ఈ 12వ ఎడిషన్ కాంటినెంటల్ షోపీస్‌లో పాల్గొననున్నాయి. భారత్ సరిహద్దు ప్రాంతంలో ఉద్రిక్తతల నేపథ్యంలో పాకిస్తాన్ భారతదేశానికి వచ్చేందుకు అనుమతి లభించకపోతే, టోర్నమెంట్‌ను ఏడుజట్లతోకూడిన వ్యవహారంగా చేయాలా లేదా ఖాళీగా ఉన్న స్థానాన్ని భర్తీ చేయడానికి కొత్త జట్టును తీసుకు రావాలా అనేది ఇంకా ఎటూ తేలని పరిస్థితి నెలకొంది.

# నార్వే చెస్ ఓపెన్ టోర్నీ ఛాంపియన్ గుకేష్



**న్యూఢిల్లీ:** ప్రపంచ ఛాంపియన్, భారత్ గ్రాండ్ మాస్టర్ డి గుకేష్ నార్వే చెస్ ఓపెన్‌లో ఛాంపియన్‌గా నిలిచాడు. అమెరికన్ గ్రాండ్ మాస్టర్ ఫాబియానో కరువానాతో జరిగిన ఉత్కంఠభరితమైన ఆర్మగెడాన్ టైబ్రేక్‌లో గుకేష్ విజేతగా నిలిచాడు, కానీ మరో భారత్ గ్రాండ్ మాస్టర్ అర్జున్ ఎరిగైసి మాగ్నస్ కార్ల్‌సెన్ చేతిలో ఓటమిపాల య్యాడు. శుక్రవారం జరిగిన తన భారత ప్రత్యర్థి గుకేష్‌తో జరిగిన రౌండ్ 4 గేమ్‌లో ప్రపంచ 3వ నంబర్ కరువానా చాలా వరకు పావు ఆధిక్యాన్ని పొందాడు, అయితే గుకేష్ అద్భుతమైన రక్షణ నైపుణ్యాల కారణంగా ఫాబియానో నాలుగు గంటలకు పైగా ఉత్కంఠభరితమైన పోరులో దానిని గణనీయమైన ఆధిక్యంగా మార్చుకోలేకపోయాడు. గుకేష్ తెల్లటి పావులతో ఆడుతూ, ఆర్మగెడాన్‌లో మూడు నిమిషాల భారీ ఆధిక్యాన్ని సాధించాడు. క్లాసికల్ స్లగ్‌ఫెస్ట్ సమయంలో క్లిష్ట పరిస్థితి నుండి బయటపడిన తర్వాత, భారత ఆటగాడు కరువానాను అధిగమించి ఆట నుండి 1.5 పాయింట్లు తీసుకున్నాడు. ఈ డబుల్ రౌండ్ రాబిన్ ఫార్మాట్ టోర్నమెంట్‌లో క్లాసికల్ ఫార్మాట్‌లో గెలిస్తే ఆటగాళ్లకు మూడు పాయింట్లు లభిస్తాయి, డ్రా అయితే ఒక్కొక్కరికి ఒక పాయింట్ లభిస్తుంది. అయితే, ప్రతిష్టంభనను ఛేదించడానికి ఆటగాళ్ళు వెంటనే ఆర్మగెడాన్ టైబ్రేక్ ఆడాల్సి వచ్చింది. చివరకు గుకేష్ గెలుపొంది ఛాంపియన్‌గా నిలిచాడు.

ప్రపంచ 2వ నంబర్ ఆటగాడు నకమురాపై మూడో రౌండ్‌లో అద్భుతమైన క్లాసికల్ విజయం తర్వాత కరువానాపై తాజాగా జరిగిన ఉత్కంఠభరితమైన విజయం తర్వాత గుకేష్, ఐదుసార్లు ప్రపంచ ఛాంపియన్ కార్ల్‌సెన్ నేతృత్వంలోని ఆరుగురు ఆటగాళ్ల ఫీల్డ్‌లో 4.5 పాయింట్లతో ఉన్నాడు. కాగా ప్రపంచ నంబర్ 1 కార్ల్‌సెన్ భారత నంబర్ 2 ఎరిగైసితో జరిగిన ఎండ్ గేమ్‌లో తన వ్యూహాత్మక ఆధిపత్యాన్ని ప్రదర్శించాడు. అతను నల్లటి పావులతో ఆడి మూడు పూర్తి పాయింట్లు సాధించాడు. రౌండ్ 3లో కరువానా చేతిలో ఓడిపోయిన తర్వాత రెండు రోజుల్లో 4వ రౌండ్‌లో ఎరిగైసికి ఇది రెండో ఎదురుదెబ్బ.

# సెంచరీ లేకుండా 400 రన్స్

### 238 పరుగుల తేడాతో వెస్టిండీస్ ఓటమి

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ వన్డేలో ఇంగ్లండ్‌జట్టు చరిత్రసృష్టించింది. బర్మింగ్‌హామ్ వేదికగా విండీస్‌తో తొలి మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై ఇంగ్లాండ్ 238 పరుగులు తేడాతో భారీ విజయం నమోదు చేసింది. అయితే ఒక్క ప్లేయర్‌కూడా సెంచరీ చేయకుండా ఇంగ్లండ్ 400 పరుగులుచేసిన తొలి జట్టుగా రికార్డు కెక్కింది. మూడు వన్డేలసిరీస్‌లో సొంతగడ్డపై వెస్టిండీస్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఈ ఫీట్ సాధించింది. బర్మింగ్‌హామ్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లకు 400 పరుగులు చేసింది. బెన్ డక్కెట్(60), జోరూట్(57), హ్యారీ బ్రూక్(58), జాకోబ్ బెతెల్(82) హాఫ్ సెంచరీలతో రాణించగా, జేమీ స్మిత్(37), విల్ జాక్స్(39) విలువైన పరుగులు చేశారు. వన్డే క్రికెట్ చరిత్రఈ మ్యాచ్‌తో ఇంగ్లండ్ రెండు రికార్డ్‌లను తమ పేరిట లిఖించుకుంది. కాగా 401 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో దిగిన విండీస్ తేలిపోయింది. ఇంగ్లాండ్ బౌలర్ల దెబ్బకు 26.2 ఓవర్లలోనే 162 పరుగులు ఆలౌటైంది.

# సెన్సెక్స్, నిఫ్టీలకు స్వల్ప నష్టాలే!



### వారాంతంలో ఈక్విటీల్లో అనిశ్చితి


**ముంబయి, మే 30:** ఈక్విటీ బెంచ్‌మార్క్ సూచీలు వారాంతంలో దిగువన ముగిసాయి. వారం మొత్తం అప్రమత్తపు సూచీలు, ఏకీకృత జాగ్రత్తలతోనే నడిచాయి. ఇన్వెస్టర్లు ఎక్కువగా మార్చి త్రైమాసిక ఫలితాలపై ఫోకస్ పెంచారు. అలాగే నాలుగోత్రైమాసికం జిడిపి గణాంకాలపైనా దృష్టిసారించడంతో ఆచితూచి కొనుగోళ్లు జరిపారు. వీటికితోడు ప్రపంచ వాణిజ్యం, స్టాక్ సూచీల్లోని అనిశ్చితి కూడా కొంత తోడయింది. వీటిలో ప్రధానంగా అమెరికా సుంకాలు కూడా ఉన్నాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 81,451.01 పాయింట్లవద్దముగిసింది. 182.01 పాయింట్లు దిగజారింది. ఒకదశలో 81,698.21నుంచి 81,286.45 మధ్యలోనే ఊగిసలాడింది. అదేవిధంగా ఎన్ఎస్ఇ నిఫ్టీ కూడా 24,750.70 పాయింట్లవద్ద ముగిసింది. 82.90 పాయింట్లవద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో కొంతమేర 24,863.95 పాయింట్లనుంచి 24,717.40 పాయింట్లమధకూడా ట్రేడింగ్ జరిగింది. ప్రత్యేకించి వారాంతంలో కీలక రంగాల్లో సూచీలు కొంతమేర నష్టాల్లోనే ముగిసాయి నిఫ్టీ ఐటిసూచీ 1.12, మెటల్ 1.07, ఆటో 0.98 శాతం చొప్పున నష్టాలు చవిచూసాయి. ప్రపంచ మార్కెట్ల ధోరణులు, ఎగుమతి ఆధారిత రాబడులే ఇందుకు మూలం అని తేలింది. నిఫ్టీ పిఎస్‌యు బ్యాంకు సూచీ భారీగాపెరిగింది. 2.88 శాతంపెరిగి మహారాష్ట్ర బ్యాంకు యుకో బ్యాంకులు రెండూకూడా స్థిరాస్తిప్రమాణాలు మెరుగు పడటంతో కొంతమేర పెరిగాయి. నిఫ్టీ మీడియా సూచలో ఎంపికచేసిన కౌంటర్లు మెరుగయ్యాయి. ఆర్థికసేవలరంగం స్వల్పంగా లాభపడింది నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీ, స్మాల్‌క్యాప్ 100 సూచీలు 0.06 శాతం చొప్పున క్షీణించాయి. నిఫ్టీలో ఎటర్నల్ 4.98, ఎస్‌బిఐ 1.80, హెచ్‌డిఎఫ్‌సి 0.94శాతం, ఎల్అండ్‌టి 0.58, డాక్టర్ రెడ్డీస్ 0.22శాతం పెరిగాయి. ఇక నష్టాల్లో బజాజ్ ఆటో 3.10, హిందాల్కో 2.27, శ్రీరామ్‌ఫైనాన్స్ 1.90, హెచ్‌సిఎల్ టెక్ 1.81, టెక్ మహీంద్ర 1.69శాతం క్షీణించాయి. మొత్తంగా చూస్తే ఎన్ఎస్ఇ ప్రతికూలంగానేఉంది. నిఫ్టీలో 1581 స్టాక్స్ క్షీణిం చాయి. 1299 స్టాక్స్ లాభపడితే 75 స్టాక్స్ స్థిరంగా ట్రేడ్ అయ్యాయి. మొత్తం ఎన్ఎస్ఇ జాబితా అయిన కంపెనీల మార్కెట్ టర్నోవర్ మొత్తం 5.18 లక్షలకోట్లుగా నిలిచింది.

### ముత్తూట్‌కు కలిసొచ్చిన ఆర్బీఐ ఆదేశాలు!

**ముంబయి, మే 30:** ముత్తూట్ ఫైనాన్స్ షేర్లు సుమారు ఏడుశాతానికిపైగా పెరిగాయి. ఆర్థిక మంత్రిత్వశాఖ ఆర్‌బిఐకి జారీచేసిన సూచనలే ఇందుకు కీలకం అని తేలింది. రిటైల్ రుణాల రంగంలో బంగారం తాకట్టు రుణాల నిబంధనలు సడలించింది. ఆర్థికసేవల విభాగం రెండులక్షలకు లోబడి రుణాలు తీసుకునేవారిని మినహాయించాలని సూచించింది. ముత్తూట్ ఫైనాన్స్ లోన్‌బుక్‌లో 63శాతం మూడులక్షలలోపు రుణాలే ఉంటాయి. 2026 జనవరినుంచి ఈ నిబంధనలు అమలుచేయాలని ఆర్‌బిఐ ఆదేశించింది. ముసాయిదా రూల్స్‌లో ఆర్బీఐ తాకట్టు రుణాలిచ్చే బ్యాంకర్లు రుణవిలువ, తాకట్టు విలువ నిష్పత్తి 75శాతానికి మించి ఉండకూడదని నిర్దేశించింది. మొత్తం రుణకాలపరిమితికి వర్తిస్తుంది. బ్యాంకర్లు బంగారం తాకట్టురుణాల్లోకూడా అమలుచేయాలని ఆర్బీఐ ఆదేశించింది. దీనితో ముత్తూట్ ఫైనాన్స్ షేర్లు 6.9శాతంపెరిగి 2207.70కి చేరాయి. అయితే ఎన్ఎస్ఇ నిఫ్టీలోమాత్రం స్వల్పంగా క్షీణించాయి. గడచిన 12నెలల్లో ఈకంపెనీ షేర్లు 31.51 శాతంపెరిగాయి. వార్షిక పద్ధతిలోచూస్తే 3.05శాతంపెరిగాయి. మొత్తం ట్రేడ్ అయినషేర్లు 30రోజుల సగటుతో చూస్తే 4.5 రెట్లు పెరిగాయి. సూచీ సగటు వెయిటేజి 54.87గా నిలిచింది. మొత్తం 25 మంది స్టాక్ ఎనలిస్టుల్లో 15 మంది కొనుగోలుచేయవచ్చని, ఆరుగురు నిలిపి ఉంచుకోవచ్చని, నలుగురు మాత్రం ఉన్నస్టాక్ అమ్ముకోవచ్చని సూచించారు.

# జూన్ నుంచి మారుతున్న కొత్తరూల్స్!

**ముంబయి,మే 30:** ఆర్థికసంవత్సరంలో ఐదునెలలు గడిచేసరికి కేంద్ర ప్రభుత్వం అమలుచేయతలపెట్టిన కొన్ని నిబంధనలు, సవరణలు జూన్ నెలలో అమలుకు వస్తున్నాయి. వీటిలో ప్రధానంగా ఆర్థికరంగానికి సంబంధించి,స్టాక్, ఈక్విటీ,ఫండ్స్‌కు సంబంధించిన వాటితోపాటు ఐటి రిటర్నులు, జిఎస్టీరిటర్నులు వంటివికూడా ఉంటాయి. వీటితోపాటే పిఎఫ్, ఎఫ్‌డి వడ్డీరేట్లు, క్రెడిట్‌కార్డు వాడకాలపై ఛార్జీల సవరణలు ఉన్నాయి. ఇపిఎఫ్ఓ వ్యవస్థను అప్‌గ్రేడ్‌చేస్తూ ఇపిఎఫ్ఓ 3.0పేరుతో కొత్తవెర్షన్‌ను తీసుకువస్తోంది. దీనితో మీ పిఎఫ్‌ఖాతానుంచి సొమ్ములు తీసుకోవడం మరింత సులువవుతుంది. కెవైసి అప్‌డేట్స్‌కోసం ఎక్కువ వేచి ఉండకుండా సరళీకృతంచేసింది. కొత్త సిస్టం క్లెయింలు వేగంగా ప్రాసెస్‌చేస్తుంది. ఎటిఎం కార్డుతరహాలో ఒకప్రత్యేక కార్డు కూడా ఉంటుంది. దీనితో పిఎఫ్‌సొమ్ము సులువుగా విత్‌డ్రాచేసుకోవచ్చు. ఇక ఫండ్స్‌లో కూడా కొత్త మార్పులు వస్తు న్నాయి. కటాఫ్ సమయాల్లో మార్పులుచేసింది. ఫండ్స్‌లో పెట్టుబడులు, లేదా విత్‌డ్రాకు గడువులు విధించింది. ఇకపై ఆఫ్‌లైన్ లావాదేవీలకు కటాఫ్ మధ్యాహ్నం 3 గంటలు కాగా ఆన్‌లైన్ లావాదేవీలకు సాయంత్రం ఏడుగంటలు. ఈమార్పులు ఫండ్ కంపె నీలు మీ సొమ్మును మరింత సమర్థంగా నిర్వహిం చేందుకు వీలువుతుంది. అలాగే క్రెడిట్ కార్డు నిబంధ నల్లో మార్పులుకూడావచ్చాయి కోటక్ బ్యాంకు క్రెడిట్‌కార్డు నిబంధనలు జూన్ ఒకటినుంచి మారు స్తోంది. ప్రామాణిక సూచనలు విఫలం అయినా డైనమిక్ కరెన్సీ మార్పిడిచేసినా కొత్తఛార్జీలు వర్తిస్తాయి. అలాగే యాక్సిస్ బ్యాంకు రివార్డులు, క్రెడిట్‌కార్డులో కొన్ని మార్పులుచేసింది. ఇవి జూన్ 20నుంచి అమలుకు వస్తాయి. ఎఫ్‌డీ రేట్లుకూడా మారుతున్నాయి.





# మార్కెట్లకు పది కంపెనీల ఐపిఒలు!

## వాణిజ్యం





**ముంబయి, మే 30:** దలాల్‌స్ట్రీట్‌కు వచ్చే వారం పది కంపెనీలు ఐపిఒకు వస్తున్నాయి. వీటిలో నాలుగు మెయిన్ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌మీద ఆరు చిన్నమధ్యతరహా సెగ్మెంట్‌లోను ఐపిఒలకు వస్తున్నాయి. అదనంగా మరో ఎస్ఎంఇ కంపెనీ కొనుగోళ్లకు ఆఫర్ ఇచ్చింది. బెంగళూరు కేంద్రంగా ఉన్న లీలాహోటల్స్, ఏగీస్ వోపాక్ టెర్మినల్స్, ప్రోస్టార్మ్ ఇన్ఫో సిస్టమ్స్, స్కోడా ట్యూబ్స్ వంటి కంపెనీలు జూన్2న ఎక్స్ఛేంజిలకు వస్తున్నాయి. ప్రోస్టార్మ్ ఇన్ఫో జూన్3వ తేదీ లిస్ట్ అవుతోంది. స్కోడా ట్యూబ్స్ షేర్లు కూడా జూన్2వ తేదీనే ఖరారవుతాయి. వీటిని కూడా ఎక్స్ఛేంజల్లో నాల్గవతేదీ లిస్ట్‌చేస్తారు. ఎన్ఎస్ఇ డేటా ప్రకారం స్కాన్ బెంగళూరు, ఏగీస్ వోపాక్ టెర్మినల్స్ ప్రోస్టార్మ్ ఇన్ఫో వంటివి 4.5 రెట్లు ప్రస్తుత కొనుగోళ్లుపెరిగాయి. ఏగీస్ 2.09 రెట్లు, ప్రోస్టార్మ్ కంపెనీ 9.2రెండురెట్లు కొనుగోళ్లుపెరిగాయి. ఎస్ఎంఇ ప్లాట్‌ఫామ్స్ వచ్చేవారం కూడా చురుకుగా కొనసాగే అవకాశం ఉంది. బ్లూ వాటర్ లాజిస్టిక్స్, నికితా పేపర్స్, ఆస్టోనియా ల్యాబ్స్, ఎన్ఆర్‌వందన టెక్స్ ఇండస్ట్రీస్, నప్ప్యాన్ పెట్రో కెమికల్స్, 3బి ఫిలిమ్స్ వంటివి ఈ ప్లాట్‌ఫామ్‌పైకి వస్తున్నాయి. వీటికి అదనంగా గంగా బాత్ ఫిట్టింగ్స్ పబ్లిక్ ఇష్యూ కూడా నాల్గవ తేదీనే ఉంది. 4-6 తేదీల్లో వీటి కొనుగోళ్లకు ఛాన్స్ ఇచ్చింది. 3బి ఫిలిమ్స్ షేర్ల కేటాయింపు కూడా జూన్2 లోపు ఖరారుచేస్తారు. గంగా బాత్ ఐపిఒ ఫిట్టింగ్స్ నాలుగో తేదీ ప్రారంభం అయి జూన్6న ముగుస్తుంది. కంపెనీ ఇష్యూద్వారా 32.65 కోట్లు నిధులు సమీకరించాలని లక్ష్యంపెట్టుకుంది. 6.67 మిలియన్ ఈక్విటీ షేర్లను జారీచేసింది. షేరుధర రూ.46 నుంచి 49వరకూ ఉంటుందని అంచనా.



# రెపోరేట్ల సవరణపై ఆర్బీఐ ఫోకస్!

### జూన్ 2 సమావేశంలో ఉంటుందన్న అంచనాలు

**ముంబయి,మే 30:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్య విధాన కమిటీ (ఎంపిసి) రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు (బిపిఎస్) తగ్గించే అవకాశం ఉందని ఆర్థికవే త్తలు, బ్యాంక్ ట్రెజరీ హెడ్‌ల పోల్ అంచనా వేసింది.జూన్ 6న జరగనున్న సమీక్షలో ఈనిర్ణయం ప్రకటించవచ్చన్న అంచనాలున్నాయి. ఇందుకు ఆర్‌బిఐ ఎంపిసి జూన్ 4న సమావేశమై జూన్ 6న నిర్ణయాన్ని ప్రకటిస్తుంది. వరుసగా మూడో నెలలో కూడా కన్స్యూమర్ ప్రయిస్ ఇండెక్స్(సిపిఐ) తగ్గడం (ఆర్‌బిఐ మధ్యకాలిక లక్ష్యం 4 శాతం కంటే తక్కువగా ఉంది) బెంచ్‌మార్క్ రేట్లను మరింత తగ్గించడానికి అవకాశమిచ్చిందని నిపుణులు పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్ర బ్యాంక్ ఆర్థిక వృద్ధిపై మరింత దృష్టి సారించిందని తెలిపారు. ఒకవేళ జూన్ ఎంపీసీలో ఆర్‌బిఐ కీలక రేట్లను తగ్గిస్తే వృద్ధికి మరింత మద్దతు ఇచ్చే ప్రయత్నంలో, ఫిబ్రవరి ఇంకా ఏప్రిల్ తర్వాత ఎంపిసి వరుసగా మూడవసారి రేటు తగ్గింపును చేపట్టినట్లవుతుంది. ప్రస్తుతం రిజర్వ్ బ్యాంక్ ఆర్థిక వృద్ధిపై ఫోకస్ పెంచినట్లు తెలుస్తోంది. ఏప్రిల్‌లో ఆర్‌బిఐ వైఖరిని తటస్థనుండి అకమోడేట్‌కి మార్చుకుంది. దీని అర్థం ఆర్థిక వృద్ధిని పెంచడానికి, ద్రవ్య సరఫరా విస్తరించడానికి కేంద్ర బ్యాంక్ సిద్ధంగా ఉంది. ఈ విధానంలో వడ్డీ రేట్లనుతగ్గించి, రేట్ల పెంపును తోసిపుచ్చు తుంది. ద్రవ్యోల్బణం ఆందోళన లేనప్పుడు వృద్ధికి మద్దతు అవసరమైనప్పుడు ఈ విధానాన్ని అవలంబిస్తారు. ఆర్‌బిఐ కేంద్రానికి జమచేసిన రూ.2.69 లక్షల కోట్ల భారీ డివిడెండ్ ఆర్థిక పరిస్థితిని సులభతరం చేస్తుందని, ఈ ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యలోటు లక్ష్యాన్ని 4.4 శాతంగా ఉంచడంలో ప్రభుత్వానికి సహాయపడుతుందని ఆర్థికవేత్తలు పేర్కొన్నారు. రేటు కోతలు వేగంగా విస్తరించడానికి ట్రెజరీ హెడ్‌లు ఆర్‌బిఐ నుండి మరిన్ని లిక్విడిటీ ఇంజెక్షన్లను ఆశిస్తున్నారు. ట్రంప్ విధించిన సుంకాలు భారత ఆర్థిక వ్యవస్థపై ద్రవ్యోల్బణాన్ని తగ్గించే ప్రభావం చూపుతాయని ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఇటీవల అన్నారు. ఆహార ద్రవ్యోల్బణం, ప్రధాన ద్రవ్యోల్బణం ఆర్‌బిఐ లక్ష్యం కంటే తక్కువగా ఉండటంతో జూన్ పాలసీలో ద్రవ్యోల్బణ అంచనాలను సవరించవచ్చని కొంతమంది నిపుణులు భావిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చితుల నేపథ్యంలో ఆర్‌బిఐ వృద్ధి రేటు అంచనాలను మార్చుకునే అవకాశం లేదని చాలా మంది ఆర్థికవేత్తలు భావిస్తున్నారు.





# పతంజలిపై 'కార్పొరేట్' వ్యవహారాల దర్యాప్తు

**న్యూఢిల్లీ, మే 30:** కార్పొరేట్ నిబంధనలు ఉల్లంఘించిందని, కొన్ని లావాదేవీలు అనుమానంగా మారడం, నిధుల బదలాయింపు చట్టా లకు అనుగుణంగా లేకపోవడం వంటి అంశాలపై కేంద్రం సీరియస్ అయింది. కార్పొరేట్‌వ్యవహారాలశాఖ ఇందుకు సంబంధించి సంస్థకు నోటీసు జారీచేసింది. అలాగే నిధుల బదలాయింపు అంశాలపై దర్యాప్తునుచేపట్టింది. యోగా గురు రామ్‌దేవ్ కంపెనీ లావాదేవీలు బోగస్‌గా ఉన్నట్లు అనుమానిస్తోంది. కొన్ని స్పష్టమైన గణాంకాలు వెల్లడించడంలేదని దర్యాప్తు ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నందున కంపెనీ వివరణ కోరింది. ఇందుకు పతంజలికి రెండునెలల గడువు ఇచ్చింది. పతంజలి ఆయుర్వేద ఇటీవలికాలంలో సవాళ్లను ఎదుర్కొంటున్నది. గత ఏడాది కంపెనీ యూనిట్ ఒకటి పన్ను ఎగవేతలు, అక్రమ రీఫండ్ క్లెయిమ్‌లకు సంబంధించి నోటీసులు అందుకుంది. సాంప్రదాయ వైద్యకంపెనీగా పతంజలి కొన్ని తప్పు దోవ పట్టించే వ్యాపార ప్రకటనలిచ్చిందని అభియోగాలున్నాయి. తీవ్రస్థాయి అస్వస్థతలు కేన్సర్ వంటి వాటికికూడా శాశ్వత నివారణ ఉందన్న ప్రచారంతో సుప్రీంకోర్టు వరకూ కేసులు వెళ్లాయి. దీనితో ఇలాంటి ప్రకటనలు వెంటనే నిలిపివేయాలని ఆదేశించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే కేరళ డ్రగ్స్ కంట్రోల్ డెవలప్‌మెంట్ సంస్థ 26 క్రియాశీల కేసులు గుర్తించింది. వివిధకోర్టుల్లో రామ్‌దేవ్, పతంజలి సంస్థల పైనే వ్యాపార ప్రకటనలచట్టాలు ఉల్లంఘించిందని చెపుతున్నారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.